
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

3-9-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 214, పేజీలు :10+4 వెల : 6.50


**బ్రిటన్ ప్రధానిగా లిజ్‌ట్రస్‌కే చాన్స్!** 5లో

**800 విమానాలు రద్దు.. ప్రయాణికుల గగ్గోలు**

## 'విక్రాంత్' విక్రమం
# జాతికి అంకితం

**'బాహుబలి' యుద్ధ వాహక నౌకను ప్రారంభించిన ప్రధాని మోడీ**



శుక్రవారం కోచిలో జాతికి అంకితం చేసిన ఐఎన్ఎస్ విక్రాంత్ బాహుబలి నౌకపై ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఇండోపసిఫిక్ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయిలో భారత్ రక్షణ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందని శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మరోవైపు హిందూమహాసముద్రం చైనా దక్షిణ ప్రాంతంవైపు చైనా మిలిటరీ, నౌకాదళం కదలికలపై భారత్ దృష్టి సారిస్తుందని ఆయన పేర్కొన్నారు. పూర్తి స్వదేశీ పరికరాలతో రూపొందిన విమానవాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను కోచిలో ప్రారంభించిన ప్రధాని మోడీ మాట్లాడుతూ ఇండోపసిఫిక్ ప్రాంతంలో రక్షణ విషయంలో గతంలో ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. హిందూమహాసముద్రంలో రక్షణకు సంబంధించి నిర్ల క్ష్యంగా వ్యవహరించారన్నారు. రక్షణ పరంగా నౌకాదళానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఈ రంగానికి భారీ బడ్జెట్‌ను కేటాయించి నేవీ సామర్థ్యాని మరింత పెంచుకునేలా చేశామన్నారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో అన్ని రకాల ప్రతిపాదనలతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో దేశీయ ఉత్పత్తుల వాణిజ్యం ప్రపంచస్థాయిలో 40నుండి 60 శాతం ఉందన్నారు. ఇండియన్ ఓషియన్‌లో ముడిచమురు ప్రపంచ అవసరాలకు తగినట్లు 80 శాతం ఉత్పత్తి చేస్తుందన్నారు. విక్రాంత్ రూపకల్పనతో 40 వేల టన్నుల యుద్ధవాహకాలు ఉన్న దేశాలలో భారత్ ఆరో స్థానంలో నిలిచిందన్నారు. 2023 సంవత్సరం ≫2

## ఎసి బస్సుల్లో ఛార్జీల తగ్గింపు
### ఎపిఎస్‌ఆర్టీసి ఆదేశాలు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్‌ఆర్టీసీ ప్రయాణీకులకు ఏసీ బస్సు చార్జీల తగ్గించడం ద్వారా కొంత ఊరటనిస్తోంది.ఏసీ బస్సు ఛార్జీలో 20శాతం వరకు తగ్గిస్తూ ఆర్టీసీ యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. ఛార్జీలు తగ్గింపు ఈ నెల 30వరకు అమలులో ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు. ఏయే రూట్లలో బస్సు చార్జీలు ఎంత వరకు తగ్గించాలనే నిర్ణయాధికారాన్ని ఆర్టీసీరీజినల్ మేనేజర్(ఆర్ఎం)లకు అప్పగించింది.అంటే చార్జీల తగ్గింపుపై జిల్లాల ఆర్టీసీ అధికారులు ప్రకటనలు జారీ చేస్తున్నారు.విజయవాడ-హైదరాబాద్ మార్గంలో ఎక్కువగా ≫2



## అణుబాంబుల్లా పేలిన గ్యాస్ సిలిండర్లు
### ప్రకాశం జిల్లాలో ఘోరప్రమాదం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రకాశం జిల్లా కొమరోలు మండలం దద్దవాడ గ్రామ సమీపంలో గురువారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కర్నూలు నుంచి ఉలవపాడు గ్యాస్ సిలిండర్ లోడ్‌తో వెళ్తున్న ఏపీ 21పీవై 3476 లారీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. లారీ డ్రైవర్ మోహనరాజు అప్రమత్తమై దద్దావాడ గ్రామం దాటిన తర్వాత లారీని నిలిపివేశాడు. మంటలు దావాలంగా వ్యాపించడంతో డ్రైవర్ మోహనరాజు తన ప్రాణాలు రక్షించుకునేందుకు లారీకి దూరంగా పరుగులు పెట్టి పోలీసులకు సమాచారం అందించాడు. కానీ మంటలు అప్పటికే వ్యాప్తి చెందాయి. లారీలో మొత్తం 306 గ్యాస్ సిలిండర్లు ఉండగా అందులో 24 కమర్షియల్ సిలిండర్లు ఉన్నాయి. 306 సిలిండర్లలో 100 సిలిండర్లకు పైగా అగ్నిప్రమాదంలో పేలిపోయాయి. ఈ సంఘటనతో స్థానిక గ్రామ ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. రంగంలోకి దిగిన పోలీసు, అగ్నిమాపకశాఖ అధికారులు దాదాపు ఐదుగంటలకు పైగా శ్రమించి ≫2

## జనసేన అధికార ప్రతినిధి అరెస్ట్

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ వన్‌టౌన్‌లో జనసేన పార్టీ దిమ్మె విషయంలో వివాదం తలెత్తింది.వన్‌టౌన్‌లోని రాయల హోటల్ సెంటరు దగ్గర పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఒక జెండా దిమ్మెకు రంగులేసారు. ఆ దిమ్మె తమ దంటూ వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభ్యంతరం తెలిపారు.దీంతో రెండు పార్టీల కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు.అక్కడ పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీస్తున్న నేపథ్యంలో పోలీసులు అక్కడకి చేరుకున్నారు.ఇరు వర్గాలను చెదంగొడుతున్న దశలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన మహేష్ అక్కడికి చేరుకున్నారు.పోలీసులతో ఆయన గొడవకు దిగారు. ఆయనను చూసి జనసేన పార్టీ కార్యకర్తలు పోలీసులపై దూసుకుని వెళ్ళారు.ఈ దశలో మహేష్‌ను అదుపులోకి ≫2

## నదుల అనుసంధానానికి
# పూర్తి స్థాయి చర్యలు



**గోదావరి- కృష్ణా- పెన్నా నదుల అనుసంధాన ప్రక్రియకు కార్యాచరణ**

**సాగు, మంచినీటి ప్రాజెక్ట్‌లు నిర్దిష్ట వ్యవధిలో పూర్తి: సిఎం జగన్**

**విజయవాడ,సెప్టెంబరు2, ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్‌ను సత్వరం పూర్తి చేసేందుకు ఏపీ ప్రభుత్వం కార్యచరణకు సన్నద్దమగుతుంది.ఈ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను కృష్ణా నదితో అనుసంధానం చేస్తోంది.ఈ క్రమంలోనే గోదావరి-,కృష్ణా- పెన్నా నదులను అనుసంధానం ప్రతిపాదనపై ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది.రాష్ట్ర సాగు,మంచినీటి అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది.ఇందులో భాగంగా నదుల అనుసంధానంపై వచ్చిన ప్రతిపాదనలను ప్రణాళికాయుతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది.దిశలో కార్యచరణను రూపొందించింది.ఆ విషయంలో పనులు అత్యంత వేగవంతంగా జరగాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా అధికారయంత్రాంగం కార్యచరణ ప్రణాళికను రూపొందిస్తుంది. గోదావరి నది మిగుల జలాలు వృథా సముద్రంలో కలిసిపోకుండా సద్వినియోగం చేసుకునే క్రమంలో కృష్ణా,పెన్నా నదులతో గోదారమ్మను అనుసంధానం చేయాలనే ప్రతిపాదన సుదీర్ఘకాలం నుంచి ఉంది.ఈ ప్రతిపాదన ద్వారా గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని సాగు,మంచినీటి కరువు ఏరుగని ప్రాంతంగా చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ కార్యరంగంం సిద్ధం చేసారు,.ప్రభుత్వ చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాల్లో ఏటువంటి పొరపాట్లుకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రా ష్ట్రంలోని వివిధ శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆయా శాఖల కీలకాధికారులతో ముఖ్యమంత్రి జగన్ పలు అంశాలపై మార్గదర్శ కాలు జారీ చేసారు.ఆయా అభివృద్ధి సంక్షేమ పనులు, సాగునీటి ప్రాజెక్టులు తదితర కీలకంశాలపై ఆయన అధికారులనుంచి సమాచారాన్ని స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మంచి పనులను చూసి విపక్షనేత చంద్రబాబు ఓర్వలేకపోతున్నారన్నారు.అటువంటి వారు సంక్షేమ పథకాల విషయంలో ఎటువంటి చిన్న పొరపాటు జరిగినా,అవినీతి,అన్యాయం జరిగిపోయిందంటూ అనేక విధాలుగా మాట్లాడి విష ప్రచారం చేస్తారన్నారు.వ్యవసాయం తదితరంశాలపై అధికారులకు సూచనలను ఇస్తూ.పురుగు మందులు, ఎరువులు సరఫరా, దుకాణాల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో వర్షపాతం, వ్యవసాయం, విత్తనాల పంపిణీ, గ్రామాల్లో ఏర్పాటు కానున్న వర్క్‌షాపులు గురించి సిఎం జగన్ ఆరా తీశారు. ప్రతి జిల్లాకు ఒక టోల్‌ఫ్రీ నంబరును రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.పంటలపై వచ్చే సమస్యలను నివేదించటానికి గ్రామ పరిధిలో యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు. క్వాలిటీ పరీక్షలు చేసిన విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు లభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలన్ని ప్రజలకు అందుబాటులోకి రావాలన్నారు.వాటి ప్రయోజనం వారికి అందాలన్నారు. ప్రభుత్వమిచ్చిన వాగ్దానాన్ని అధికారులు అమలు చేయటమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నేరవేర్చి తిరిగి అధికారంలోకి రావటమే ఒక మైలు రాయిగా నిలవాలన్నారు.ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నేరవేరాలంటే ప్రజల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా ఇచ్చిన వాగ్దానాలన్ని నేరవేరాలన్నారు. నిధుల వినియోగంప్రణాళికాబద్దంగా జరగాలన్నారు.ప్రతిపథకం విజయవంతంగా ≫2



శుక్రవారం వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్ విజయమ్మ, వైఎస్ షర్మిల, సిఎం వైఎస్ జగన్

# వైఎస్‌కు ఘన నివాళులు

**కుటుంబసభ్యులతో కలిసి ఇడుపులపాయలో సిఎం జగన్**

**వేంపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయకు విచ్చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 8.40గంటలకు డాక్టర్ వైఎస్ఆర్ ఘాట్ వద్దకు సీఎం జగన్ చేరుకుని తల్లి వైఎస్ విజయమ్మ, భార్య భారతి, సోదరి షర్మిళ, కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ సమాధికి పూలమాలలు వేసి ప్రార్థనలు చేశారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర బీసీ, ఐఅండ్‌పీఆర్ శాఖ మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పోతుల సునీత, గంగుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ అకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, డాక్టర్ సుధ, పార్థసారథి, జితేంద్రనాథరెడ్డి, ఏపీఎస్‌ఆర్టీసీ ఛైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, తదితరులు వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అలాగే వైఎస్ఆర్ ఘాట్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసరెడ్డి, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు పులి సునీల్‌కుమార్, మల్లేల ఝాన్సీ, రాజంపేట యానాదయ్య, జింకా విజయలక్ష్మి, తదితరులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం ఇడుపులపాయ ఎస్టేట్‌లో పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి పనులపై నాయకులు, అధికారులతో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు.

**మండలాల వారీగా సీఎం సమీక్ష:**

వేంపల్లె, చక్రా యపేట మండలాల్లోని ప్రజాప్రతి నిధులు, వైఎస్ ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఇడుపులపాయలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. మండలాల వారిగా నాయకులతో సమావేశమై వారి నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను ఓపికతో విని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

## జగన్ సర్కార్ వైఫల్యాలపై
# ప్రజాపోరు సభలు



**బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు**

**సభలు నిర్వహణకు ప్రత్యేక కమిటీ**

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజాపోరు సభలు నిర్వహి స్తామని భారతీయ జనతా పార్టీ ఏపీ విభాగం అధ్యక్షుడు సోము వీర్రాజు తెలిపారు. శుక్రవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా మోసగిస్తోందన్నారు, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు వేటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా 5వేల చోట్ల భారతీయ జనతా పార్టీ ప్రజాపోరు సభలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సభలు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సభల నిర్వాహణకు స్టేట్ ఇంచార్జీగా పార్టీ ప్రధాన కార్యదర్శిగా విష్ణువర్ధన్‌రెడ్డి నియమించామన్నారు. ప్రాంతాల వారిగా ఉత్తరాంధ్ర కమిటీకి పరుశురాంరాజు, కోస్తాంధ్రకు కోలా ఆనంద్, గోదావరికి తపనా చౌదరి, రాయలసీమకు పనతల సురేష్‌లు నియమితులయ్యారు, ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి ఇచ్చిన రూ.వేల కోట్ల అభివృద్ధి నిధుల గురించి ప్రజలకు వివరిస్తామన్నారు.కుటుంబ వారసత్వ, అవినీతి,కులతత్వ పార్టీలను రాష్ట్ర ప్రజలు బహిష్కరించాలన్నారు.2024 సాధారణ ఎన్నికల్లో వారికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు కావాల్సిన అవశ్యకత గురించి ప్రజలకు వివరిస్తామన్నారు. బహిరంగ సభల్లో కేంద్రమంత్రులు,ఎంపీలు, జాతీయ నేతలు,రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి నేతలు పాల్గొంటారన్నారు. సీఎం వైఎస్ జగన్ సాగిస్తున్న అవినీతి,బంధు ప్రీతి, మోసపూరిత రాజకీయాలను ఎండగడతామన్నారు. జగన్ ప్రభుత్వ విధానాలపై తమ ప్రభుత్వ పూర్తిస్థాయిలో పోరాట వైఖరిలో వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తోందన్నారు.

జగన్ ప్రభుత్వానికి భారతీయ జన తాపార్టీ మాత్రమే సరైన ప్రత్యామ్నాయం అన్నారు.జగన్ ప్రభుత్వ వైఫల్యాలపై తమ పార్టీ అనేక ఉదయమాలను నిర్వహించిందన్నారు.సీఎం జగన్ ప్రభుత్వం ప్రచారానికిచ్చిన ప్రాధాన్యత ప్రజా సంక్షేమానికి ఇవ్వడంలేదన్నారు.రాష్ట్రంలో తమ పార్టీ గ్రామీణ స్థాయి నుంచి అనుహ్యంగా బలపడిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.బిజెపి మాత్రమే కేంద్రంలోను,రాష్ట్రంలోను సమర్ధవంతమైన పాలన అందిస్తోందని ప్రజలు భావిస్తున్నారన్నారు.రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తోందన్నారు.



మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

**జగన్ అక్రమాలకు అన్ని సాక్ష్యాలున్నాయి**

**రాష్ట్రంపై విజన్ పోయి పాయిజన్‌గా తయారైంది**

**కేసులు, దాడులపై న్యాయపోరాటం**

**టిడిపి రాష్ట్ర కమిటీ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు**

# టిడిపి అధికారంతోనే రాష్ట్ర పునర్నిర్మాణం

**గుంటూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర పునఃనిర్మాణం సాధ్యపడుతుందని టిడిపిజాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో జగన్ అక్రమాలు పెరిగిపోతున్నాయని, వాటి అన్నింటికి సాక్ష్యాలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు మంగళగిరి శివారులోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం టిడిపి రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది.తొలుత చంద్రబాబునాయుడు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొవిడ్ సమయంలో అనేక సవాళ్ల వచ్చాయి. ఏదో ఒక రూపంలో పార్టీ కార్యక్రమాలను నిర్వహించాం. ప్రస్తుతం టిడిపి 40 ఏళ్ల పూర్తి చేసుకొంది. ఎన్‌టీఆర్ శత జయంతి కార్యక్రమం కూడా ఉంది. నేను సీఎం పదవి చేపట్టి 27 ఏళ్ల అయ్యింది. ఈ కాలంలో మనం చేసిన మంచి ఎప్పుడూ గుర్తు ఉంటుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమం అనేది మొదట పరిచయం చేసింది ఎన్‌టీఆర్. పేద పిల్లల కోసం ఆయన గురుకుల రెసిడెన్సియల్ పాఠశాలలను ఏర్పాటు చేశారు. పేదలకు పక్కా గృహాలను నిర్మించారు. తెదేపా జాతీయ భావాలు కలిగిన పార్టీ. ఆత్మగౌరవంతో పాటుగా ఆత్మవిశ్వాసం కూడా అవసరం అని చాటిచెప్పామని అన్నారు. నేడు రాష్ట్రంలో పరిస్థితులను గమనిస్తున్నాం. పాలకులకు ఉండాల్సినవి విజన్..అంతేకాని విద్వేషంకాదు. నేడు పాలకులకు విజన్ పోయి పాయిజన్‌గా తయారైందని, అనంతపురంలో ఒక కానిస్టేబుల్ తనకు రావాల్సిన బకాయిలపై ప్లకార్డు ≫2




దసరా ఉత్సవాల ఏర్పాట్లపై మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కొట్టు సత్యనారాయణ. చిత్రంలో కలెక్టర్, నగర సిపి, ఇఓ డి భ్రమరాంబ

## పకడ్బందీగా దసరా ఉత్సవాలు

**విఐపిల క్రమబద్ధీకరణ, సామాన్యులకు పెద్దపీట: మంత్రి కొట్టు సత్యనారాయణ**

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఈ యేడాది జరగబోయే దసరా ఉత్సవాలకు సంబంధించి కీలక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, నగర సిపి క్రాంతిరాణా టాటా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ఈ మారు దసరా ఉత్సవాల్లో విఐపిలను క్రమబద్ధీకరించి సామాన్యులకు దుర్గమ్మ దర్శనం పెద్ద ఎత్తున జరిగేలా ఏర్పాట్లు చేయడానికి సమావేశంలో చర్చించామన్నారు. ఈ సందర్భంగా ≫2



## కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 60.89 కోట్లు |
| మరణాలు | 64.99 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 6,168 |
| మరణాలు | 21 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 177 |
| మృతులు | 0 |



# మంత్రి విశ్వరూప్‌కి అస్వస్థత

## హైదరాబాద్‌కు తరలింపు

**అమలాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. హుటాహుటీన ఆయనను రాజమహేంద్రవరం బొల్లినేని ఆసుపత్రికి తరలించారు. వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న మంత్రికి ఒక కార్యక్రమంలో చెయ్యి లాగుతుండటంతో నాయకులు ఆయనను వెంటనే రాజమహేంద్రరంకు తీసుకు వెళ్లారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు మంత్రి విశ్వరూప్‌ని తరలించారు.

రాజమహేంద్రవరంలో బొల్లినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయ నను ఆక్కడ నుండి ప్రత్యేక వైద్యుని సహాయంతో వైద్య బృందంతో హైదరాబాద్‌కు తరలించారు. రెం డురోజులు చికిత్స, అబ్జర్వేషన్ నిమిత్తం హైదరా బాద్ 'సిటీ న్యూరో హాస్పిటల్‌లో ఉంచనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కాగా మంత్రి విశ్వ రూప్‌ను రాజమహేంద్రవరం బొల్లినేని హాస్పటల్లో పలువురు ప్రముఖులు పరామర్శించారు. వారిలో రాజమహేంద్రవరం ఎంపి మార్గాని భరత్‌రామ్, అమలాపురం మాజీ ఎంపి జివి హర్షకుమార్, హర్షకుమార్ తనయుడు, డిసిసి చైర్మన్ ఆకుల వీర్రాజు, అమలాపురం మున్సిపల్ చైర్మన్, కమిషనర్, ఎంపిపి, పలువురు తాజా, మాజీ సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఇంకా పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# నదుల అనుసంధానానికి పూర్తి స్థాయి చర్యలు

≫ అమలు కావటానికి వీలుగా నిధులు వెచ్చించాలన్నారు. అందుకు అనుగుణంగా నిధులు సంతృప్తికరంగా సమకూర్చుకోవాలన్నారు. నిధులను ఇక్కడ కొంత అక్కడ కొంత వ్యయం చేయటం వలన ప్రయోజనం ఉండదన్నారు. ప్రభుత్వ ప్రణాళిక ఖచ్చితంగా అధికారుల వద్ద ఉండాలంటున్నామన్నారు. ఎందుకంటున్నామంటే, ప్రజల మధ్య తిరిగి వారి విజ్ఞప్తులకు అనుగుణంగా ప్రణాళికా రచన జరిగిందన్నారు. ప్రణాళికలోని ప్రతి వాగ్దానం వెనుక క్షేత్రస్థాయిలో స్వయం పరిశీలనతో రూపొందించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర అణగారిన, వెనుబడిన, బలహీన వర్గాల కష్టాలను స్వయంగా చూసి రూపొందించామన్నారు. ప్రభుత్వం ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టిందంటే అది కార్యచరణలోకి వెంటనే రావాలన్నారు. ఏ పనికైనా శంకుస్థాపన చేస్తే నాలుగువారాల్లోగా ఆ పనులు ప్రారంభం చేసి తీరాలన్నారు. ముందుగా ప్రకటించే నిర్దేశిత గడువులో అవి పూర్తి కావాలన్నారు. నవరత్నాలు పరిధిలో ప్రతిపథకం పరిధిలో లబ్దిదారుల ఎంపిక అనేది నిరంతరం ప్రకియగా సాగుతుందన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రతి సంక్షేమ పథకం అమలుకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. తనకు జిల్లా కలెక్టరులే రెండు కళ్ళులాంటి వారని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఏ అభివృద్ధి కార్యక్రమైన విజయవంతం కావాలంటే గ్రాస్‌రూట్ లెవెల్‌లో ఆ పథకం సక్రమంగా అమలు కావాలన్నారు. ఆ దిశలో కలెక్టరుల ఆలోచన సాగాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి సంబంధించి తక్షణ పరిష్కారానికి ఆయా జిల్లా కలెక్టరులకు రూ.కోటిని కేటాయించిన విషయాన్ని దృష్టిలో ఉంచ. ప్రభుత్వం ఏ పనిచేపట్టినా అది ప్రయోజనకరంగా సాగాలన్నారు. అందుకు అధికారులు బాధ్యతగా పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. మంత్రులు తమ శాఖలో పరిధిలో ఏమీ జరుగుతుంది. అధికారుల వ్యవహార సరళీ, ఆయా పథకాల అమలుపై సమగ్ర అవగాహన కలిగివుండాలని ఆదేశించారు. అధికారులు బాగా పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరువస్తుందని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసిందన్నారు. ఆ ప్రభుత్వం రూ.వేల కోట్లు బిల్లులను పెండింగ్‌లో పెట్టిందనా న్నరు. తద్వారా ఏర్పడిన ఆర్థిక ఇబ్బందులను అధిగమించటం అత్యవసరమన్నారు. ఆ దిశలో గత కొన్నినెలలుగా దృష్టి పెట్టామన్నారు. అధికారులు అనవసర వ్యయాన్ని తగ్గించడానికి అధికారులు శ్రద్ధ పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనన్ని ఎక్కువగా నిధులు తెచ్చుకోవాలన్నారు. అందుకోసం ఢిల్లీలోని అధికారుల సేవలను వినియోగించేకోవాలన్నారు. తమ ప్రభుత్వం ఏమీ చేసినా ప్రజలకు సంతృప్తకరమైన స్థాయిలో చేస్తుందనేది నిర్వివాదాంశం కావాలన్నారు.

జిల్లాల కలెక్టర్లు అంతా అంకితభావంతో పనిచేసే వారేనని, అయితే మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కలెక్టర్లు నెలలో 15రోజులు క్షేత్రస్థాయికి వెళ్ళడం వలన నేరుగా ప్రజా సమస్యలను తెలుసుకోవచ్చునన్నారు. అంతేకాకుండా వాటిలో అత్యధిక భాగం అప్పటికప్పుడు పరిష్కరించటానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అంతేకాకుండా అన్ని స్థాయిల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి విధి నిర్వాహణలో సక్రమంగా వ్యవహరిస్తారన్నారు. ఇదే సందర్భంలో ప్రభుత్వం చేపట్టిన పనులకు సంబంధించి ప్రజల అభిప్రాయం, అమలులో అనుసరిస్తున్న విధానాలు, ప్రభుత్వ పనితీరుపై కీలక సమాచారాన్ని రాబట్టడానికి వీలు ఏర్పడుతుందన్నారు. ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకోవడానికి క్షేత్రస్థాయి పర్యటనలు, ఆయా సందర్భాల్లో వివిధ కార్యాలయాలపై ఆకస్మిక తనిఖీలు సహకరిస్తాయని కలెక్టర్లుకు ముఖ్యమంత్రి వివరించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సంక్షేమ పథకాల అమలుకు చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. రహదారుల నిర్మాణం, మరమ్మత్తులు, నిర్వహణ కార్యక్రమాలు ముందుకు సాగాలన్నారు.

# టిడిపి అధికారంతోనే రాష్ట్ర పునర్నిర్మాణం

≫ పట్టుకున్నాడు. దీంతో ఆయనను టార్గెట్ చేశారని అన్నారు. ఉద్యోగం నుంచి తొలగించారు. కానిస్టేబుల్ తనను వేధించలేదని చెప్పిన శ్రీలక్ష్మి వేధిస్తున్నారు. కానిస్టేబుల్ ప్రకాష్ ఇప్పుడు కన్పించడం లేదు. సమస్యలను ప్రస్తావిస్తే దాడులకు పాల్పడుతున్నారు. 27 ఏళ్ల క్రితం మనం చేసిన పనులు ఇప్పుడు ఫలితాలు ఇస్తున్నాయి. అమెరికాలో ఉండే అమెరికన్‌ల ఆదాయం 65వేలడాలర్లు, అక్కడ ఉన్న మన ఇండియన్స్ ఆదాయం మాత్రం 1.25 డాలర్లు. ఇది మన వారి సత్తా. రాష్ట్ర విభజన వల్ల నష్టం జరిగింది. అయినా నాడు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించాం. రూ.200ల పెన్షన్‌ను రూ.2వేలకు పెంచాం. ఉద్యోగులకు 42 శాతం ఫిట్మెంట్ ఇచ్చాం. సీఎం జగన్‌మోహనరెడ్డి ఒక్కో కుటుంబంపై మూడేళ్లలో రూ.3.25లక్షల కోట్ల భారం వేశారు. దేశంలో ఎక్కువ పెట్రోలు ధరలు ఉన్న రాష్ట్రం ఏపీనే. వృత్తిపన్ను, ఆస్తి పన్ను, చెత్త పన్ను అంటూ ఇష్టం వచ్చినట్లు పన్నులు వేశారు. టిడిపి పెట్టిన అన్న క్యాంటిన్లు రద్దు చేశారు. ఇప్పుడు అన్నదానం చేస్తున్నవారిపై దాడులు చేస్తున్నారు. నందిగామలో కోర్టుకు వెళ్లి అన్న క్యాంటిన్ నిర్వహణకు అనుమతులు తెచ్చుకున్నాం. ఎస్సీలకు ఉన్న 26 పథకాలు రద్దు చేశారు. సబ్ ప్లాన్ తొలగించారు. వరద ప్రాంతంలో దోమల నివారణకు ఎందుకు చర్యలు తీసుకోలేదు. విదేశీ విద్య ఆపేశారు. బీసీలకు ఒక్క పథకం లేదు. కాపు కార్పొరేషన్‌కు నిధులు లేవు. కనీసం ధాన్యం డబ్బులు కూడా రైతులకు చెల్లించడం లేదు. రా ష్ట్రంలో ఇసుక దొరక్క భవన నిర్మాణ కార్మికులు రోడ్డును పడుతున్నారు. చేనేత, గీత, మత్స్య కారులు, ఆటో డ్రైవర్లు ఇలా అన్ని వర్గాల వారు సీఎం జగన్ పాలనలో దెబ్బతిన్నారని అన్నారు.

**సిపిఎస్ ఉద్యోగులకు చెక్‌పోస్ట్‌లా? :** పక్క రాష్ట్రం నుంచి మద్యం, గంజాయి తెచ్చేవారికి చెక్‌పోస్టులు లేదు. సిపిఎస్ ఉద్యోగులకు మాత్రం చెక్‌పోస్టులు పెడుతున్నారని చంద్రబాబునాయుడు మండి పడ్డారు. ఎన్నికలముందు ప్రత్యేక హోదా అన్నారు. పోలవరం, అమరావతి పూర్తి చేస్తాం అన్నారు. మద్యపాన నిషేదం అని చివరకు మద్యం అమ్మకాలపైనే అప్పులు తెచ్చారని ఎద్దేవా చేశారు. నేషనల్ క్రైం బ్యూరో నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఆడబిడ్డలపై 31శాతం దాడులు పెరిగాయి. ప్రజల జీవనప్రమాణాలు పెరగలేదు.. వైకాపా ఆదాయం మాత్రం భారీగా పెరిగింది. సీఎం జగన్ ఈ మూడేళ్లలో రూ.లక్షల కోట్లు అర్జించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారు. పార్టీ బలోపేతం పై దృష్టిసారించాలి. గ్రామస్థాయి వరకు కమిటీలు పూర్తి చేయాలి. రాష్ట్రంలో అరాచకాలు జరుగుతుంటే కొన్ని టీవీలు మనల్నే విమర్శిస్తున్నాయి. అందుకే నీలిమీడియాగా ఉన్న రెండు ఛానళ్లను దూరంగా పెట్టాలి. జగన్‌కు నిద్రలో కూడా టిడిపి నేతలే గుర్తుకు వస్తున్నారని అన్నారు.

**పోలీసుల లేకుండా వైసీపీ వాళ్లు వస్తే తేలిపోతుంది?:** పోలీసులు లేకుండా వైకాపా నాయకులు, కార్యకర్తలు బయటకు వస్తే... ఒక్క నిమిషంలో వారి పని తేలిపోతుందని చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మన సవాల్. కేసులు, దాడులపై న్యాయపరంగా పోరాడతాం. ఎవరినీ వదిలి పెట్టం. ఇప్పటికి నాపై కేసులు పెట్టేందుకు వెతుకుతున్నారు. మన పేరు చెప్పమని కేసులు పెట్టి బాధితులను ఒత్తిడి చేస్తున్నారు. ఎన్నికలకు 18 నెలల సమయం ఉంది. సీఎం జగన్ ఇంకా ముందుగా ఎన్నికలు వెళితే రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోతుంది. నియోజకవర్గం ఇన్‌ఛార్జులు 10రోజులు నియోజక వర్గంలో ఉండాలి. పరిశీలకులు 8 రోజులు ఉండాలి. భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, కంచర్ల శ్రీకాంత్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులుగా ఉంటారు. వారిని గెలిపించే బాధ్యత పార్టీ నేతలు తీసుకోవాలి. నేను సైతం నన్ను సరిచేసుకుంటున్నాను. క్విట్ జగన్... సేవ్ ఆంధ్రప్రదేశ్ అనే నినాదం అమల్లోకి తేవాలి. అక్టోబరునాటికి అన్ని నియోజక వర్గాల్లో, గ్రామాల్లో 100 శాతం బాదుడే బాదుడు కార్యక్రమం పూర్తి చేయాలని చంద్రబాబునాయుడు తన ప్రసంగాన్ని ముగించారు.

**ఎన్నికలు ఎప్పుడొచ్చినా 175 స్థానాల్లో టిడిపి విజయం: అచ్చెన్నాయుడు ధీమా:** టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఎన్నికలు ఎపుడు వచ్చినా 175 నియోజక వర్గాల్లో తెదేపా విజయం సాధిస్తుందన్నారు. మూడేళ్ల జగన్‌మోహనరెడ్డి పాలనలో రా ష్ట్రం సర్వనాశనమైనదన్నారు. ఏపీలో తన పార్టీ ఒక్కటే ఉండాలని జగన్‌మోహనరెడ్డి కుట్రలు చేస్తున్నారు. 40 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం. ప్రతి రెండేళ్లకు ఒక సారి పార్టీ సభ్యత్వ కార్యక్రమాలను చేపడుతున్నాం. ప్రస్తుతం 60 లక్షల కుటుంబ సభ్యులను తయారు చేశాం. రేపు అధికారంలోకి రావాలంటే ఓటర్ల జాబితా ముఖ్యం. చంద్రబాబునాయుడు సీఎం అవుతారని సర్వేలు చెప్పడంతో జగన్‌లో భయం పట్టుకుంది. తనకు ఓటమి తప్పదని తెలుసుకున్న జగన్ ఉన్మాదిలా వ్యవహరిస్తున్నారని అన్నారు. మొన్న నిర్వహించిన ఒంగోలు మహానాడు అద్భుతంగా జరిగింది. క్యాడర్‌లో నూతనోత్సాహం వచ్చింది. తన నేతలు జిల్లాలకు వెళితే ప్రభుత్వం అడ్డుకొంటుంది. ఇటీవల లోకేష్ శ్రీకాకుళం జిల్లా వెళితే ఆయన పర్యటనకు అడ్డంకులు సృష్టించారు. పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన అభ్యర్థులను గెలిపించుకోవాలి. మీకు ఏ సమస్య వచ్చినా మా దృష్టికి తీసుకురండి. వెంటనే పరిష్కారం చేస్తాం. నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహనరెడ్డి తన స్వార్థం కోసమే రూ.కోట్ల అప్పులు చేశారన్నారు. రాజధాని అమరావతిని విధ్వంసం చేసి రాష్ట్రాన్ని అనాధను చేశారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి మాటలకు కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజలు నమ్మి మోసపోయారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని యువతని మోసంచేశాడని, పెద్దిరెడ్డి, జగన్‌రెడ్డి ఇద్దరూ ఒక్కటయ్యి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. సభలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి పార్టీ నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:02/09/22

DAY - SINGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 375296
2nd Prize Rs.7000/- 14095
3rd Prize Rs.3500/-
06840 15368 15668 31869 33262
80174 85460 88626 89180 93576
4th Prize Rs.200/-
0034 1080 1899 3255 6887 8267 8935
9322 9411 9481
5th Prize Rs.100/-
1154 2858 3150 4895 7382 7454 7855
7948 8327 9975
6th Prize Rs.50/-
0114 1198 2556 3974 5853 7055 9063
0180 1222 2575 4156 5959 7418 9098
0219 1422 2635 4333 6005 7620 9166
0315 1455 2689 4357 6053 7763 9249
0376 1908 2897 4455 6136 8034 9333
0390 1922 3017 4456 6333 8059 9414
0573 1934 3083 4842 6496 8105 9634
0683 2024 3176 4923 6504 8163 9774
0689 2027 3260 5282 6517 8201 9801
0812 2065 3300 5390 6545 8262 9920
0839 2208 3587 5543 6583 8301
0948 2224 3674 5573 6665 8477
1091 2307 3736 5621 6789 8576
1146 2337 3767 5676 6806 8720
1191 2405 3799 5846 7031 8727

DAY - KUIL SERIES Dr No:150
1st Prize Rs.100000/- 824859
2nd Prize Rs.7000/- 94111
3rd Prize Rs.3500/-
17727 45853 48721 59716 63811
63831 83443 92869 93162 96641
4th Prize Rs.200/-
0113 0420 1179 2333 5602 6656 7404
7556 8854 9745
5th Prize Rs.100/-
2340 4459 4643 4747 5148 6566 6712
6954 8002 8684
6th Prize Rs.50/-
0022 1369 2681 4303 5663 6865 8506
0191 1419 2696 4369 5692 6907 8668
0452 1618 2854 4472 5708 6929 8672
0576 1627 2896 4725 5718 6940 8785
0610 1665 3168 4764 5727 7104 9052
0807 1713 3461 4863 5739 7156 9209
0962 2005 3463 5071 5871 7281 9402
1061 2020 3556 5168 5910 7874 9408
1066 2046 3857 5175 6242 7943 9927
1114 2174 3993 5257 6263 8010 9962
1165 2609 4001 5300 6331 8199
1174 2618 4059 5313 6621 8248
1177 2642 4083 5340 6659 8251
1270 2657 4106 5342 6750 8397
1326 2672 4143 5523 6757 8487

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:02/09/22

DAY - ROSA SERIES Dr No:150
1st Prize Rs.100000/- 435947
2nd Prize Rs.7000/- 50131
3rd Prize Rs.3500/-
05402 07898 21499 28524 34502
40221 42268 58120 59099 64657
4th Prize Rs.200/-
0583 1209 1430 2237 3055 4579 5158
6885 9585 9635
5th Prize Rs.100/-
1735 2796 3092 3711 4626 4931 5036
5852 8212 8723
6th Prize Rs.50/-
0039 2622 4147 6077 6918 8001 8842
0122 2770 4201 6147 7053 8092 8854
0178 2807 4221 6161 7150 8116 8873
0400 2842 4563 6163 7294 8130 8960
0498 3292 4595 6195 7441 8272 9000
0684 3312 4691 6309 7452 8298 9005
0971 3398 4751 6355 7486 8349 9125
0990 3461 4762 6454 7504 8355 9398
1035 3551 5161 6529 7621 8412 9718
1216 3558 5277 6530 7672 8514 9774
1259 3807 5295 6629 7713 8587
1261 3810 5704 6667 7844 8619
1605 3812 5949 6737 7849 8649
1860 3826 6022 6833 7853 8748
2357 3835 6061 6914 7926 8787

DAY - DEER SERIES Dr No:150
1st Prize Rs.100000/- 925671
2nd Prize Rs.7000/- 54070
3rd Prize Rs.3500/-
07333 19005 26658 39719 43415
74606 75894 79527 90798 95674
4th Prize Rs.200/-
1625 2022 2172 2713 3832 3937 5079
5086 6457 9176
5th Prize Rs.100/-
0739 2299 3273 3782 5098 6583 6787
7681 8143 9925
6th Prize Rs.50/-
0004 1896 3208 4299 5411 6776 8910
0214 2053 3251 4306 5881 6869 9051
0296 2407 3381 4324 5888 6998 9200
0327 2408 3428 4330 5911 7055 9322
0477 2501 3440 4379 5916 7121 9510
0685 2512 3467 4451 5934 7509 9513
0861 2559 3514 4582 6145 7657 9602
0939 2583 3623 4585 6146 7759 9778
1118 2627 3720 4598 6211 8005 9872
1249 2650 3753 4609 6233 8414 9882
1312 2712 3772 4661 6283 8756
1367 2721 3792 4841 6500 8759
1536 3006 4007 5014 6506 8841
1563 3082 4092 5064 6629 8851
1804 3146 4114 5289 6641 8886

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:02/09/22

DAY - THANGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 574864
2nd Prize Rs.7000/- 21632
3rd Prize Rs.3500/-
02642 18388 39051 40316 45034
46169 51969 77294 81710 82449
4th Prize Rs.200/-
2493 3790 4628 4793 5030 5658 6618
7146 8925 9886
5th Prize Rs.100/-
0891 3457 5399 6218 6793 7460 7813
7829 8122 9787
6th Prize Rs.50/-
0030 1583 3571 5035 6531 8310 9310
0153 1820 3659 5040 6816 8371 9371
0228 2027 3678 5277 6873 8593 9597
0248 2233 3708 5644 6995 8751 9634
0522 2521 3757 5675 7169 8786 9688
0544 2705 3847 5996 7249 8832 9739
0623 2812 3875 6013 7402 8869 9805
0769 2925 4077 6067 7538 8891 9806
0822 3153 4226 6263 7668 8915 9823
0883 3205 4248 6304 7682 8991 9854
0910 3219 4371 6418 7759 9002
0998 3363 4541 6448 7828 9017
1174 3364 4836 6477 7836 9048
1350 3529 4845 6493 7888 9241
1454 3533 4971 6505 8112 9292

DAY - VAIRAM SERIES Dr No:9
1st Prize Rs.50000/- 117132
2nd Prize Rs.7000/- 19217
3rd Prize Rs.3500/-
07285 16063 21080 39815 52115
66735 72397 76331 79112 82603
4th Prize Rs.200/-
0552 2609 3525 4012 4406 7047 8109
8447 9139 9180
5th Prize Rs.100/-
0280 2116 2709 3140 3213 5231 6148
6689 6934 8806
6th Prize Rs.50/-
0002 1388 3144 4516 5687 7432 9186
0083 1465 3465 4530 5836 7476 9300
0105 1535 3488 4647 5867 8001 9316
0192 1626 3688 4677 6198 8063 9526
0299 1864 3738 4735 6381 8064 9546
0428 1876 3758 4766 6522 8152 9679
0477 2159 3803 4869 6723 8364 9692
0603 2358 4018 4870 6813 8456 9743
0698 2399 4074 4879 6829 8494 9811
0703 2434 4090 4905 6950 8836 9999
0766 2659 4143 5060 6977 8862
0951 2750 4182 5177 7079 8922
1165 2883 4197 5217 7263 8941
1250 2969 4216 5248 7291 9105
1269 3073 4320 5553 7369 9179

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:02/09/22

DAY - NALLANERAM SERIES Dr No:150
1st Prize Rs.50000/- 411770
2nd Prize Rs.7000/- 73959
3rd Prize Rs.3500/-
16572 32358 41754 47559 50421
66154 68950 86333 89719 94723
4th Prize Rs.200/-
0873 1062 1356 3248 3377 3560 6270
7956 9220 9717
5th Prize Rs.100/-
1389 2451 2731 3600 5056 5422 6605
6758 7200 8116
6th Prize Rs.50/-
0076 1105 2869 4256 5740 8111 9194
0172 1140 2932 4260 5759 8139 9213
0300 1241 3104 4270 5856 8283 9362
0369 1289 3173 4458 5964 8290 9396
0529 1332 3177 4485 5971 8471 9528
0634 1390 3411 4814 6168 8630 9580
0665 1440 3582 4909 6406 8658 9644
0705 1499 3719 4920 6789 8731 9670
0718 1657 3835 4967 6845 8749 9733
0756 1687 3954 5316 7403 8751 9937
0886 2109 4000 5346 7541 8762
0922 2378 4007 5478 7555 8779
0945 2392 4136 5608 7621 8833
1084 2842 4185 5653 7680 8994
1096 2866 4191 5667 8026 9072

DAY - MANI SERIES Dr No:9
1st Prize Rs.50000/- 664396
2nd Prize Rs.7000/- 88160
3rd Prize Rs.3500/-
12143 13496 20530 21603 35814
50130 79124 83570 88933 89037
4th Prize Rs.200/-
0702 2440 2886 3565 4003 4075 7218
8343 8832 9474
5th Prize Rs.100/-
1248 1883 2561 4067 6388 7761 7893
8133 9214 9439
6th Prize Rs.50/-
0087 1480 2816 4275 6423 7574 8990
0109 1622 2855 4456 6641 7752 9232
0191 2003 2948 4707 6707 7784 9269
0266 2028 2977 4913 6716 7795 9279
0416 2154 3147 4948 6737 7845 9473
0571 2161 3285 4952 6883 7974 9514
0637 2185 3319 5059 6892 8047 9578
0732 2191 3566 5195 6971 8064 9617
0787 2202 3766 5366 7290 8227 9932
0864 2235 3767 5653 7371 8446 9950
0916 2379 3854 5669 7477 8689
1079 2433 3885 5681 7480 8757
1174 2495 3983 5893 7482 8824
1338 2601 4261 6006 7511 8844
1438 2698 4262 6051 7572 8988

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:02/09/22

DAY - KUMARAN SERIES Dr No:150
1st Prize Rs.50000/- 145306
2nd Prize Rs.7000/- 55883
3rd Prize Rs.3500/-
15519 21539 24528 25704 30556
38559 48426 55355 58715 64947
4th Prize Rs.200/-
1018 1116 2449 3403 3895 4007 5185
5407 5957 6337
5th Prize Rs.100/-
0003 0810 1176 3358 5252 5499 6484
7792 9332 9895
6th Prize Rs.50/-
0055 1400 2594 4491 6470 7628 8847
0305 1482 2659 4514 6495 7654 8908
0350 1536 2933 4644 6567 7655 8924
0471 1692 2965 4838 6691 7675 8965
0579 1765 3114 4839 6745 7734 9157
0743 1883 3277 5112 6785 7738 9221
0789 1903 3306 5122 6971 7788 9588
0829 1972 3352 5303 7025 7897 9595
0850 2194 3464 5638 7053 7943 9732
0917 2296 3560 5679 7224 8042 9733
1086 2339 3719 5808 7276 8235
1227 2400 3796 5877 7280 8313
1249 2428 3837 6103 7341 8454
1316 2524 3984 6299 7398 8615
1395 2590 4239 6426 7407 8660

DAY - VISHNU SERIES Dr No:150
1st Prize Rs.50000/- 935338
2nd Prize Rs.7000/- 72269
3rd Prize Rs.3500/-
13090 23320 32664 44552 47466
48088 50755 69032 71386 77091
4th Prize Rs.200/-
0061 0172 1377 3228 3433 4732 5001
5698 8395 8737
5th Prize Rs.100/-
1020 2267 3200 5668 5845 7000 8386
8788 9495 9784
6th Prize Rs.50/-
0033 1281 2805 4019 5399 7190 9010
0281 1327 2874 4099 5551 7209 9046
0287 1390 3061 4221 5605 7357 9080
0300 1480 3131 4294 5674 7432 9161
0310 1529 3213 4315 5767 7597 9169
0314 1820 3251 4334 5814 7719 9304
0320 1883 3371 4400 5849 7912 9388
0332 1936 3473 4431 5924 8003 9489
0404 1989 3608 4487 5929 8310 9564
0406 2018 3630 4735 6072 8678 9709
0546 2237 3688 4840 6166 8704
0595 2268 3757 4960 6309 8741
0847 2380 3777 5099 6359 8798
0944 2455 3941 5240 6987 8846
1086 2674 3987 5261 7116 8886

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:02/09/22

SWARNALAXMI SERIES Dr No:150
1st Prize Rs.50000/- 514752
2nd Prize Rs.7000/- 47362
3rd Prize Rs.3500/-
14459 25295 25981 36322 47688
58835 69404 71727 82506 93105
4th Prize Rs.200/-
1899 2039 2049 3650 4577 6041 7859
8775 9041 9361
5th Prize Rs.100/-
0830 1386 2389 3183 4755 4802 5717
6217 8192 9016
6th Prize Rs.50/-
0106 1039 3362 4852 5995 7487 9005
0122 1069 3531 4895 6220 7562 9260
0285 1330 3591 4978 6358 7742 9340
0312 1373 3819 4985 6361 7759 9357
0353 1459 3848 5131 6469 7915 9386
0384 1837 4319 5413 6496 7932 9427
0471 1886 4364 5427 6685 8203 9497
0602 2374 4492 5543 6965 8287 9548
0670 2468 4496 5627 7145 8312 9781
0679 2534 4508 5685 7162 8359 9839
0734 2593 4552 5708 7170 8482
0758 2754 4655 5895 7266 8485
0902 2946 4705 5935 7370 8519
0910 3072 4769 5952 7446 8682
0925 3234 4828 5985 7454 8854

DAY - LION SERIES Dr No:9
1st Prize Rs.50000/- 357136
2nd Prize Rs.7000/- 92737
3rd Prize Rs.3500/-
13766 24630 35599 46261 57443
68334 79129 79829 81430 92388
4th Prize Rs.200/-
0556 0833 1895 3063 4805 5053 6632
8389 9446 9820
5th Prize Rs.100/-
0226 0744 0930 2468 2485 4663 6271
7868 9363 9781
6th Prize Rs.50/-
0054 1313 3181 4139 5927 7686 8969
0116 1319 3606 4222 6032 7719 9514
0181 1349 3615 4267 6054 7749 9531
0377 1372 3638 4472 6257 7761 9549
0430 1635 3679 4766 6280 7768 9580
0459 1667 3849 5082 6318 7840 9703
0583 1700 3881 5087 6601 7987 9786
0708 1724 3905 5147 6605 8154 9805
0886 1824 3912 5211 6629 8453 9911
0889 1964 3915 5450 6717 8555 9957
0895 2140 3934 5471 6935 8566
1038 2179 3958 5641 6989 8646
1039 2698 3979 5677 7176 8655
1220 2922 3981 5707 7216 8778
1228 2991 4128 5844 7412 8808

# ఛార్జీల తగ్గింపు

≫ తిరిగే అమరావతి, గరుడ, వెన్నెల ఏసీ బస్సు టిక్కెట్ ధరల్లో 10శాతం మేర తగ్గించినట్లు అధికారులు వెల్లడించారు. విజయవాడ- విశాఖ డాల్ఫిన్ క్రూజ్, విజయవాడ నుంచి చెన్నయి. బెంగుళూరు వెళ్ళే వాటిలో 20శాతం చార్జీలు తగ్గించారు. అయితే శుక్రవారం, ఆదివారం మినహా మిగిలిన రోజుల్లో మాత్రమే ఛార్జీల తగ్గింపు వర్తిస్తుందని ఆర్టీసీ స్పష్టం చేసారు.



శుక్రవారం ఇడుపులపాయలో వైఎస్ఆర్ సమాధి వద్ద పూలమాల వేస్తున్న సీఎం జగన్

# పేలిన గ్యాస్ సిలిండర్లు

≫ మంటలను అదుపు చేశారు. నలుగురు ఎస్సైలు, ఇద్దరు సీఐలు, డీఎస్పీ ఏడు గంటలకు పైగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. ముందస్తు జాగ్రత్తగా ట్రాఫిక్‌ను పోలీసులు ఇతర మార్గాల నుంచి మళ్లించారు. రెస్క్యూ ఆపరేషన్‌లో డీఎస్పీ కిషోర్ కుమార్, గిద్దలూరు సీఐ ఫిరోజ్, కంభం సీఐ రాజేష్ కుమార్, కొమరోలు ఎస్సై సాంబశివయ్య, గిద్దలూరు ఎస్సై బ్రహ్మనాయుడు, బేస్తవారిపేట ఎస్సై మాధవరావు, కంభం ఎస్సై నాగమల్లేశ్వరరావు, అగ్నిమాపక శాఖ అధికారి జి.ఆంజనేయులు, పోలీసు, అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ రెస్క్యూ భారీ ప్రాణనష్టం నుంచి రక్షించిన లారీ డ్రైవర్‌ని, పోలీసులను స్థానిక గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

# రాజశేఖరరెడ్డికి గవర్నర్ నివాళి

**విజయవాడ, సెప్టెంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ నివాళులర్పించారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. ఆ మహానేత తన జీవితాన్ని ప్రజల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108అంబులెన్స్, 104 ఆరోగ్యసేవల నుండి ఇతర రాష్ట్రాలు కూడ స్పూర్తి పొందాయని గవర్నర్ ట్వీట్ చేశారు. ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలకు పూర్తి స్థాయి సంక్షేమానికి రాజశేఖరరెడ్డి చేసిన కృషి అభినందనీయమన్నారు. ఏపీ ప్రజల్లో ఆయన చారిత్రాత్మక నేతగా నిలవడం మరువలేని విషయం అన్నారు. నాయకులు ఎప్పుడు మంచి చేస్తే ప్రజలు మరచిపోరన్నారు.



శుక్రవారం కోచిలో జాతికి అంకితం చేసిన ఐఎన్ఎస్ విక్రాంత్ సిబ్బందితో ప్రధాని మోదీ

# జాతికి అంకితం

≫ ఆగస్టు కల్లా 42,800 టన్నుల యుద్ధవాహకాల నిర్మాణంతో విమానవాహకాలతో కలిసి పూర్తిస్థాయి యుద్ధనౌకలను తయారుచేసే సామర్థ్యాన్ని సాధిస్తామన్నారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌తో ప్రధానమైన గుర్తింపును సాధిం చామన్నారు. ఇది ఒక యుద్ధానికి సంబంధించినది మాత్రమే కాదు, 21వ శతాబ్దంలో భారత్ అంకితభావంతో చేసిన సమర్థవంతమైన విజయమని మోడీ స్పష్టం చేశారు. ప్రపంచశాంతి, సుస్థిరతకు భారత్ దృఢసంకల్పంతో ఉందని ప్రధాని పేర్కొన్నారు.

# జనసేన అధికార ప్రతినిధి అరెస్ట్

≫ తీసుకున్న పోలీసులు ఆయనను భవానీపురం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌పై మండిపడ్డారు. ఆయన ఉద్దేశ పూర్వకంగా జనసేన పార్టీ దిమ్మెలను తొలిగింపచేయడం, లేకుంటే తమ పార్టీ రంగులు వేయిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ప్రభుత్వం స్పందించకుంటే తమ పార్టీ కార్యకర్తలు తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తోందని తెలిపారు. మహేష్‌ను భవానిపురంలో ఉన్నారనడంతో జనసేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేసారు. అనంతర పరిణామాల్లో మహేష్‌ను వ్యక్తిగత పూచీకత్తుపై పోలీసులు విడుదల చేసినట్లు సమాచారం.

# పకడ్బందీగా దసరా ఉత్సవాలు

≫ మంత్రి, కలెక్టర్, నగర సిపి, ఆలయ ఇఒ డి భ్రమరాంబలు ఆలయ ప్రాంగణమంతా పర్యటించి భక్తులకు ఎక్కడ ఎటువంటి సౌకర్యాలు కల్పించాలో చర్చించుకున్నారు.

**వైభవంగా పూర్ణాహుతి:** దుర్గమ్మ ఆలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలకు శుక్రవారం పూర్ణాహుతి నిర్వహించి స్వస్తి పలికారు.

**కనుల పండువగా శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య కల్యాణోత్సవం:** దుర్గమ్మ ఆలయంలో బాద్రపద శుద్ధ షష్టి సందర్భంగా శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ స్వామివార్ల కళ్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ అర్చకస్వాములు కళ్యాణోత్సవాన్ని జరిపించారు. భక్తులకు కళ్యాణోత్సవం అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

# తెలంగాణలో కొత్తగా 177 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు2:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 177 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,34,814 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెంది నట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 14,271 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,73, 93,350మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటివరకు కరోనా నుంచి 8,29,410 మంది కోలుకోగా (99.35శాతం)శుక్రవారం 290మంది కోలుకున్నారు,

## వారం - వర్జ్యం

**3-9-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తి పుబ్బ
సప్తమి ఉ.9-25; అనూరాధ రా.9-04
వర్జ్యం రా.2-20 ల 3-50
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు శుభ యోగం.

**వృషభం:** వృధా ఖర్చులను నియంత్రించడంలో విఫలం. చర్చలు వాయిదా.

**మిథునం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి లాభం.

**కర్కాటకం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**సింహం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**కన్య:** సమయ పాలన పాటిస్తారు. సామాన్య ధన లాభాలు పొందుతారు.

**తుల:** విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండండి. స్త్రీలకు శుభ యోగం.

**వృశ్చికం:** వృత్తి వ్యాపారులకు సామాన్యం. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** ధర్మ రక్షణకై పాటు పడతారు. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

**మకరం:** దేవాలయాలు సందర్శిస్తారు. స్త్రీలు స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** ఎదురు చూస్తున్న వర్తమానం ఆలస్యంగా అందుకుంటారు.

**మీనం:** ప్రయాణ సూచనలున్నాయి. క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అధునాతన టెక్నాలజీతో నూతన పరకామణి భవనం!

## 28న ముఖ్యమంత్రిచే ప్రారంభం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వడ్డీకాసులవెంకన్నకు లక్షలామంది ప్రియభక్తులు నిత్యం సమర్పించే కానుకల లెక్కింపుకు అధునాతన టెక్నాలజీతో తిరుమల తిరుపతి దేవస్థానం నూతన పరకామణి భవనం నిర్మిస్తోంది. ఈ భవన నిర్మాణం పనులు దాదాపు పూర్తికావచ్చాయి. సుమారు 25కోట్లు రూపాయలు వ్యయంతో కర్నాటక బెంగుళూరుకు చెందిన దాత మురళీకృష్ణ విరాళాలతో నాలుగుబ్లాకుల్లో కొత్త భవనం నిర్మాణం అన్ని హంగులతో పూర్తికావస్తుండటంతో ఈనెల 27న తిరుమలకు వస్తున్న రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా 28వతేదీ ఉదయం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ భవనం నిర్మాణంలో ముందుభాగంలో పనులు చురుగ్గా చేపట్టి రంగులు వేయనున్నారు. తిరుమలలో మాతృశ్రీతరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం ఎదురుగా ఈ పరకామణి భవనాన్ని టిటిడి గత రెండేళ్ళుగా నిర్మిస్తోంది. ఈ పరకామణి భవనం ముందుభాగంలో కానుకలు లెక్కించే ప్రక్రియను భక్తులు వీక్షించేలా బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలు అమర్చుతున్నారు. ఏడుకొండల శ్రీవేంకటేశ్వ రస్వామిని ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు దర్శించుకుంటున్నారు. దర్శనానంతరం ఆలయంలోపల విమానప్రదక్షణప్రాకారంలో హుండీలో మొక్కుబడుల కానుకలు సమర్పిస్తారు. ఈ కానుకలు రోజువారీగా సరాసరి 4కోట్ల రూపాయలు వరకు చేకూరుతున్నాయి. ఈ కానుకల బంగారు నగలు,నగదును లెక్కించేందుకు టిటిడి అధునాతన టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ భవనంలో ఉదయం నుంచి రాత్రి వరకు జరిగే హుండీ కానుకల లెక్కింపు పరకామణిలో అటు టిటిడి ఉద్యోగులు ఇటు శ్రీవారిసేవకులు చేపట్టే కార్యక్రమాన్ని ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు కూడా వీక్షించేందేకు వీలుగా నూతన భవన నిర్మాణమై అన్ని హంగులు సంతరించుకుంటోంది. ఏటా స్వామివారి హుండీ ఆదాయం ద్వారా వెయ్యికోట్ల రూపాయలుపైగానే ఆదాయంసమకూరుతుంది. ఈ కానుకల్లో బంగారు. వెండి ఆభరణాలతోబాటు కరెన్సీ నోట్లు, చిల్లర నాణేలు, విదేశాలకు చెందిన నోట్లు, నాణేలు వస్తున్నాయి. వీటన్నిటినీ ఏరోజుకారోజు వేరు చేసి ఖజానాకు తరలిస్తుంటారు. ఇప్పుడు తిరుమల ఆలయంలోపల స్వామివారి కానుకల లెక్కింపు పరకామణి జరుగుతుంది. అనాదికాలం నుంచి ఆలయంలోపల పరకామణి వుంది. ఇక్కడ సిబ్బంది కూడా భక్తితో ఈ నాణేల లెక్కింపు చేస్తుంటారు. ఈ పరకామణి భవనాన్ని ఆలయం వెలుపలకు తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో రెండు సంవత్సరాల క్రిందట నిర్ణయించారు. ఈ భవనం ఈనెల 28వతేదీ ప్రారంభమైతే నూతన భవనంలో పరకామణి లెక్కింపును భక్తులు కూడా ప్రత్యక్షంగా వీక్షించేలా బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలు అమర్చుతున్నారు. ఈ భవనంలోనే నిఘా భద్రత సిబ్బంది ,విశ్రాంతి హాలు, పదిస్ట్రాంగ్ గదులు, దాతల విభాగం విశ్రాంత హాలుకూడా నిర్మించింది.

**నిరంతరాయమంగా పరకామణి లెక్కింపు:** తిరుమలేశుని రోజుకు సరాసరి 90వేలమంది వరకు భక్తులు దర్శనం చేసుకుంటుంటారు. సామాన్యభక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిన రోజుల్లో ఏడుకొండలవాడికి భక్తులు ముడుపు కట్టి చెల్లించే కానుకలు హుండీకి భారీగానే చేకూరుతాయి. దీంతో ఆలయంలోపల ఉన్న ప్రధాన హుండీ కానుకలతో నిండిపోతుంటుంది. సరాసరి రోజుకు 9దఫాలుగా హుండీలోని కానుకలు పరకామణికి తరలించి లెక్కిస్తుంటారు.

అనాదికాలం నుంచి ఇప్పటివరకు తిరుమలకు చేరుకుని తమ మొక్కుబడులుగా ముడుపుకట్టిన కానుకలను ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శించుకుని తమ కష్టాలు తీర్చాలని వేడుకుంటూ హుండీలో సమర్పిస్తుంటారు. ఇలా రోజువారీగా సమర్పించిన కానుకలను మరుసటిరోజు లెక్కిస్తారు. ఇదివరకు ఆలయంలోపల పరాకమణి లెక్కింపు ఉండటంతో దర్శనానికి వెళ్ళిన భక్తులు మాత్రం ఆనందనిలయుడిని దర్శించుకున్న తరువాత వెలుపలకు వచ్చేసమయంలో వీక్షించే అవకాశం కలుగుతుంది. లేకుంటే పరకామణి వీక్షించలేరు. అలాంటిది ఇప్పుడు అధునాతనంగా నూతన టెక్నాలజీతో ప్రారంభమవుతున్న పరకామణి భవనం నుంచి భక్తులు ప్రత్యక్షంగా వీక్షించేలా ఏర్పాట్లుచే పట్టారు. నూతన పరకామణి భవనం చుట్టూ కట్టుది ట్టమైన భద్రత కూడా ఏర్పాటుకానుంది. ఆలయం నుంచి హుండీ గంగాళాలను టవర్‌క్రేన్ల సహాయంతో వెలుపలకు తీసుకువచ్చి బ్యాటరీ వాహనాల ద్వారా నూతన పరకామణి భవనంలోకి తరలించనున్నారు.

# బ్రహ్మోత్సవాల్లో భక్తులకు విస్తృత ఏర్పాట్లు

## వాహనసేవలు వీక్షించేలా సకల సౌకర్యాలు :టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి



**తిరుమల,సెప్టెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** రెండు సంవత్సరాల తరువాత తిరుమలలో ఈనెల 27వతేదీ నుంచి మొదలుకానున్న శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సంతృప్తికరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ ఏడాది భక్తుల మధ్య ఆలయ మాఢవీధుల్లో స్వామివారి వాహనసేవలు నిర్వహించేందుకు సమాయత్తమయ్యామన్నారు. రెండేళ్ళు కరోనాతో ఆలయంలోపల స్వామివారి బ్రహ్మోత్సవాలను ఏకాంతంగా జరిపించామని అయితే ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఉదయం,రాత్రి వాహనసేవలు ప్రశాంతంగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈనెల 27వతేదీ సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి 9గంటలకు తొలివాహనంగా పెద్దశేషవాహనసేవ ఉంటుందన్నారు. అదేరోజు దేవదేవునికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తారన్నారు. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతిరోజూ ఉదయం 8గంటలకు రాత్రి 7గంటలకు వాహనసేవలు ఉంటాయన్నారు. ఈనెల 27వతేదీ నుంచి అక్టోబర్ 5వతేదీ వరకు వాహనసేవలు జరుగుతాయన్నారు. బ్రహ్మోత్సవాల్లో తొలిఘట్టంగా ఈనెల 20వతేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం, 26వతేదీ సాయంత్రం అంకురార్పణ చేపడతామన్నారు. భక్తులు ఈ ఏడాది ప్రశాంతంగా తిరుమలకు చేరుకుని అటు మూలవర్లను ఇటు వాహనసేవలను వీక్షించేలా చూస్తామన్నారు. శుక్రవారం వేకువ జామున ఆలయంలో జరిగిన వెంకన్న అభిషేకసేవలో పాల్గొన్న ఛైర్మన్ సుబ్బారెడ్డి ఆలయం వెలుపల మీడియాప్రతినిధులతో మాట్లాడారు.



# సాంప్రదాయ దుస్తుల్లో తెలుగు ఆడపడుచులా అందాలనటి జాన్వీకపూర్

## స్నేహితురాలితో కలసి వెంకన్న దర్శనం

**తిరుమల,సెప్టెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** బాలీఉడ్ అందాలనటి జాన్వీకపూర్ సాంప్రదాయదుస్తులు ధరించి అచ్చమైన తెలుగు ఆడపడచులా లంగాఓణిలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆమె తన స్నేహితురాలితో కలసి శుక్రవారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో జాన్వీకపూర్ ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చిన జాన్వీకపూర్‌ను చూసేందుకు భక్తులు, అభిమానులు ఉత్సాహంచూపారు. ఆమెతో సెల్ఫీలు తీసుకునేందుకు ఎగబడ్డారు. అయితే ఆమె తన స్నేహితురాలితో కలసి వేగంగా కారుఎక్కివెళ్లిపోయారు. దివంగత శ్రీదేవిలాగే ఏడుకొండల వెంకటేశ్వరస్వామిపట్ల జాన్వీభక్తివిశ్వాసాలుతో వ్యవహరిస్తారు. సహజంగానే జీమ్‌సూట్ దుస్తుల్లో కనిపించే జాన్వీ అందుకుభిన్నంగా స్వామిచెంత సాంప్రదాయదుస్తుల్లో కనిపించడం ప్రత్యేకత.

# శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భద్రతకు ప్రాధాన్యత

## శ్రీవారి అభిషేకసేవలో డిజిపి రాజేంద్రనాథరెడ్డి



**తిరుమల,సెప్టెంబరు 2ప్రభాత వార్త ప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామికి ఈనెల 27నుంచి మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రణాళిక బద్దంగా భద్రతకు ప్రాధాన్యత నిస్తున్నామని, పోలీసుశాఖా పరంగా తీసుకోవాల్సిన అన్ని రకాల చర్యలు చర్చించినట్లు రాష్ట్ర డిజిపి కెవి రాజేంద్రనాథరెడ్డి తెలిపారు. ఈ ఏడాది జరిగే దేవుని బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా పోలీసు పరంగా అనుసరించాల్సిన వ్యూహం, గ్యాలరీల ప్రవేశ నిష్క్రమణ మార్గాలు వంటివాటితోబాటు ప్రముఖుల భద్రతకు మరింత పటిష్టంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. అంతేగాక వాహనసేవలు జరిగే రోజులు భారీగా తరలివచ్చే భక్తుల వాహనాలకు సరైన పార్కింగ్ సౌకర్యం కల్పించేందుకు కూడా స్థలాలు ఎంపికచేసి టిటిడి సహకా రంతో విజిలెన్స్ సెక్యూరిటీ విభాగంతో సమన్వయం చేసుకుని పనిచేస్తారన్నారు. తిరుమల ఆలయంతోబాటు తిరుపతి, తిరుమల మధ్య వున్న రెండు ఘాట్‌రోడ్లలోనూ నిరంతరం తనిఖీలు, కూంబింగ్ చేసేలా సూచనలు చేశామన్నారు. బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు 27వతేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు తిరుమలకు వస్తున్నందున మరింత భద్రతను కట్టుదిట్టం చేస్తామన్నారు. ప్రతి ఏడాదిలాగే ఈ సారి బ్రహ్మోత్సవాల సమయంలో చిన్నపిల్లలు, వృద్ధుల రక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో శాంతిభద్ర తలు భేష్‌గా వున్నాయన్నారు. రోడ్డుప్రమాదాల నివారణ, నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డిజిపి రాజేంద్రనాథరెడ్డి తెలిపారు. కుటుంబసభ్యులతో కలసి శుక్రవారం తెల్లవారు జామున తిరుమలేశుని ఆలయం వద్దకు చేరు కున్నారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్ మార్గంలో కుటుంబసభ్యులతో కలసి ఆలయం లోనికి చేరు కున్న డిజిపి రాజేంద్ర నాథరెడ్డి వేకువజామున శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఆలయంలోపల రంగనాయ కుల మండపంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. డిజిపి వెంట అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్, తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్పీ మునిరామయ్య, సిఐలు జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్ ఉన్నారు.

# రైల్వే జోన్ పరిధిలో విద్యుత్ విభాగం ఉన్నతాధికారుల బదలీలు

## గుంతకల్లు సీనియర్ డిఇఇ టిఆర్‌డిగా కె.సుదర్శన్‌రెడ్డి

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని విద్యుత్ విభాగంలో పనిచేస్తున్న పలువురు ఉన్నతాధికారులకు పదోన్నతులు కల్పించడంతోపాటు ఇంకొందరి స్థాన చలనం కల్పిస్తూ సంబంధిత అధికారులు గురువారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఇఇ (టిఆర్‌డి)గా, సమర్ధవంతంగా పనిచేస్తున్న ఆర్.మల్లికార్జునను, నాదేండ్ డివిజన్‌కు సీనియర్ డిఎస్‌ఓగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం విజయవాడ విద్యుత్ లోకోషెడ్‌లో డిఇఇగా పనిచేస్తున్న కె.సుదర్శన్‌రెడ్డిని జ్యేఎ పదోనతి కల్పించి, గుంతకల్లు డివిజన్ సీనియర్ డిఇఇ(టిఆర్డఇ)గా పోస్టింగ్ కల్పించారు. అలాగే విజయవాడ సీనియర్ డిఇఇ (నిర్వహణ)గా నపిచేస్తున్న ఎస్.మునిరెడ్డిని, జోనల్‌లోకో, డిప్యూటీ సిఇఇగా, జోనల్ ప్రధాన కేంద్రంలో సీనియర్ డిఇఇ/టిఆర్‌డిగా నపిచేస్తున్న టి.సురేష్‌బాబును, విజయవాడ సీనియర్ డిఇఇ (నిర్వహణ)గా, నాందేడ్ డివిజన్‌లో సీనియర్ డిఎస్ ఓగా నపిచేస్తున్న కె.సూర్యనారాయణను జోనల్ ప్రధాన కేంద్రంలో డిప్యూటీ సిఇఇగా, సికింద్రాబాద్ డివిజన్‌లో సీనియర్ డిఇఇ టిఆర్‌డిగా పనిచేస్తున్న ఎ.సురేష్‌ను సికింద్రాబాద్ సీనియర్ డిఎస్‌ఓగాను, ఇక్కడ పని చేస్తున్న రాజీవ్ కుమార్‌ను సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డిఇఇ (టిఆర్‌డి)గాను బదిలీ చేశారు. ఖాజీపేట విద్యుత్ లోకోషెడ్‌లో, సీనియర్ డిఇఇగా పనిచేస్తున్న కె.కిరణ్ కుమార్‌ను, హైదరాబాద్ డివిజన్‌లో సీనియర్ డిఇఇ (నిర్వహణ)గా నియమించారు. ప్రస్తుతం నాందేడ్ డివిజన్‌లో సీనియర్ డిఇఇ (నిర్వహణ)గా పనిచేస్తున్న టి.నాగరాజును సికింద్రాబాద్‌లోని భారతీయ రైల్వే సిగ్నల్ భూక్యా హేమనాయక్‌కు జెఎ పదోన్నతి కల్పించి నాందేడ్ డివిజన్‌కు సీనియర్ డిఇఇ (నిర్వహణ)కు, ఖాజీపేట విద్యుత్ లోకోషెడ్‌లో డిఇఇగా పనిచేస్తున్న వశీం పాషాను జెఎ గ్రేడ్ పదోన్నతి కల్పించి అక్కడే సీనియర్ డిఇఇగా సర్దుబాటు చేశారు.

# బాలల హక్కుల పరిరక్షణే అందరి ధ్యేయం కావాలి

## రాష్ట్ర కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు

## నెల్లిమర్ల బాలికల గురుకుల పాఠశాల సందర్శన

**నెల్లిమర్ల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** బాలల హక్కులను పరిరక్షించడమే అందరి ధ్యేయం కావాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు అన్నారు.బాలల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. స్థానిక ఎంజెపి ఎపి బాలికల గురుకుల కళాశాల, పాఠశాలను ఆయన శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు.విద్యార్థినులతో



భోజనశాలలో విద్యార్థినులతో మాట్లాడుతున్న చైర్మన్ అప్పారావు

మాట్లాడారు. తరగతి గదులను , మరుగుదొడ్లను పరిశీలించారు. భోజన శాలను సందర్శించి వసతి, సదుపాయాలను పరిశీలించారు. భోజన మెనూ చార్జును పరిశీలించారు. భోజన పదార్థాలను రుచి చూశారు. ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నా, వేధింపులకు గురవుతున్నా 1098కు ఫోన్ కాల్ చేయాలని సూచించారు. అలాగే ఈ టోల్ ఫ్రీ నంబరును గోడలపై రాయించి, విద్యార్థినులకు అవగాహన కల్పించాలని ప్రిన్సిపాల్ కె.బి.బి రావుకు సూచించారు. ఆయనతో మాట్లాడి పాఠశాల సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించిన మౌలిక సదుపాయాల సమస్యలపై తనకు నివేదిక ఇవ్వాలని అన్నారు. పాఠశాలలోని వైద్య సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని అన్నారు. శానిటరీ ప్యాడ్స్ ప్రతి నెలా పంపిణీ చేశాలని, రుతుక్రమ తేదీలను నమోదు చేయాలని అన్నారు. డెంగ్యూ దోమల నివారణకు చర్యలు చేపట్టాలని, అలాగే జ్వర పీడితులను గుర్తించి వెంటనే వైద్య సాయం అందించాలని అన్నారు. పాఠశాల ఆవరణలోనికి ఇతరులు ప్రవేశించకుండా గట్టి చర్యలు చేపట్టాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు.ఈ సందర్బంగా చైర్మన్ అప్పారావు విలేకర్లతో మాట్లాడుతూ తమ పరిశీలనలో పలు సమస్యలు గుర్తించడం జరిగిందని అన్నారు. అవసరమైనన్ని తరగతి గదులు, డార్మిటరీ గదులు లేకపోవడం వల్ల విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామని అన్నారు. అలాగే భోజన శాలలో తాగు నీటి కొరత ఉందని, భోజనం చేస్తున్న సమయంలో ఏ ఒక్క విద్యార్థిని వద్ద తాగు నీరు లేకపోవడం విచారకరమని అన్నారు. అలాగే భోజనం వడ్డించే బాధ్యతలను విద్యార్థినులతో చేయిస్తున్నట్లు గుర్తించామని అన్నారు. బాలికలను కలిసేందుకు కేవలం తల్లిదండ్రులకు మాత్రమే అనుమతించాలని, ఆ విధంగా చర్యలు చేపట్టేందుకు వీలుగా తల్లిదండ్రులకు అనుమతి కార్డులు ముద్రించి ఇవ్వాలని చైర్మన్ అప్పారావు సూచించారు.ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటి జిల్లా చైర్‌పర్సన్ గోటేటి హిమబిందు, సభ్యురాళ్లు పి.సుధారాణి, బి.భవాని, చైల్డ్ లైన్ సంస్థ ప్రతినిధులు జి.కె.దుర్గ, సిహెచ్ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దిలో గర్భాలయం మూసివేత

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గుర వాయిగూడెంలోని ప్రసిద్ధ దేవాలయం శ్రీమద్ది ఆంజనేయస్వామివారి వారి దేవస్థా నంలో ఈ నెల 4వ తేదీ 1గంట నుంచి 7వ తేదీ మధ్యాహ్నం 1 గంటల రవకు గర్భాలయాన్ని నిలిపివేస్తున్నామని ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కీసరి సరితా విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. భక్తులు ఈ సమాచారం ప్రకారం పవిత్రోత్సవాలు అనంతరం శ్రీస్వామివారిని గర్భాలయంలో దర్శించుకోవచ్చని వారు తెలిపారు.



# కూలి పనికోసం వచ్చి మృత్యుఒడిలోకి!

## విద్యుత్ షాక్‌తో ఇద్దరు కార్మికులు మృతి

## మృతులు శ్రీకాకుళం జిల్లాకు చెందిన మేనమామ, మేనల్లుడు

**రావులపాలెం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో శుక్రవారం తీవ్ర విషాదం చోటు చేసుకుంది. రావులపాలెం సిఆర్సీ రోడ్డులో నిర్మాణంలో ఉన్న వసంత విహార్ అపార్ట్మెంట్ భవనాల్లో విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరు కార్మికులు మృతి చెందారు. ఈ భవనంలో తాపి పని చేసేందుకు వచ్చిన శ్రీకాకుళం జిల్లా పాలకొండ మండలం తంపట పల్లికి చెందిన గుడ్డు వెంకట రమణ (35), టి.కే రాజాపురంకు చెందిన గుడబా అర్లెప్ప (48) అక్కడికక్కడే మృతిచెందారు. శుక్రవారం ఉదయం భవనంలో సిమ్మెంటు కబోర్డుల నిర్మాణంలో భాగంగా వాటిని కటింగ్ మిషన్‌తో కట్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుత్ షాక్‌కు గురయ్యారు. వెంకటరమణ ప్లగ్ పెట్టి స్విచ్ వెయ్యగానే మిషన్‌కు వెళ్లే వైరు కట్ అయ్యి ఉన్న చోట చూసుకోకుండా అర్లెప్ప పట్టుకోవడంతో షాక్‌కు గురయ్యాడు. అది చూసిన వెంకటరమణ కంగారులో స్విచ్చాఫ్ చెయ్యకుండా వచ్చి అతన్ని పట్టుకోవడంతో అతను కూడా షాక్‌కు గురయ్యాడు. ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. వీరిద్దరూ మేనమామ, మేనల్లుడు కావడంతో వారి బంధువులు శోక సంద్రంలో మునిగిపోయారు. ఆర్‌ఐ రవికుమార్, విఆర్వో లక్ష్మీపతి, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్ట ం నిమిత్తం కొత్తపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంటి తెలిపారు. పొట్టకూటి కోసం జిల్లాలు దాటి వచ్చి ఇలా విద్యుత్ షాక్‌కు గురై తమ వారు మృతిచెందడంతో వారితో పాటు పనిచేసేందుకు వచ్చిన బంధువులు, ఇతర కార్మికులు కన్నీరు మున్నీరుగా విలపించారు.





నెమలివాహనంపై అధిష్టించి పూజలందుకుంటున్న స్వామి, అమ్మవార్లు, నూతన బంగారు నెమలివాహనంకు కరిగోల పూజ నిర్వహిస్తున్న అర్చకులు

# బంగారు నెమలి వాహనంపై విహరించిన పార్వతీ పుత్రుడు

## కోటి రూపాయలతో నూతన నెమలివాహనం ఏర్పాటు

**కాణిపాకం, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి ఉభయదేవేరులతో కలసి పార్వతీ సుతుడు గణనాధుడు బంగారు నెమలి వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చాడు. స్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారికి నెమలివాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి వేదపండితుల మంత్రోచ్చరణ నడుమ అర్చకులు అలంకరించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం వివిధరకాల పుష్పాలతో అలంకరించిన బంగారు నెమలివాహనంపై స్వామి అమ్మవార్లను వుంచి మంగళవాయిద్యాల నడుమ ఘనంగా గ్రామ పురవీధుల గుండా ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ. మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, ఏసీ కస్తూరి, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, రమేష్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డిలతో పాటు ఉభయదారులైన రెడ్డి వంశస్థులు పాల్గొన్నారు.

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్బంగా ఊరేగేందుకు ఉభయదారులైన రెడ్డి వంశస్థులు నూతనంగా తయారు చేసిన బంగారు నెమలివాహనంకు శుక్రవారం కరిగోల పూజను అత్యంత ఘనంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. నెమలివాహన ఉభయదారులైన రెడ్డి వంశస్థులు సుమారు కోటి రూపాయల వ్యయంతో నూతన బంగారు నెమలివాహనంను ప్రత్యేకంగా తయారు చేయించారు. ఈ నెమలివాహనంకు శుక్రవారం మధ్యాహ్నం కరిగోల పూజను నిర్వహించారు. ఈనూతన నెమలివాహనంను రాష్ట్రమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, ఉభయదారులైన రెడ్డి వంశస్థులు పాల్గొన్నారు.



# వైఎస్సార్సీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా రాజశేఖరరెడ్డి వర్ధంతి

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** పరిపాలన,పాలన ఎలా ఉండాలో చూపించిన వ్యక్తి మహానేత వైఎస్సార్ అని వైఎస్సార్‌సిపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారుశుక్రవారం తాడేపల్లి లోని వైఎస్సార్‌సిపి కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ 13వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి సజ్జల రామకృష్ణారెడ్డి ,ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాన్నవేసిన అడుగుకి పదడుగులు వైఎస్ జగన్ వేశారన్నారు. వైఎస్సార్ ఆశయాలకు శాశ్వతముద్ర ఉండేలా వైఎస్ జగన్ పాలన చేస్తున్నారన్నారు. .రాష్ట్రంలో వైఎస్ జగన్మోహనరెడ్డి తండ్రి రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో ఇచ్చిన మాటకు కట్టుబడి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ వైఎస్సార్ మరణించినా ఆయన జ్ఞాపకాలు నిలిచే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, జంగా కృష్ణమూర్తి, ఎంపీ నందిగం సురేష్ మహిళా కమీషన్ ఛైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ తదితరులు పాల్గొన్నారు.దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా సీఎం జగన్ ట్వీటరు వేదికగా నాన్న భౌతికంగా దూరమైనా నేటికి ఆయన చిరునవ్వు,ఆజ్ఞాపకాలు అలానే నిలిచి ఉన్నాయన్నారు. ప్రతి అడుగులోను నాన్ననే స్ఫూర్తిగా ఇకపై కుడా ఈ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.

# తెగిపోయిన బ్రిడ్జి స్థానంలో వెంటనే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించండి: సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

**అనంతపురం అర్బన్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** శింగనమల నియోజకవర్గ పరిధిలోని యల్లనూరుమండల కేంద్రం సమీపంలో చిత్రావతి నదిపై తెగిపోయిన బ్రిడ్జిను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని రహదారిలో ప్రజల రాకపోకలకు ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు చిత్రావతి నదిపై నిర్మించిన బ్రిడ్జి పూర్తిగా దెబ్బతినడంతో యల్లనూరు మండల కేంద్రం నుంచి ప్రజల రాకపోకలు పూర్తిగా స్తంభించి పోయాయి. విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు శుక్రవారం చిత్రావతి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు యల్లనూరు మండల కేంద్రం సమీపంలోని చిత్రావతి నదిపై నిర్మించిన బ్రిడ్జ్ కొట్టుకుపోయిందని దీంతోనది ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తోందని విచారం వ్యక్తం చేశారు. 10 రోజులుగా యల్లనూరు మండల కేంద్రానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంత జరుగుతున్నా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు సైతం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని మండి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నదిపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.



బ్రిడ్జిని పరిశీలిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, నాయకులు

యల్లనూరు ప్రజలు తాడిపత్రికి వెళ్లాలంటే రైల్వే కొండాపురం మీదుగా వెళ్లాల్సి వస్తోందని, అనంతపురం రావాలంటే పార్నపల్లి మీదుగా రావాల్సి వస్తోందని అసహనం వ్యక్తం చేశారు. గతంలో పాలకులు చిత్రావతి పరివాహక ప్రాంతంలో ఇసుకను అక్రమంగా త్రవ్వి కర్ణాటకకు తరలించడంతోనే ఈ దుస్థితి ఏర్పడిందని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గం సిపిఐ కార్యదర్శినారాయణ స్వామి, స్థానిక రైతులు రామచంద్రారెడ్డి, రమేష్, సుబహాన్, వెంకటనారాయణ, శ్రీరాములు, కృష్ణయ్య, ఓబులేసు, ప్రసాద్, రామాంజి, మోహన్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

వార్త

పనిచేసేతత్వమూ, పనిపట్ల విశ్వాసమూ విజయానికి మూలకారణాలు.

-హెన్రీఫోర్డ్

# 'అర్థం' మూరెడు, 'వ్యర్థం' బారెడు


శక్తికి మించిన సహకారం కానీ, సహాయం కానీ, చివరకు కార్యక్రమాలు చేయడం అంతమంచిదికాదంటారు. మోయలేనిభారం తలకెత్తుకుంటే అసలుకే మోసం వచ్చే విషయం విస్మరించకూడదు. ఏదో ఒకటి, రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. అభినందించవచ్చు. కానీ అదేపనిగా, ధ్యేయంగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా అందినకాడికి అప్పుతెచ్చి ఇష్టానుసారంగా వెచ్చిస్తుంటే అది వ్యక్తికి కానీ, సంస్థకు కానీ, ప్రభుత్వానికి కానీ ఒకనాటికి చేతులెత్తక తప్పదు. దివాలాబాట పట్టక తప్పించుకోలేం.ఇదేమీ కొత్తవిషయం కాదు. ఎన్నో సంస్థలు, వ్యక్తులు, చివరకు ప్రభుత్వాలు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది ఆబాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. అంతెందుకు పొరుగునున్న శ్రీలంక దేశాన్ని కూడా తాజా ఉదాహరణగా పేర్కొనవచ్చు. దివాలాకు సంకేతం ఆస్తులు అమ్ముకోవడం. అదొక దశ. అవికూడా ఆవిరైపోయిన తర్వాత చివరి అంకమే దివాలా. దివాలా అనేది వ్యక్తి విషయంలో తీవ్రంగా పరిగణిస్తారు. ఒకరకంగా సమాజ బహిష్కరణకు గురైనట్లే. దివాలాతీసిన వ్యక్తినికానీ, కుటుంబాన్ని కానీ సమాజం ఎలా చూస్తుందో వేరే చెప్పక్కర్లేదు. దేశంలో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలు, ఎన్నికలప్పుడు చేస్తున్న వాగ్దానాలు, వాటి అమలుకు వెచ్చిస్తున్న నిధులు, వస్తున్న ఆదాయం, చేస్తున్న అప్పులు, ఆ అప్పులకు కడుతున్న వడ్డీలను పరిగణనలోకి తీసుకుంటే ఆందోళన కలగకతప్పదని ఆర్థికనిపుణులే అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంలో తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానాల్లో కూడా చర్చకు వచ్చింది. వాదనలు, ప్రతివాదనలు జరుగుతున్నాయి. ఏది ఉచితం, ఏది అనుచితం అనే మీమాంస కొనసాగుతున్నది. మనది సంక్షేమ ప్రభుత్వం. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువనున్న లక్షలాది నిరుపేద, బలహీనవర్గాలకు చేయూతనివ్వాల్సిందే. వారికి అన్నిరకాల సహకారాలు అందించాల్సిందే. అందులో ప్రధానంగా విద్య, వైద్యం లాంటివి పూర్తిగా అందుబాటులో ఉంచాలి. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. ప్రజాస్వామ్యవాదులు ఎవరూ దీనిని వ్యతిరేకించరు, వ్యతిరేకించరు కూడా. కానీ వారిపేరుమీద దోపిడీ మాటేమిటి? వారిని చూపి అనర్హులకు దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు అప్పనంగా అప్పగించడం ఎంతవరకు సమంజసం? వేలాది కోట్ల రూపాయలు వడ్డీకి తెచ్చుకుంటున్న డబ్బును ఇలాదుర్వినియోగం చేయడం ఎంతవరకు న్యాయమో ఒక్కసారి పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. ఉదా హరణకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఈ ఏడున్నర దశాబ్దాల కాలంలో గ్రామీణాభివృద్ధిశాఖ దేశవ్యాప్తంగా కొన్ని లక్షల కోట్ల రూపాయలను నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించారో? ఏ పద్దుకింద ఎన్నివేల కోట్ల రూపాయలు వెచ్చించారో అధికారులకే లెక్కలు దొరకని పరిస్థితి. దారిద్ర్యరేఖకు దిగువనున్న కోట్లాది కుటుంబాలను ఆదుకొని వారిని ఆ దుర్భర పరిస్థితి నుంచి దాటించామని అంకెలతోసహా ఆశాఖ లెక్కలు చెప్తున్నాయి. వారి లెక్కల ప్రకారం దేశంలో పేదరికాన్ని బాగా తగ్గించగలిగామని చెప్పుకుంటున్నారు. కానీ దేశవ్యాప్తంగా దారిద్ర్య రేఖకు దిగువనున్న వారికి అందించే తెల్లరేషన్‌కార్డుల సంఖ్య పెరిగిపోతున్నది. ఇంకా అనేక రాష్ట్రాల్లో లక్షలాది కుటుంబాలు ఈ కార్డుల కోసం ఏళ్లతరబడి ఎదురు చూస్తున్నాయి. అంటే ఈశాఖ లెక్కల ప్రకారం పేదల సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. గ్రామీణాభివృద్ధి శాఖ చెప్తున్న లెక్కలు కానీ, పౌరసరఫరాల శాఖ చెప్తున్న లెక్కలు రెండూ రికార్డుపరంగానే అందిస్తున్నాయి. అన్నీ ప్రభుత్వ విభాగాలే.ఇందులో ఏది సత్యం? ఏదిఅసత్యం? అనేది పాలకులకు తెలియందికాదు. ఈ కార్యక్రమం, ఆ కార్యక్రమం కాదు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో రాను రాను దళారుల పాత్ర పెరుగుతున్నది. దాన్ని నియంత్రించేందుకు పాలకులు కొన్ని ప్రయత్నాలు చేస్తున్నా నేరుగా లబ్ధి దారులకు అందే ఏర్పాట్లు చేస్తున్నా శత కోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు రకరకాల మార్గాల్లో దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. ఇక పథకాల మీద పథకాలు ప్రకటించడం, వాటిని అమలు చేసేందుకు ఖర్చులు పెరిగిపోతున్నాయి. మరొకపక్క పొదుపు అనేది చాలా ప్రభుత్వాలు మరిచిపోయాయి. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితి పిట్టనుకొట్టా పొయ్యిలో పెట్టా అన్నట్లుగా తయారైంది. పైకి ఎన్ని చెప్పుకున్నా, మరెంత గంభీరంగా ఉన్నా చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. పన్నుల మీద పన్నులు పెంచు తున్నారు. అయినా పాలకులు చేస్తున్న వాగ్దానాలను అమలు చేయాలంటే ఇవేమీ సరిపోవడం లేదు. మరొకపక్క నిర్మాణాత్మక పథకాలకు నిధుల కొరత ఏర్పడి పనులు నత్తనడక నడుస్తున్నాయి. గతంలో కూడా ఆలోచనా రహితంగా ప్రవేశపెట్టిన పథకాలు ప్రయోజనం కంటే అప్పుల భారాన్ని పెంచాయి. ఇప్పటికైనా పాలకపెద్దలు కళ్లుతెరవాలి. అనర్హులను ఏరివేయగలిగి, దళారులను దరిచేరనివ్వకుండా ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని ఇదేడబ్బుతో మరింత మంది నిరుపేదలకు సహాయ సహకారాలు అందించవచ్చు. అలాగే అవకతవ కలను అరికట్టకుండా ఎన్నివేల కోట్ల రూపాయలు అప్పుతెచ్చినా మరెన్ని వేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో ప్రజలపై భారం వేసినా ఈ అప్పుల ఊబి నుండి బయటపడడం కష్టం.

> పట్టణాల శోభ ఎక్కడైనా ఒక్కటే. ప్రకృతి అందాలే పల్లెకో విధంగా పరిమళిస్తుంటాయి.



తిరుక్కురళ్

> మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.



సెయింట్ థెరిస్సా

## ప్రజావాక్కు

### అక్రమార్కులకు గుణపాఠం!

నోయిడా జంట సౌధాల కూల్చివేత అక్రమ నిర్మాణదారులకు గుణపాఠం కావాలి. స్థానిక పౌరులు పట్టువదలని న్యాయ పోరాటంఫలితంగా సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఈబహుళ అంతస్తుల భవనాలు నేలమట్టమయ్యాయి. గ్రామాల నుంచి నగరాల వరకు అక్రమార్కులు చెరువులను, పంట కాలువలను, రహదారులను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన కట్టడాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా వీటిపైకంటితుడుపు చర్యలుమాత్రమే తీసుకుంటున్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు అక్రమ నిర్మాణాలను ప్రాథమిక దశలోనే కట్టడి చేయాలి. భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనను నేరంగా పరిగణించాలి. నోయిడా స్ఫూర్తిని అందిపుచ్చుకుంటే జనావళికి మేలు జరుగుతుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నాగరికత లేని నగర ప్రజలు

భారతదేశంలో విద్యార్థులకు ఎంసెట్, ఐఐటీలలో ర్యాంకులు రాక అటు తల్లిదండ్రుల ఒత్తిడి,సమాజంలో తలెత్తుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న విద్యార్థులు చాలా ఉన్నారు. ప్రతి మనిషి ఉన్నత హోదా, ఉన్నత ఉద్యోగం కొరకు ప్రయత్నించి విఫలం చెందితే మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలు నాశనం కాబడుతున్నాయి. విదేశీ నాగరికతకు అలవాటుపడి పబ్బులలో ఆడ,మగ, తేడా లేకుండా ప్రవర్తించడం మత్తులో స్త్రీలపై అఘాయిత్యాలకు పాల్పడటం జరుగుతుంది. చలన చిత్రాలు, టీవీ సీరియల్స్‌లలో నటించాలని కోరికతో నగరాలు చేరుకోవడం, అదృష్టం బాగుంటే నటిగా ఎదగడం లేకపోతే వ్యభిచార కూపంలో చేరి జీవితాలను పాడు చేసుకున్నవారు కూడాఉన్నారు.నేరప్రవృత్తి కలిగిచిత్రాలు,సీరియల్స్ చూడడం, శారీరక వాంఛాలు తీర్చుకోవడం కోసం చెడుదారుల వైపు ప్రయాణిస్తున్న నగర జీవితాల్లో మార్పులు రావాలంటే ప్రజలు ధనవ్యామోహంలో పడకుండా ఆర్థిక అసమానతలు లేని వ్యవస్థ కోసం ప్రయత్నించాలి.

-లాకవత్ చిరంజీవి నాయక్, వరంగల్

### ప్రభుత్వ వైఖరి సరికాదు

రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశంపార్టీనిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లను ఏదో ఒకసాకుతో ప్రభుత్వం అడ్డుకోవడం దుర్మార్గమని చెప్పాలి.క్యాంటీన్లను అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం పేదల నోటికాడి కూడుతీసినట్లే. పేదల కడుపుకొట్టి పాలకులు చరిత్రహీనులవుతారు.ఇలాంటి చేష్టలతోఏమి సాధించదలుచుకున్నారో పాలకులుఆత్మవిమర్శ చేసుకోవాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### సమాజంలో మార్పు రావాలి

మన నాయకులు సామాజిక, ఆర్థిక, సాంకేతిక అంశాలపై అధ్యయనం చేసేందుకు అమెరికా,ఫ్రాన్సు,బ్రిటన్‌లు వంటి అభివృద్ధి చెందిన దేశాలకు విమానయానం చేస్తూ వినోదిస్తున్నారే తప్ప ఆయా దేశాలు తమ అభివృద్ధికి అనుసరిస్తున్న విధానాలను గ్రహించకుండా వక్రభాష్యం చెప్పుతూ అవి తమ సంస్కృతికి సరిపడవంటూ నెపంవేస్తూ తమ రాజకీయ ప్రయోజనాల రక్షణకై వాటిని వ్యవస్థీకరించడానికి విముఖత చూపిస్తున్నారు. లింగవివక్షత లేని ఆయా దేశాలలో స్త్రీలు ఎంతో స్వేచ్ఛగా, స్వతంత్రులుగాపురుషులతో సమానంగా గౌరవప్రదంగా ప్రశాంతమైన జీవనాన్ని సాగిస్తున్నారు. తోడుగా ఆయా ప్రభుత్వాలు స్త్రీలను చిన్నచూపు చూసే వారికి కఠినమైన జైలుశిక్షలు విధించడం ద్వారా వారికి రక్షణ కల్పిస్తున్నారు కూడా. అందుకు భిన్నంగా అభివృద్ధి చెందుతున్నామని భావించే మన దేశంలో స్త్రీలు అస్వతంత్రులు.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### విఫల నేతకు పగ్గాలా!

రాహుల్‌గాంధీ అధ్యక్షుడిగా ఉండగా కాంగ్రెస్‌పార్టీ చాలా రాష్ట్రాల్లో ఓటమి పాలైంది. గెలిచిన కొన్నిరాష్ట్రాలలో కూడా స్థానిక నాయకుల వల్లనే కాని రాహుల్‌గాంధీ ప్రచారం చేయడం వల్ల కాదు.ఇవికాక అసమ్మతి నేతలకారణంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు పతనమవుతున్నా రాహుల్‌గాంధీ ఏమీ చేయలేకపోయారు. అసమ్మతి నాయకులను బుజ్జగించి దారిలోకి తెచ్చుకోలేకపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు పడకుండా ఆపలేకపోయారు. 2019 లోకసభ ఎన్నికలలో కాంగ్రెస్‌ని గెలిపించలేకపోయారు. దాంతో ఈఅధ్యక్ష పదవికి రాజీనామాచేశారు. రాజకీయ నాయకుడిగా విఫలమైన రాహుల్‌గాంధీని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మరోసారి ఎన్నుకుంటే కాంగ్రెస్ మరింతగా పతనమవుతుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ప్లాస్టిక్‌పై ఉక్కుపాదం మోపాలి

ప్లాస్టిక్ కవర్‌లపై పూర్తిస్థాయిలో ఉక్కుపాదం మోపవలసిన అవసరం ఉంది. ప్రస్తుతం ప్లాస్టిక్ కవర్‌ల వాడకం కొంత వరకు తగ్గినప్పటికీ కొన్ని షాపులలో ఇంకా ప్లాస్టిక్ కవర్‌లను యధేచ్ఛగా వినియోగిస్తున్నారు. పలుషాపులలో మా దగ్గర కవర్‌లు లేవు, మీరే ఇంటినుంచి సంచి తెచ్చుకోండి అని బోర్డు పెడుతున్నారు. ప్రజలు సైతం ప్లాస్టిక్ కవర్‌ల స్థానంలో బట్టబ్యాగులు, జ్యూట్ బ్యాగులను వినియోగిస్తే ప్లాస్టిక్ కవర్ వాడకం తగ్గుతుంది.

-షేక్‌అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'మత్తు'ను ఉపేక్షిస్తే ఉపద్రవమే!

**ఈ మత్తు వ్యాపారం చేసేవారు కానీ, వినియోగించేవారు కానీ చట్టం నుంచి తప్పించుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే విషయంలో సంబంధిత అధికారులకు శిక్షణ ఇప్పించాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో మత్తుపై ఉక్కుపాదం మోపేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా జాతి భారీమూల్యం చెల్లించక తప్పదు. ఈ యజ్ఞంలో బాధ్యతంతా పాలకులపైనే వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, రాజకీయ పార్టీలు అందరూ కలిసికట్టుగా నడుంబిగించాల్సిన తరుణమిది.**

దామెర్ల సాయిబాబా

రాజకీయ నాయకులు వచ్చే ఎన్నికల గూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల గురించి మధనపడుతుంటారు. కాలానుగుణంగా చోటుచేసుకుంటున్న మార్పులు, అవసరాలను ఎదుర్కొని పరిష్కారాలవైపు ఎలా అడుగులు వేయాలని రాజనీతిజ్ఞులు ఆలోచిస్తుంటే, పరిష్కారంవైపు చూస్తూనే రాజకీయపరంగా ఎలా ప్రయోజనం పొందాలని రాజకీయనాయకులు తపన పడుతుంటారు. ఇదేదో ఇప్పటికిప్పుడు ప్రారంభమైందని చెప్పడం లేదు. ఏనాటి నుంచో ఉన్నా తమ వ్యూహాలు, అభిప్రాయాలను అప్పటి రాజకీయ నేతలు తమ అంతరంగాల్లోనే దాచుకొని విశాలహృదయంతో సమస్యల పరిష్కారం వైపు అడుగులిడుతున్నట్లు కన్పించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అధికారపక్షంలో ఉన్నవారిని ఇబ్బంది పెట్టేందుకు ప్రతిపక్షనేతలు ప్రయత్నిస్తుంటే, అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలో ఉన్నవారిని ఇరుకునపెట్టేందుకు ఏ అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. తెలంగాణలోనే కాదు, దేశవ్యాప్తంగా ఆమాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా మత్తుపదార్థాల వ్యాపారం రోజురోజుకు శృతిమించిపోతున్నది. ఈ వ్యాపారం, వినియోగాన్ని ఎలా ఉపయోగించుకోవాలని ఎవరికి వారు రాజకీయ కోణంలో ప్రయత్నం చేయడం దురదృష్టకరం. వాస్తవంగా చూసినా మాదకద్రవ్యాల వ్యాపారం ఇప్పటికిప్పుడు టిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరంభం కాలేదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. కానీ రోజురోజుకు పెరిగిపోతున్నది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాల్లోకి ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు పదకొండు, పన్నెండు వందల కోట్ల టన్నుల వరకు ప్రపంచవ్యాప్తంగా సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. లక్షలాది కోట్ల వ్యాపారానికి ఎగబాకింది,ఇంకా విస్తరిస్తూనే ఉంది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అమ్మకాలు జోరందుకుంటున్నాయి. తాజాగా హైదరాబాద్ పోలీసులకు పెద్ద ముఠానే పట్టుబడింది. హైదరాబాద్ పోలీసు కమిషనర్ గురువారం విలేకరుల సమావేశం పెట్టి వివరాలు వెల్లడించారు.డార్క్‌నెట్ ద్వారా డ్రగ్స్‌సరఫరా చేస్తున్న ముఠాలోని ఇద్దరు సరఫరాదారులతోపాటు ఆరుగురు ఏజెంట్లను ముప్పై మంది వినియోగదారులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు.డార్క్‌వెబ్ ద్వారా దేశవ్యాప్తంగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని ఆర్డర్లు తీసుకొని క్రిప్టో కరెన్సీద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్నారు. పోలీసులకు చిక్కకుండా విక్కర్ మీ యాప్, హాలిషాప్ లాంటి రకరకాల పేర్లతో డ్రగ్స్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. డ్రగ్స్ వినియోగంలో విద్యార్థులే ఎక్కువగా ఉన్నారని కమీషనర్ వెల్లడించారు. కొరియర్ ద్వారా వస్తున్న కవర్లను తల్లిదండ్రులు పరిశీలించాలని ఆయన కోరారు. ఇప్పుడే కాదు గతంలో కూడా డ్రగ్స్ భారీఎత్తున కొన్ని కొరియర్ సంస్థల ద్వారా సరఫరా అవుతున్న విషయం బయటపడింది.ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా అకున్ సబర్వాల్ ఉన్నప్పుడు వెలుగు చూసింది. కొరియర్ సంస్థలు ఖచ్చితంగా స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేసి కవర్లలో డ్రగ్స్‌ఉంటే గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఆదేశాలు పాటించకపోతే వారిపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. చాలా సంస్థలు నేటికీ వాటిని పాటించే పరిస్థితుల్లో లేవు. రోజూ హైదరాబాద్ నగరానికి సరాసరి పదిలక్షల కొరియర్లు వస్తుంటాయని వాటిన్నింటిని స్కానింగ్ చేయడం ఆచరణ సాధ్యమయ్యే పనికాదనే వాదననుకొట్టివేయలేం. ఒక్క హైదరాబాద్‌కో లేక తెలంగాణాకే కాదు ప్రపంచవ్యాప్తంగా డ్రగ్స్ వ్యాపారం ఈ కొరియర్ల ద్వారా విస్తరించింది. మత్తుపదార్థాల నేరాలకు సంబంధించి ఐక్యరాజ్యసమితి కార్యాలయం (యుఎన్‌ఓడీసీ) ఇటీవల వెలువరించిన నివేదిక ప్రకారం డార్క్‌నెట్ విపణుల్లో తొంభైశాతంపైగా విక్రయాలు డ్రగ్స్‌కు సంబంధించినవే. డార్క్‌నెట్‌లో మాదకద్రవ్యాల కొనుగోళ్ల దక్షిణాసియా అంతటా విస్తరించగా భారత్‌లో అంతకుమించి ఉన్నట్లు యుఎన్‌ఓడీసీ వెల్లడించింది. ఇటీవల కాలంలో ఆకాశమార్గాన తీసుకురావడంలో కొన్ని ఇబ్బందులు ఎదురుకావడం, పెద్దఎత్తున తరలించడం సాధ్యం కాకపోవడంతో సముద్రాలు, డార్క్‌నెట్ ద్వారా మత్తు

ఒక్క మాట

పదార్థాల అక్రమరవాణా పెరిగినట్లు ఎన్‌సీఐబీ డైరెక్టర్ జనరల్ ఇటీవల వెల్లడించారు. ప్రభుత్వం నుంచి దాడులు, నిఘా పెరిగే కొద్దీ వారి నుంచి తప్పించుకునేందుకు ఈ మత్తుపదార్థాల వ్యాపారులు డార్క్‌నెట్‌ను ఆశ్రయిస్తున్నారు. అమెరికా, నెదర్లాండ్స్, పోలాండ్, ఇజ్రాయిల్, యునైటెడ్ కింగ్‌డమ్ తదితర దేశాల నుంచి డ్రగ్స్‌ను కొనుగోలు చేసి కొరియర్ సర్వీసులు, ఇండియన్ పోస్టల్ ద్వారా భారతదేశానికి రప్పిస్తున్నారు. వాటి కొనుగోలు కోసం బిట్‌కాయిన్‌లు వంటివాటిని ఉపయోగిస్తున్నారు. డార్క్‌వెబ్‌లో హెరాయిన్,ఎల్‌ఎస్‌డి వంటి సింథటిక్ డ్రగ్స్‌ను అధికంగా కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. వాటిని అంత సులభంగా గుర్తించకుండా గుళికలు,పూసలు, బిళ్లలుగా మార్చి పాలపొడి, పౌడర్ డబ్బాల ద్వారా వాటిని భారత్‌కు తరలిస్తున్నారు.ఇతర దేశాల్లో ఎలాఉన్నా మన దేశంలో డ్రగ్స్ వ్యాపారం,వినియోగం చేస్తూ పట్టుబడినప్పుడు చేసే హడావిడి, శ్రద్ధ ఆ తర్వాత కేసును పరిశీలించి పరిశోధించి పట్టిష్టమైన సాక్ష్యాలతో కోర్టుల్లో రుజువు చేసి శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు విఫలమౌతున్నారు.అందుకే పట్టుబడి నామమాత్రపు శిక్షలతో జైలుకు వెళ్లిన వారు సైతం బయటకువచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఇప్పుడే కాదు గతంలో కూడా ఎన్నోసార్లు పెద్దఎత్తునే డ్రగ్స్‌పట్టుబడింది. అప్పటిపోలీసు కమిషనర్ విలేకరుల సమావేశం పెట్టి కొందరిని అరెస్టు చేశామని, మరికొందరి ప్రముఖుల పేర్లు ఉన్నాయని, దర్యాప్తు జరుగుతుంది కనుక ఆధారాలు లభిస్తే వారిని కూడా వదిలిపెట్టబోమని ప్రకటించారు. అప్పుడు చాలామంది రాజకీయ నాయకుల పుత్రరత్నాల పేర్లు సినీప్రముఖులు, వారి సన్నిహితుల పేర్లు ప్రచారం జరిగాయి. మళ్లీ 2017లో బయటకు వచ్చిన డ్రగ్స్ వ్యాపారంలో పలువురు సినీ ప్రముఖుల పేర్లు బయట ప్రచారం జరిగింది. వారిలో కొందరు సెలబ్రెటీలు ఉండడంతో దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. కొందరిని విచారణకు పిలిపించారు. అయితే వారు డ్రగ్స్‌వ్యాపారం చేస్తున్నట్లు కానీ, వినియోగానికి పాల్పడుతున్నట్లు కానీ తేలితే వారిపై కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. కానీ ఆ కేసులు ఏమయ్యాయి?ఏమేరకు ఎవరిపై చర్యలు తీసుకున్నారు? తదితర ప్రశ్నలకు జవాబు లేదనే చెప్పొచ్చు. ఇప్పుడు ఈ రక్కసి సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నది. పాఠశాలలకు కూడా విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొత్తం మీద ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీ యువకులే. ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువుతున్న బాలబాలికలను ఒకవ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారంటే ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. వాస్తవంగా చూస్తే ఈ పరిస్థితి ఇంత తీవ్రంకావడానికి, పొగమంచులా విస్తరించడా నికి కారకులు ఎవరు? కారణాలు ఏమిటి? ముందుగా ఇందులో తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది కేంద్ర పాలకులను,ఆ తర్వాత రాష్ట్ర పాలకులనే. రెండు, మూడు దశాబ్దాలుగా ఈ రక్కసి దేశం లో విస్తరిస్తుంటే నిఘావిభాగం అధికారులు ఏం చేస్తున్నట్లు? అసలు ఈ మత్తుమందుల నివారణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం సంగతి దేవుడెరుగు, కనీసం రాష్ట్రాల్లో ఉన్న సంబంధిత శాఖల మధ్య కూడా పరస్పర సమన్వయ,సహకారాల లోపం కూడా డ్రగ్స్ వ్యాపారులకు కలిసివస్తున్నది. అందుకే ఈ రక్కసిని కట్టడి చేసేందుకు రాష్ట్రాల సమన్వయంతో కేంద్రప్రభు త్వం నడుం బిగించాలి. ముఖ్యంగా డార్క్‌నెట్‌లో ఈ మత్తు వ్యాపా రానికి అడ్డుకట్టవేసేందుకు సాంకేతిక మార్గాలను అన్వేషించాలి. వీటన్నింటికంటే మించి చట్టంలో ఉన్న లోటుపాట్లను, లొసుగులను సవరించి అవసరమైతే చట్టానికి మరింత పదునుపెట్టాలి. ఈ మత్తు వ్యాపారం చేసేవారు కానీ, వినియోగించేవారు కానీ చట్టం నుంచి తప్పించుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే విషయంలో సంబంధిత అధికారులకు శిక్షణ ఇప్పించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో మత్తుపై ఉక్కుపాదం మోపేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా జాతి భారీమూల్యం చెల్లించక తప్పదు.ఈ యజ్ఞంలో బాధ్యతంతా పాలకులపైనే వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, రాజకీయ పార్టీలు అందరూ కలిసికట్టుగా నడుంబిగించాల్సిన తరుణమిది. ●

# పంట పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలి

బి.బి.రామకృష్ణారావు

ప్రధాన మంత్రి కిసాను యోజన పథకం కింద ఆరు వేల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలలో వేయాలంటే ఇ.కె.వై.సి చేయించుకోవాలని నెలలతరబడి రైతులకు వ్యవసాయాధికారులు చెబుతున్నారు. అయినా నమోదు నత్తనడక నడుస్తోంది. ఇంతవరకు కొన్ని మండలాలో 40 శాతం, మరికొన్ని మండలాలలో 50శాతం, ఇంకొన్ని మండలాల్లో 60 శాతం నమోదు అయినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.జులై నెలాఖరుకు నమోదు కార్యక్రమం పూర్తి కావాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. అతి తక్కువ మంది రైతులు నమోదు చేసుకోవడంతో వారం, వారం గడువు పెంచుకుంటూ వస్తున్నారు. రైతు భరోసా కేంద్రాలలో పి.ఎమ్ కిసాను యోజన పథకం కింద ఇ.కె.వై.సి నమోదు చేయడం లేదు. సర్వరు పని చేయడం లేదని చెప్తున్నారు. దీంతో మీ సేవా కేంద్రాల్లో చేయించుకోమని రైతులకు అధికారులు సలహా ఇస్తున్నారు. మీ సేవా కేంద్రాలలో ఎప్పుడు సర్వరు పనిచేస్తుందో తెలియడం లేదు. మీ సేవా కేంద్రాలకు అనేక సార్లు రైతులు వెళ్లినా పనికావడం లేదు. గ్రామ, వార్డు సచివాలయాలు వచ్చిన తర్వాత మీసేవా కేంద్రాలు చాలా వరకు మూసివేశారు. కొంత మంది రైతులకు మీసేవా కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో కూడా తెలియదు. చిన్న గ్రామాలలో అయితే సాధారణంగా మీ సేవాకేంద్రాలు ఉండవు. ఒకవేళ సర్వరు పనిచేస్తే 15 రూపాయలు రశీదు ఇస్తూ 50 రూపాయల నుండి 200 రూపాయల వరకు మీసేవా కేంద్రాల వారు తీసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. సర్వర్ పని



చేయక రైతులు అష్టకష్టాలుపడుతున్నారు. ఆగస్టులో నమోదు గడువును వారం, వారం పెంచినా నమోదు చురుకుగా సాగడం లేదు. అందువల్ల ఆగస్టు నెలాఖరు వరకు వ్యవసాయ శాఖ గడువు పెంచిందని అధికారులు అంటున్నారు. అయినా సర్వరు సక్రమంగా పనిచేయనందున రైతులందరూ నమోదు చేయించుకొనే అవకాశం లేదు. దీంతో గత ఏడాది పంట నష్టపోయిన వారికి ఈ క్రాప్ నమోదు చేయించుకుంటేనే ఉచిత పంట బీమా పథకం వచ్చింది.అలాగే పి.ఎమ్ కిసాను యోజన పథకం రాదేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇ.కె.వై.సి కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎందుకు పెట్టిందో రైతులకు అర్థంకావడం లేదు. భూమి లేని వారికి కాకుండా భూమి ఉన్న నిజమైన అర్హులు లబ్ధి పొందడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు చెప్తున్నారు. రైతు భరోసా కేంద్రాలలో కూడా ఇ.కె.వై.సి చేసి అర్హులైన రైతు లందరూ లబ్ధిపొందేలా చూడాలని రైతు సంఘ నాయకులు కోరుతున్నారు. ప్రస్తుతం భరోసా కేంద్రాలలో ఈ క్రాప్ నమోదు జరుగుతోంది. ఈ కేంద్రాలలో తగినంత సిబ్బంది లేనందున అన్ని కార్యక్రమాలు చేయడానికి వారు ఒత్తిడికి గురవుతున్నారు. గత ఏడాది కరోనా వల్ల, కొత్తగా ప్రవేశ పెట్టిన ఈ క్రాప్ కార్యక్రమం రైతులందరికీ తెలియనందున పంట నష్టపోయిన చాలా మంది రైతులకు ఉచిత పంట బీమా పథకం పొందలేకపోయారు. అందువల్ల బీమా పథకం మాదిరిగా పి.ఎమ్ కిసాను యోజన పథకం కాకూడదని రైతులు ఆశిస్తున్నారు. అందువల్ల అర్హులైన రైతులు నమోదు ప్రక్రియ పూర్తి అయ్యేవరకు గడువు పొడిగించవలసి ఉంది. ●

# కడెం ప్రాజెక్టు ఆధునీకరణకు మోక్షమెప్పుడు?

రామ కిష్టయ్య సంగనభట్ల

భారీ వరదనీరు తట్టుకునేలా, వరద తాకిడి నుండి కడెం ప్రాజెక్టును కాపాడుకునేలా శాశ్వత పరిష్కారం కోసం రంగం సిద్ధం అయింది. ఇటీవల ఇంజినీర్ ఇన్ చీఫ్ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్, స్టేట్ డ్యాంసేఫ్టీ ఆఫీసర్లు ప్రాజెక్టును సందర్శించి ఆధునికీకరణకు సంబంధించి సూచనలు చేశారు. వరద వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించి పలు సిఫార్సులు చేశారు. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్(సింప్) పరిధిలోకి చేర్చి రూ. 225 కోట్లతో 36 ప్రతిపాదనలు తయారు చేశారు. ప్రతిపాదనలకు ఆమోదం లభించి నిధులు మంజూరై కార్యాచరణ ప్రణాళిక అమలైతే, కడెం ప్రాజెక్టు ఆధునీకరణకు మోక్షం లభించనుంది. ఆదిలాబాద్ జిల్లాలోని 25వేల హెక్టార్ల వ్యవసాయభూమికి నీరందించే లక్ష్యంతో అవిభక్త ఆదిలాబాద్ జిల్లా, ప్రస్తుత విభక్త నిర్మల్ జిల్లాలో గోదావరి నది ఉపనది అయిన కడెం, గోదావరి నదిలో కలిసే ప్రదేశంలో నిర్మల్ పట్టణం నుండి 40కి.మీ దూరంలో పెద్దూరు గ్రామం వద్ద కడెం ప్రాజెక్టు నిర్మించారు.1944లో నిజాం ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు తయారు చేయగా 1949 నుంచి 1952 మధ్యకాలంలో ప్రాజెక్టును నిర్మితమైంది.ఆ ప్రాంత నాయకుడు కడెం నారాయణ రెడ్డి జ్ఞాపకార్థం కడెం నారాయణ రెడ్డి ప్రాజెక్టుగా అధికారికంగా నామాంకితమైంది. ఆదిలాబాద్ జిల్లా బోర్డు సమీపంలోనిపొచ్చెర, ఇచ్చోడ వద్ద ఉన్న కుంటాల జలపాతం వరదనీరు ప్రాజెక్టులోకి చేరడంతోనే మొదలవుతోంది. కడెం ప్రాజెక్టు మొదట 5.5-టిఎంసిల సామర్థ్యంతో కొన్ని గేట్లు 2.50 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జి కెపాసిటీతో నిర్మించారు. ఇది ఎడమ, కుడి కాలువల ద్వారా అనేక మండలాలకు నీరును అందిస్తుంది. ఎడమకాలువ ద్వారా పెద్ద బెల్లాల్, చిన్న బెల్లాల్, చిట్యాల్, కొండుకూర్, కన్నాపూర్, మోరిగూడెం, పాత కొండుకూర్, ఉప్పరగూడెం, చిన్నా శిబిరం, పెర్కపల్లి, కడెం మండలాలకు చెందిన గ్రామాలకు నీరు ప్రవహిస్తుంది. కుడికాలువ ద్వారా జన్నారం, దండేపల్లి, తాళ్లపల్లి, మ్యాదార్‌పేట్, లక్సెట్టిపేట మండలాలకు చెందిన గ్రామాలకు నీరు ప్రవహిస్తుంది. 1984లో శ్రీరాంసాగర్ నార్తు కెనల్ సరస్వతీ కాలువ నుండి కడెం ప్రాజెక్టుకు లింకు చేశారు. దీంతో మొత్తం 68వేలఎకరాల ఆయకట్టుకు కడెం ప్రాజెక్టు నుండి నీరు అందుతుంది.ఈ కడెం ప్రాజెక్టు దిగువన ఐదారు కిలోమీటర్ల దూరంలో కడెం నది గోదావరిలో కలుస్తుంది. అలా ప్రస్తుతం ఈ డ్యామ్ 68వేల హెక్టార్ల వ్యవసాయానికి సాగునీటి అవసరాలను తీరుస్తుంది. 1958 ఆగస్టు 30, 31న వచ్చిన వరదకు ప్రాజెక్టు కొట్టుకుపోయింది. 5.19 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి ఉంటుందని అప్పటి అధికారులు అంచనావేశారు.తర్వాత ప్రాజెక్టు ఎత్తును 1.20 మీటర్ల పాతవి,కొత్తవి కలిపి 18గేట్ల 3.28లక్షల క్యూ



సెక్కుల డిశ్చార్జ్ కెపాసిటీతో ప్రాజెక్టును 1959నాటికి పునర్నిర్మాణం చేశారు. మళ్లీ 1995లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వరద తాకిడికి కడెం ప్రాజెక్టు రెండు గేట్లు కొట్టుకుపోయాయి. పొచ్చెర, కుంటాల, బజార్ హత్నూర్ ప్రాంతాల్లో గుట్టలపై నుండి వచ్చే వరద నీరు చేరుతుండటం, ఇసుకమేటలు వేస్తున్న కారణంగా యేటా మామూలు రుతుపవన వర్షాలకే ప్రాజెక్టు నిండుకుండగా మారుతున్నది. ప్రస్తుతం కడెం ప్రాజెక్టు గరిష్ట ఎత్తు 700అడుగులు. కాగా ఇటీవల కురిసినభారీ వర్షాలకు పై నుండి వరద నీరుచేరింది. గతంలో గరిష్టంగా 2.90లక్షల క్యూసెక్కుల వరద రాగా,ఈసారి ఒకేసారి ఐదు లక్షల క్యూసెక్కులపైన వచ్చిన కారణంగా అధికమైన నీరు గేట్లపై నుండి పారిన నేపథ్యంలో అధికారులు చేతులెత్తక తప్పని పరిస్థితి ఏర్పడింది. ప్రాజెక్టు ఎడమ కాలువకు గండి పడటంతో భారీగా వరద నీరు బయటకు వెళ్లిపోయి, ఊపిరిపీల్చుకునేలా చేసింది. అయితే గేట్లలో చెట్లు,కొమ్మలు, చెత్తాచెదారం ఇరుక్కుపోయి మూసివేయలేని స్థితి తయారైంది. మొత్తం ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 7.6 టిఎంసిలు కాగా, మొత్తంగేట్లు కిందికి దిగని కారణంగా 40 టిఎంసిలకు పైగా వరదనీరు గోదావరి పాలైంది. ప్రాజెక్టు రెండో గేటు, మూడో గేటుకు సంబంధించి కౌంటర్వేటర్లు వరద ఉధృతికి పూర్తిగా దెబ్బతిన్నాయి. వరదనీటిలో మునిగి 9జర్మనీ గేట్లకు నష్టం కలిగింది.ఏడు స్వదేశీ గేట్లు చెడిపోయాయి.దాదాపు రూ.7 కోట్ల మేర నష్టం వాటిల్లింది. రిజర్వాయర్లో ప్రస్తుతం నీటి నిల్వ అసాధ్యమైంది.అయితే జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ప్రాజెక్టు గేట్ల పరిస్థితిని పరిశీలించిన ప్రత్యేక నిపుణుల బృందం తక్షణం చర్యలు చేపట్టింది.ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ నిధులతో యుద్ధ ప్రాతిపదికన 15 మందితో కూడిన టెక్నికల్ బృందం మరమ్మతులు చేపట్టి, గేట్లను మూసేసి తక్షణ చర్యలు తీసుకున్నారు. మళ్లీ వరదలొస్తే ప్రమాదం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ నిపుణులు పలు ప్రతిపాదనలు చేశారు. వరద వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించి పలు సిఫార్సులు చేశారు. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ (సింప్) పరిధిలోకి చేర్చి రూ. 225 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు.కొత్తగా ఐదు వరద గేట్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. 9 జర్మనీ గేట్లు ప్రతిసారీ ఇబ్బందులకు గురి చేస్తుండడంతో తొలగించి ఇండియన్ గేట్లు ఏర్పాటు చేయాలని, కొత్తగా మరో ఐదు గేట్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీంతో మొత్తం 23 గేట్ల ద్వారా వరదనీటిని వేగంగా దిగువకు వదిలే అవకాశం కలుగనుంది. సెంట్రల్ వాటర్ కమిషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న సపోర్ట్‌ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ కింద కడెం ప్రాజెక్టును ఎంపిక చేశారు. ఈ స్కీము ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్థికసహకారం లభించనుంది.ప్రతిపాదనలకు ఆమోదంలభిస్తే రూ.225కోట్లు మంజూరవుతాయి. ప్రధాన కాలువ పూర్తి స్థాయిలో మరమ్మతు చేయడంవల్ల వరదనీరు వేగంగాకిందికివెళ్తుంది.దీంతోపాటు డిస్ట్రిబ్యూటరీలు, కాలువల లైనిర్ పనులు కూడా చేపట్టనున్నారు. ●

# 800 విమానాలు రద్దు ప్రయాణికులు గగ్గోలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** జర్మనీ విమానయాన సంస్థ లుఫ్తాన్సాకు పైలట్ల మెరుపు సమ్మె సెగ తగిలింది. లుఫ్తాన్సా పైలటర్ల యూనియన్ సమ్మెకు పిలుపునివ్వడంతో దాదాపు అన్ని ప్రయాణికుల కార్గో విమానాలను రద్దు చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది. దీంతో టిక్కెట్లు బుక్ చేసుకున్న వారు ప్రపంచవ్యాప్తంగా ఇబ్బందుల్లో పడిపోయారు. దాదాపు 800 విమానాలు రద్దు కానున్నాయని లుఫ్తాన్సా వెల్లడించింది. వేసవి సెలవుల ముగింపు తర్వాత తిరిగొచ్చే అనేక మంది ప్రయాణికులపై ప్రభావం చూపుతోంది. అయితే తన బడ్జెట్ క్యారియర్ యూరోవింగ్స్ ప్రభావితం కాదని లుఫ్తాన్సా పేర్కొంది. పైలట్ల సమ్మె ప్రభావాలను తగ్గించడానికి సాధ్యమైనదంతా చేస్తున్నట్లు ఎయిర్‌లైన్ ప్రకటించినా ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. ముఖ్యంగా న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం



టెర్మినల్ 3 డిపార్చర్ గేట్ 1 వద్ద దాదాపు 150 మంది ప్రయాణీకులు ఆందోళనకు దిగారు. ఫ్రాంక్‌ఫర్ట్, మ్యూనిచ్ నుంచి రెండు లుఫ్తాన్సా విమానాలు ఢిల్లీలో ల్యాండ్ కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాణికుల బంధువులు ఆందోళనలో పడిపోయారు. డబ్బు వాపసు ఇవ్వండి లేదా తమ వారికి ప్రత్యామ్నాయ విమాన ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. ఇతర విమానయాన సంస్థల ద్వారా ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులు చెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది. కాగా వేతనాల పెంపును కోరుతూ లుఫ్తాన్సా ఆకస్మాత్తుగా భారీ సమ్మెకు దిగారు. తమ డిమాండ్లను యాజమాన్యం తిరస్కరించిన కారణంగా సమ్మె తప్పలేదని పైలట్ల సంఘం వెల్లడించింది. అయితే కంపెనీ ఇప్పటికే ఉద్యోగుల జీతాలను 900 యూరోలు ఒక్కసారిగా పెంచింది. సీనియర్ పైలట్‌లకు 5శాతం, కొత్తవారికి 18శాతం పెంపును ప్రకటించింది. కానీ 2023లో అధిక ద్రవ్యోల్బణం అంచనాల నేపథ్యంలో ఈ సంవత్సరం 5.5శాతం పెంచాలని పైలట్లు యూనియన్ డిమాండ్ చేస్తోంది.

# ఖాదీ నిబంధనలకు విరుద్ధంగా గవర్నర్ కుమార్తెకు కాంట్రాక్టు



## ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌పై ఆమ్ ఆద్మీ ధ్వజం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా కెవిఐసి ఛైర్మన్‌గా తన పదవిని అధికారాన్ని, హోదాను దుర్వినియోగంచేసారని ఆమ్ ఆద్మీపార్టీ ఆరోపించింది. ముంబయిలోని ఒక ఖాదీ లాంజ్ ఇంటీరియర్ డిజైనింగ్ కాంట్రాక్టు తన కుమార్తెకు కేటాయించారని సక్సేనా కెవిఐసి ఛైర్మన్‌గా ఉన్న సమయంలోనే ఈ కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని ప్రధాని నరేంద్రమోడీ వెంటనే సక్సేననాను గవర్నర్‌పదవినుంచి తొలగించాలని డిమాండ్‌చేసారు. ఆప్ జాతీయ ప్రతినిధి రాజ్యసభ ఎంపి సంజయ్‌సింగ్ కూడా వెంటనే న్యాయపరమైన విచారణజరిపించాలని, తన కుమార్తె శివాంగి సక్సేనాకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు.లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా కెవిఐసి ఛైర్మన్‌గా ఉన్న కాలంలో తన హోదాను దుర్వినియోగంచేసి ఈ కాంట్రాక్టు తనకుమార్తెకే ఇచ్చారన్నారు. ఈ కేటాయింపు ద్వారా కవిఐసి చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించారని సింగ్ ఆరోపించారు. ప్రధాని ఇపుడు వెంటనే ఆయన్ను తొలగించి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్‌చేసారు. అంతే కాకుండా ఆప్ పార్టీ నేతలు సీనియర్ న్యాయ వాదులతో సంప్రదింపులు కూడా జరుపుతున్నారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తన నిబందనల ఉల్లంఘన నుంచి తప్పించుకోలేరని, సత్వరమే మేం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కాంట్రాక్టు కేటాయింపులో నిబంధనలు పాటించాలేదని సింగ్ ఆరోపించారు. కెవిఐసి ఛైర్మన్ తన బంధువుకు ఎలా కాంట్రాక్టు ఇస్తారని ఆరోపించారు. ఎలాంటి టెండర్లు లేకుండా కాంట్రాక్టును తన కుమార్తెకు ఎలా కేటాయిస్తారని కెవిఐసి చీఫ్ అయినా నిబంధనలు పాటించాల్సిందేనని పట్టుబట్టారు. అయితే సింగ్ ఆరోపణలపై రాజ్‌నివాస్ స్పందిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ కుమార్తె ఈ కాంట్రాక్టును ఉచితంగాచేసి ఇచ్చారని, ఎవ్వరూ ముందుకు రాకపోవడంవల్ల కూడా కెవిఐసికి లక్షల రూపాయలు ఆదాచేసారని వివరణ ఇచ్చింది. అయితే దీనిపైనా సంజయ్‌సింగ్ స్పందిస్తూ కెవిఐసి నిబంధనల ప్రకారం పదవిలో ఉన్న వారి బంధువులు, కుటుంబీకులకు కాంట్రాక్టులు, ఎలాంటిపనులు ఇవ్వకూడదని గుర్తుచేసారు. ముంబయి లాంజ్ ఇంటీరియర్ డిజైనింగ్ చేయించడంతోపాటు ప్రారంభోత్సవ ఫలకంపై ఆమెపేరును కూడా వేసారని, దీనివల్ల ఆమె వృత్తిరీత్యా మరింత ప్రచారంపొందారని ఆప్ ఆరోపించింది.

# వంటింట్లో తవ్వితే బయటపడిన బంగారునాణేలు

**నార్త్ యార్క్‌షైర్, సెప్టెంబరు 2:** ప్రాచీనకాలంలో రాజులు, జమీందారులు భద్రపరిచిన నిధినిక్షేపాలు ఇప్పటికీ అక్కడక్కడా బయటపడుతున్నాయి. బ్రిటన్‌లో ఓ జంటకు చెందిన ఇంట్లోకూడా ఇలాంటి నిధులే బయటపడ్డాయి. వంటగదిలో తవ్విచూస్తే ఏకంగా 264 బంగారునాణేలు కనిపించాయి. వాటి విలువ ఇప్పటిక మార్కెట్‌ధరల ప్రకారం 2.3 కోట్లు ఉంటుందని అంచనా. ఈ నాణేలు 400 ఏళ్లనాటివని భావిస్తున్నారు. నార్త్‌యార్క్‌షైర్‌కు చెందిన ఈజంట త్వరలోనే తమ ఇంట్లో దొరికిన నాణేలను విక్రయించనుంది. అందుకోసం వారు ఓ వేలం సంస్థను కూడా సంప్రదించారు. ఆ దంపతులు తమ పేర్లను వెల్లడించేందుకు నిరాకరించారు. ఇదే ఇంటిలో తాము గత పదేళ్లుగా ఉంటున్నట్లు చెప్పారు. ఎల్లర్బీ గ్రామంలో ఈజంటకు ఓ ఇల్లు ఉంది. ఇదిచాలా పాత ఇల్లుకావడంతో వారు ఆధునీకరణపనులుచేపట్టారు. ఈ క్రమంలో కిచెన్‌లో ఫ్లోర్ బోర్డు తొలగించగా ఓ లోహపుక్యాన్‌లోభద్రంగా ఉన్న బంగారునాణేలు బయటపడ్డాయి. కిచెన్‌లో తవ్వుతున్న సమయంలో గట్టిగా తగలడంతో ఏదైనా విద్యుత్‌వైర్లపైపు అయి ఉంటుందని దంపతులు భావించారు. మరికొంత తవ్వగా ఒక లోహపు క్యాన్ కనిపించింది దాంట్లో బంగారునాణెలు ఉండటంతో ఆ జంట ఆనందానికి హద్దులేకుండా ఉంది. ఆనాణేలపై 1610:1727 నాటిముద్రలున్నాయి. ఇవి ఒకటో జేమ్స్, ఒకటో చార్లెస్‌రాజుల కాలంనాటివని అంచనావేసారు. అప్పట్లో ఎవరైనా వాణిజ్యప్రముఖుడి కుటుంబానికిచెందినవయి ఉంటాయని స్థానిక మీడియా వెల్లడించింది.





## మయన్మార్‌లో మరో సంచలనం

### సూకీకి జైలు శిక్ష ఖరారు

**మయన్మార్, సెప్టెంబరు 2:** ఇండియాతో సరహద్దు పంచుకునే మయన్మార్ దేశంలో మరో సంచలనం చోటు చేసుకుంది. కొన్నేళ్లుగా అంతర్గత కలహాలతో అట్టుడుకుతూ ప్రస్తుతం సైనిక పాలనలో ఉన్న మయన్మార్‌లో మాజీ నాయకురాలు, హక్కుల కార్యకర్త, నోబెల్ శాంతి పురస్కార గ్రహీత ఆంగ్ సాన్ సూకీకి ఎన్నికల్లో ఫ్రాడ్‌కేసులో మూడేళ్ల జైలు శిక్షను విధిస్తూ శుక్రవారం మయన్మార్ కోర్టు తీర్పు వెలువరించింది. అయితే ఇప్పటికే పలు కేసుల్లో ఆమెకు 17యేళ్ల జైలు శిక్ష ఖరారు కాగా, శుక్రవారం విధించిన శిక్ష దానికి అదనం. సూకీ వయసు ప్రస్తుతం 76 సంవత్సరాలు. నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ పార్టీ ఛైర్ పర్సన్‌గా ఉన్న ప్రజానేత ఆంగ్ సాన్ సూకీ, 1989 నుంచి 2010 మధ్య 15యేళ్లపాటు హౌస్ అరెస్ట్‌లో ఉన్న విషయం విదితమే. ఆమె మయన్మార్‌లో సైనిక పాలన నిర్మూలన కోసం పోరాటం చేసింది. స్వేచ్ఛం, ప్రజాస్వామ్యం కోసం సుదీర్ఘపోరాటం జరిపిన ఆంగ్ సాన్ సూకీకి 1991లో నోబెల్ శాంతి బహుమతి లభించింది. సైనిక పాలనకు వ్యతిరేకంగా సుదీర్ఘ హక్కుల ఉద్యమం జరిపిన సూకీ ప్రజల మద్దతుతో 2016లో మయన్మార్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తెలిసిందే. 2020 నవంబర్‌లో మయన్మార్‌లో జరిగిన జనరల్ ఎలక్షన్‌లో సూకీ నేతృత్వంలోని నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ పార్టీ విజయం సాధించింది. అయితే 2021, ఫిబ్రవరి 1న సూకీ పార్టీ నుంచి అధికారాన్ని మిలిటరీ లాగేసుకుంది. ఎన్నికల సమయంలో హెచ్చుస్థాయిలో ఫ్రాడ్ జరిగినట్లు సూకీపై ఆరోపణలు వచ్చాయి. దీంతో సూకీతో పాటు ఆమెతో పనిచేసిన మాజీ సీనియర్ సభ్యుల్ని కూడా ఈ కేసులో మిలిటరీ అరెస్టు చేసింది. కాగా 2013లో మయన్మార్‌లో ఎన్నికలు నిర్వహిస్తామ స్పష్టమవుతోంది.

# ప్రపంచదేశాల్లో ఉధృతమవుతున్న మహమ్మారి వైరస్

***60.89 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు- 64.99 లక్షలకు చేరుకున్న మృతులు***

**జెనీవా, సెప్టెంబరు 2:** ప్రపంచదేశాల్లో కరోనా మహమ్మారి రోజురోజుకూ పెరుగుతూ పోతోంది. రోజురోజుకూ లక్షల్లోనే కేసులు నమోదవుతున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 78,127 మందికి కరోనాసోకి 834 మంది చనిపోతున్నారు. శుక్రవారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 60.89 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.99 లక్షలమంది చనిపోయారు. మరో 42,763 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.53కోట్లకుపైగా నమోదుకాగా 1.72 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.19 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.03 లక్షలమంది చనిపోయారు. మరో 9151 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 21.58 కోట్లవరకూ ఉంటే మరో 42.79 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.45 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.25 లక్షలమంది చనిపోయారు. మరో 9333 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 10.82 కోట్లకుపైగా నమోదుకాగా మరో 47.69 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.41 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.67 లక్షలమంది చనిపోయారు. మరో 12,609 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 68.42 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.37 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.25 లక్షలమంది చనిపోయారు. మరో 10,518 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.79 లక్షలమంది ఇప్పటికీ ఆందోళనగానే ఉన్నారు.

# బ్రిటన్ ప్రధానిగా లిజ్‌ట్రస్‌కే ఎక్కువ ఛాన్స్

**లండన్,సెప్టెంబరు 2:** బ్రిటన్ కొత్తప్రధానమంత్రిగా ఇప్పటివరకూ పనిచేసిన విదేశాంగమంత్రి లిజ్‌ట్రస్‌కు అత్యధిక ఆదరణ లభిస్తోంది. తదుపరి ప్రధానిగా లిజ్‌ట్రస్ విజయం ఖాయం అని అధికార కన్సర్వేటివ్‌పార్టీ సభ్యులు పేర్కొంటున్నారు. వేసవి మొత్తం ప్రచారం జరిగిన ఈ ప్రధాని పదవి ఎన్నిక అత్యంత ఉత్కంఠ భరితంగా కొనసాగుతోంది. విదేశాంగ మంత్రి లిజ్‌ట్రస్‌పై అప్పటి ఆర్థిక మంత్రి రిషి సునక్ గట్టిపోటీతో కొనసాగారు. ప్రధాన మంత్రిగా కొనసాగుతున్న బోరిస్ జాన్సన్ తన రాజీనామాను ఎలిజబెత్‌రాణికి అందచేసినప్పటి నుంచి ఈ ఇద్దరిమధ్యనే ఎక్కువ పోటీ కొనసాగింది. రెండులక్షలమంది టోరీ సభ్యులు వేసిన ఓటింగ్‌లో అత్యధికంగా లిజ్‌ట్రస్‌కే చెందాయి. పోస్టల్, ఆన్‌లైన్ ఓటింగ్‌విధానం మాజీ విదేశాంగమంత్రికి ఎంతో లాభించింది. స్కాటిష్ హైలాండ్స్‌లోని ఎలిజబెత్‌రాణిని కలుసుకున్న తర్వాత కూడా వారి ఎన్నికపై పోటీ కొంతమేర కొనసాగుతుందని అంచనా. దేశంలో పౌరులజీవన వ్యయం భారీగాపెరిగింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడి అనంతరం ఈ వ్యయభారం మరింతపెరిగింది. పోటీలో ఉన్న లిజ్‌ట్రస్ పన్నుల్లో కోత పెడతామని చెపుతున్నా నిరుపేదలకు ఎంతమాత్రం లాభించదని చెపుతున్నారు. దేశంలో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న ఇంధన ధరల భారంపై దృష్టిపెడతామని లిజ్‌ట్రస్ హామీ ఇస్తున్నారు. టోరీ ఎంపిలు బ్రెగ్జిట్ హీరో జాన్సన్ కుంభకోణంలో ఇరుక్కున్న తర్వాత ఆర్థిక మంత్రి సునక్‌కే ఎక్కువ ప్రాధాన్యంఇచ్చారు. 2025 జనవరిలో సాధారణ ఎన్నికలు జరిగేంతవరకూ బ్రిటన్‌పార్లమెంటును సునక్ నడిపించగలరన్న విశ్వాసం వ్యక్తంచేసారు. సంక్షోభం సమయంలో అధికారపార్టీ ఇపుడుప్రధానిపదవిపై కొట్టుకుంటున్నారని విపక్షం లేబర్‌పార్టీ ఆరోపణలు గుప్పిస్తోంది. అభిప్రాయ సేకరణలో టోరీపార్టీకంటే లేబర్‌పార్టీకి రెండంకెల జోరు కనిపించింది.



## పంజాబ్‌లో అందరి ముందు ఎమ్మెల్యేను కొట్టిన భర్త

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

**చండీగఢ్, సెప్టెంబరు 2:** దేశంలో మహిళలపై నేరాలు పెరుగుతున్నాయని నివేదికలు చెబుతూనే ఉన్నాయి. తాజాగా పంజాబ్‌లో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేకే అలాంటి అనుభవం ఎదురైంది. అందరూ చూస్తుండగానే ఆప్ ఎమ్మెల్యే బల్జిందర్ కౌర్‌పై ఆమె భర్త చేయి చేసుకున్నారు. పంజాబ్‌లోని తన నివాసంలో రెండు నెలల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పంజాబ్‌లోని తాల్వండి సాబో నియోజకవర్గ ఎమ్మెల్యే బల్జిందర్‌కౌర్ ఆమె భర్త సుఖ్‌రాజ్‌సింగ్ మధ్య ఏదో కారణంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఆవేశానికి లోనైన సుఖ్‌రాజ్ అందరూ చూస్తుండగానే బల్జిందర్‌పై చేయిచేసుకున్నారు. దీంతో పక్కనున్నవారు వెంటనే అడ్డుకుని ఆయనను అక్కడి నుండి లోపలికి తీసుకెళ్లారు. జులై 10న ఈ ఘటన చోటుచేసుకోగా ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. పంజాబ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బ్రిందర్ ఈ వీడియో ట్విటర్‌లో పోస్ట్ చేస్తూ విచారం వ్యక్తం చేశారు. ఆమెపై చేయి చేసుకోవడం దిగ్భ్రాంతికరమని, ఇకనైనా పురుషుల ఆలోచనాధోరణి మారాలని ఆకాంక్షించారు.



ఈ ఘటనపై పంజాబ్ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజా సమస్యలను లేవనెత్తే మహిళలు ఇంట్లోనే వేధింపులు ఎదుర్కోవడం దారుణమని పేర్కొంది. ఈ ఘటనను సుమోటోగా పరిగణిస్తూ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. అయితే దీనిపై బల్జిందర్‌కౌర్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పోలీసులకు కూడా ఆమె నుంచి ఎలాంటి ఫిర్యాదు రాలేదని సమాచారం. పంజాబ్‌లోని మఝా ప్రాంతంలో ఆప్ యూత్ విభాగ కన్వీనర్ అయిన సుఖ్‌రాజ్‌తో బల్జిందర్ కౌర్‌కు 2019 ఫిబ్రవరిలో వివాహమైంది. పాటియాలాలోని పంజాబ్ యూనివర్సిటీ నుంచి ఎంఫిల్ పూర్తి చేసిన కౌర్ రాజకీయాల్లోకి రాకముందు ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. తాల్వండి సాబో నుంచి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.

## కెజిఎఫ్ స్ఫూర్తితో సీరియల్ హత్యలు

**భోపాల్, సెప్టెంబరు 2:** కెజిఎఫ్ సినిమాను స్ఫూర్తిగా తీసుకుని తాను కూడా అంతగా ప్రచారం పొందాలని నిద్రిస్తున్న సెక్యూరిటీ గార్డులనే లక్ష్యంగాచేసుకుని వారిని హతమారుస్తూ వస్తున్నాడు ఒక నూగుమీసాల యువకుడు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఈ తరహాలో నిద్రిస్తున్న సెక్యూరిటీ గార్డులు నలుగురిని హతమార్చాడు. అయితే నిందితుడు ఎక్కడో ఒక తప్పుచేసి దొరికిపోతాడన్న చందంగా హంతకుడు తాను హత్యచేసిన ఒక సెక్యూరిటీ గార్డునుంచి తస్కరించిన ఫోన్ ఆతడిని పట్టిచ్చింది. వరుసగా సాగర్‌లో మూడు హత్యలు, భోపాల్‌లో ఒక సెక్యూరిటీ గార్డును హత్యచేసిన ఈ యువకుడిని ఎట్టకేలకు పోలీసులు ఛేదించి పట్టుకున్నారు. సెల్‌ఫోన్ లొకేషన్ సిగ్నల్ ఆధారంగా ఈతడిని పట్టుకోగలిగారు. పైగా ఇంటరాగేషన్‌లో ఆతడి టార్గెట్‌కూడా తర్వాత పోలీసులేనని చెప్పి మరీ షాకిచ్చాడు. 19 ఏళ్ల శివప్రసాద్ అనే ఈ యువకుడు ఎవ్వరికీ అనుమానం రాకుండా షార్ట్స్ టీషర్టులుధరించి ఎలాంటి ఆయుధాలు లేకుండా వచ్చి అక్కడికక్కడే చంపేస్తున్నాడు. స్టోన్‌మాన్ సీరియల్ కిల్లర్‌గా పేరుతెచ్చుకోవాలనుకుంటున్న శివప్రసాద్ హత్యలుచేసిన తీరు అందరికీ ఆశ్చర్యం కలిగించింది. మే నెలలోనే ఒక వంతెన నిర్మాణస్థలంలో వాచ్‌మాన్ హత్యకు గురయ్యాడు. గురువారం రాత్రి సోనువర్మ అనే 23 ఏళ్ల సెక్యూరిటీ గార్డును మార్బుల్‌రాడ్‌తో బాది చంపేసాడు. పైగా తలముఖం బండరాళ్లతో ఛిద్రంచేయడం ఆతని పైశాచిక ప్రవృత్తి. సాగర్‌నుంచి శివప్రసాద్ ఇలా సెక్యూరిటీ గార్డులనే హత్యలుచేయడం ప్రవృత్తిగా పెట్టుకున్నాడు. ఒక ఫ్యాక్టరీ గార్డు కళ్యాన్‌లోధిని సుత్తితో కొట్టి హత్యచేసాడు. ఆ తర్వాత 60 ఏళ్ల శంభునారాయణ్‌దూబేను ఒక కళాశాలలో డ్యూటీలో ఉండగానే చంపివేసాడు. ఆతడిని ఒక బండరాయితో మోది చంపాడు. ఆ తర్వాతరోజు ఒక ఇంటి వాచ్‌మాన్ మంగల్ అహిర్వార్‌ను ఇదే రీతిలో కొట్టిచంపాడు. పైగా ఎవ్వరికీ అనుమానం రాకుండా హత్యలుచేసిన తర్వాత తాపీగా కొంతదూరం వెళ్లి ఆపై పరుగులు తీసుకుంటూ వెళ్లిపోతుండటం కూడా సిసిటివిల్లో రికార్డయింది.


## అన్నాడిఎంకె పన్నీర్ సెల్వంకు భారీ షాక్

**ముంబై, సెప్టెంబరు 2:** మద్రాస్ హైకోర్టులో అన్నా డిఎంకే తాత్కాలిక జనరల్ సెక్రటరీ పళనిస్వామికి ఊరట లభించింది. మరోవైపు ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, అన్నా డిఎంకే నేత పన్నీర్‌సెల్వంకు మద్రాసు హైకోర్టు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అన్నా డిఎంకే తాత్కాలిక జనరల్ సెక్రటరీగా పళనిస్వామి కొనసాగవచ్చని ఇద్దరు సభ్యుల ధర్మాసనం తీర్పునిచ్చింది. సింగిల్‌బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను మద్రాస్ హైకోర్టు కొట్టేసింది. కోర్టు తీర్పు అనుకూలంగా రావడంతో పళనిస్వామి వర్గీయులు సంబురాలు చేసుకుంటున్నారు. అన్నా డిఎంకె తాత్కాలిక జనరల్ సెక్రటరీగా పళనిస్వామి ఎన్నికను సవాల్ చేస్తూ పన్నీర్ సెల్వం గతంలో హైకోర్టును ఆశ్రయించారు. సింగిల్‌బెంచ్ తీర్పు పన్నీర్‌సెల్వంకు అనుకూలంగా వచ్చింది. దీనిని సవాల్ చేస్తూ పళనిస్వామి ద్విసభ్య ధర్మాసనాన్ని ఆశ్రయించారు. జస్టిస్ ఎం దురైస్వామి, సుందర్ మోహన్‌లతో కూడిన డివిజన్ బెంచ్, పళనిస్వామి అప్పీల్‌ను అనుమతిస్తూ, ఆగస్టు 17న జస్టిస్ జి జయచంద్రన్‌తో కూడిన సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను పక్కన పెట్టింది. ఈ క్రమంలో జూన్ 23న జరిగిన సమావేశం చట్టవిరుద్ధమని పేర్కొంటూ యధాతథ స్థితిని కొనసాగించాలని ఇరువర్గాలను ఆదేశించింది.



# సర్వైకల్ క్యాన్సర్‌కు దేశీయ టీకా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ఎదుర్కొనే తొలి దేశీయ టీకా త్వరలోనే అందుబాటులోకి రానుంది. సామాన్యులకు అందుబాటులోనే టీకా ధర ఉండనున్నట్లు తయారీ సంస్థ వెల్లడించింది. మార్కెట్‌లో దీని ధర రూ.200 నుంచి 400 మధ్య ఉండవచ్చని సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సిఇఒ అదర్ పూనావాలా వెల్లడించారు. అయితే కేంద్ర ప్రభుత్వంతో చర్చించిన తర్వాత తుది ధర నిర్ణయిస్తామన్నారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ఎదుర్కొనేందుకు ప్రస్తుతం రెండు, మూడు విదేశీ టీకాలు భారత్ మార్కెట్లో ఉన్నప్పటికీ తొలి దేశీయ టీకా మాత్రం ఇదే. ఈ యేడాది చివరిలోగా అందుబాటులోకి రానుంది. సర్వైకల్ క్యాన్సర్‌ను ఎదుర్కొనే క్యూహెచ్‌పివి టీకాను డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ భాగస్వామ్యంతో సీరం ఇన్‌స్టిట్యూట్‌దేశీయంగా అభివృద్ధి చేసింది. ఇప్పటికే ఈ టీకా ప్రయోగాలు పూర్తికాగా భారత ఔషధ నియంత్రణ సంస్థ కూడా ఈ టీకా మార్కెట్‌కు జులైలోనే ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించిన శాస్త్రీయ ప్రక్రియను పూర్తిచేసుకుని త్వరలో మార్కెట్‌లోకి వచ్చేందుకు సిద్ధమైంది. తాజాగా ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో కేంద్ర శాస్త్ర, సాంకేతికశాఖ మంత్రి జితేంద్రసింగ్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా సీరం చీఫ్‌అదర్ పూనావాలా మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్‌కు ప్రస్తుతం వినియోగిస్తున్న టీకాలతో పోలిస్తే దీని ధర చాలా తక్కువ అన్నారు. సుమారు రూ.200 నుంచి రూ.400 మధ్య ఉంటుందన్న ఆయన ప్రభుత్వంతో చర్చించిన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. యేడాది చివర్లో అందుబాటులోకి వస్తోందని 20 కోట్ల డోసులను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళిక వేస్తున్నట్లు చెప్పారు. తొలుత దేశంలోనే ఈ వ్యాక్సిన్ అందిస్తామని దేశీయ అవసరాలు తీరిన తర్వాతే విదేశాలకు ఎగుమతి చేసే అంశాన్ని పరిశీలిస్తామని వెల్లడించారు. ఇదిలాఉంటే, దేశంలో అత్యధికంగా వెలుగు చూస్తోన్న క్యాన్సర్‌లలో సర్వైకల్ క్యాన్సర్ రెండో స్థానంలో ఉంది. హ్యూమన్ పాపిలోమా వైరస్ వల్ల వచ్చే ఈ క్యాన్సర్ 15 నుంచి 44 యేళ్ల మహిళల్లో అధికంగా కనిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతిఏటా దాదాపు 6 లక్షల కేసులు నమోదవుతుండగా అందులో 3 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. భారత్‌లో ఈ క్యాన్సర్ ప్రాబల్యం అధికంగా ఉంది. ప్రస్తుతం దీనికి రెండు, మూడు విదేశీ టీకాలు అందుబాటులో ఉండగా వాటి ధర దాదాపు రూ.4 వేల వరకు ఉంది. దేశీయంగా తయారుచేసిన టీకాను కేవలం రూ.200 నుంచి రూ.400ల్లోపే ఉండడం ఊరట కలిగించే విషయం.



## ఒక్కరోజులో కరోనా కేసులు 6,168 మృతులు 21 మంది

**దేశంలో మొత్తం కరోనా బాధితులు4,44,39,930**

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు2: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6,168కసులు నమోదయ్యాయి. 21మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,39,930కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38, 55,365 మంది కోలుకున్నారు.

## జాతీయ భాషగా సంస్కృతం - పిల్ తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** జాతీయ భాషగా సంస్కృతాన్ని ప్రకటించాలంటూ దాఖలైన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. జస్టిస్ ఎంఆర్ షా నేతృత్వంలోని ధర్మాసనం ఇది పార్లమెంటు పరిధిలోని అంశమని, రాజ్యాంగం, విధానపరమైన మార్పులు దీనికి అవసరమని తేల్చిచెప్పింది. ఇందులో సుప్రీంకోర్టు ఏమీ చేయలేదని తెలిపింది. ప్రస్తుతం భారత్‌లో జాతీయ భాషగా హిందీ ఉంది. అయితే మిగతా భాషల్ని కూడా జాతీయ భాషలుగా ప్రకటించాలనే డిమాండ్లు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఇదే క్రమంలో సంస్కృతాన్ని జాతీయ భాషగా గుర్తించాలనే డిమాండ్లు కూడా వినిపిస్తుంటాయి. ఇదే క్రమంలో సంస్కృతాన్ని జాతీయ భాషగా గుర్తించాలనే డిమాండ్లు కూడా వినిపిస్తుంటాయి. ఇదే డిమాండ్‌తో సుప్రీంకోర్టులో పిల్ దాఖలైంది. అయితే దీన్ని విచారించిన సుప్రీంకోర్టు ప్రచారం కోసం దాఖలయ్యే ఇలాంటి పిటిషన్‌పై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. మీరు సంస్కృతంలో మీ ప్రార్థనను రూపొందించారని, ప్రచారం కోసం మేం ఎందుకు నోటీసు జారీచేయాలి లేదా ప్రకటించాలని సుప్రీంకోర్టు పిటిషనర్‌ను ప్రశ్నించింది.

# నాలుగురోజుల పోలీసు కస్టడీకి మురుగా మఠాధిపతి

## స్వామీజిపై లైంగిక వేధింపుల ఆరోపణలు

**బెంగళూరు, సెప్టెంబరు 2:** లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న కర్ణాటక స్వామి శివమూర్తి మురుఘా షరణారును పోలీసులు శుక్రవారం కోర్టులో హాజరుపరచగా స్వామికి నాలుగురోజులపాటు పోలీస్ కస్టడీకి ఆదేశించారు. లింగాయత్ మఠాల్లో అత్యంత ప్రముఖమైన ఈ మఠాధిపతి తమపై లైంగిక దాడి జరిపాడని ఇద్దరు మైనర్ బాలికలు ఆరోపించారు. ఆరురోజులక్రితమే ఇందుకు సంబంధించిన కేసును నమోదుచేసారు. స్థానిక కోర్టులో హాజరుపరచగా సామీజీని తమ కస్టడీకి అప్పగించాలని పోలీసులు అభ్యర్థించడంతో నాలుగురోజుల కస్టడీకి ఆదేశించారు. వీల్‌చెయిర్‌లో ఆయన్ను కోర్టుకు తీసుకువెళ్లారు. బెంగళూరుకు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిత్రదుర్గ ఆసుపత్రిలోని ఐసియునుంచి ఆయన్ను వీల్‌ఛైర్‌లో తీసుకెళ్లినట్లు తేలింది. స్వామీజిని జైలునుంచి ఆసుపత్రికి తరలించిన సమాచారం తమకు చెప్పకపోవడంపై కోర్టు పోలీసులను మందలించింది. కస్టడీలోకూడా స్వామీజీకి వైద్య వసతులు ఏర్పాటుచేయాలని ఆదేశించింది. ఆయన ఆరోగ్యస్థితి విషమిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలనికూడా కోర్టు ఆదేశించింది. మరో నిందితుడు రష్మిని కూడా అరెస్టుచేసిన పోలీసులు మరో ముగ్గురుకోసం పోలీసులు గాలింపు జరుపుతున్నారు. మురుగమఠాన్ని శివమూర్తి మురుఘశరణారు పర్యవేక్షణలో ఉంచారు. లింగాయత్ మఠాల్లో అత్యంత ప్రముఖమైన మఠ:గా గుర్తింపుపొందింది. స్వామీజీపై పోక్సో చట్టం కింద, ఎస్‌సిఎస్టీ అత్యాచారనిరోధక చట్టం కింద కేసులునమోదుచేసారు. ముందురోజు రాత్రి 10.15 గంటలకు స్వామీజీ అరెస్టుసందర్భంగా పెద్ద ఎత్తున పురజనులు ఆందోళనకు దిగారు. చిత్రదుర్గ, మైసూరు జిల్లాల్లో భారీ నిరసనలు వెల్లువెత్తాయి. స్వామీజిని అరెస్టుచేసేందుకు మఠం ప్రధాన ద్వారం వద్ద బారికేడ్లు ఏర్పాటుచేసి స్వామిని వెనుకవైపు గుమ్మంనుంచి అరెస్టుచేసి పోలీసులు తరలించారు. న్యాయవాదుల బృందం కర్ణాటక హైకోర్టు రిజిస్ట్రారుకు లేఖరాస్తూ పక్షపాత ధోరణితో విచారణ చేయకూడదన్నారు.



# ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం - ముగ్గురిపై కేసు నమోదు



**తిరుమల,సెప్టెంబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూవితరణశాలలో లడ్డూకౌంటర్లలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసంచేస్తున్న ముగ్గురిపై టిటిడి పోలీసు కేసు నమోదు చేయించింది. తిరుమలలో లడ్డూకౌంటర్లను కెవిఎం ఇన్ఫోకామ్ సంస్థకు చెందిన ముగ్గురు సిబ్బందిపై టిటిడి విజిలెన్స్‌కు అందిన ఫిర్యాదుతో తిరుమల 2టౌన్‌లో శుక్రవారం2టౌన్ పోలీసులు నిందితులపై 151/2022 ,420రెడ్‌విత్ 34ఐపిసి క్రింద కేసు నమోదైంది. అనంతపురం జిల్లా కొత్తపేటకు చెందిన జె.బబ్లూ యువకుడితో బాటు మరికొందరిని కెవిఎం ఇన్ఫోకామ్ సంస్థ ఉద్యోగులు శాశ్వత ఉద్యోగాలిస్తామని ఒక్కొక్కరినుంచి లక్షరూపాయలు వసూలుచేశారు. సంస్థ ఉద్యోగులు లడ్డూకౌంటర్ బాయ్ మేకల సురేష్, కోఆర్డినేటర్ చందు, మేనేజర్ గణేష్‌లు కొందరు యువకులకు కౌంటర్లలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు కూడా ఇచ్చారు. అయితే అవి శాశ్వత టిటిడి ఉద్యోగాలు కాకపోవడంతో బాధితులు విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయడంతో బాగోతం వెలుగుచూసింది. దీనిపై ముగ్గురు సిబ్బందిని ఏవిఎస్ఓ పద్మనాభమ్ ఆధ్వర్యంలో తిరుమల 2టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

# నాడు తండ్రి, నేడు తనయుని జనరంజక పాలన
## ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం: ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** నాడు తండ్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి నిరుపేదలు,ఉద్యోగుల పాలిట దేవుడుగా పరిపాలించగా నేడు ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి కోరకనే వరాలిచ్చే దేవుడుగా జనం హృదయాల్లో శాశ్వత స్థానం సాధించారని ఈ ప్రేమానురాగాల ప్రజల గుండెల్లోంచి మరో పాతికేళ్ల చిరస్థాయిగా ఉంటాయని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తిలోని పలు చోట్ల డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అర్బన్ పోలీసు స్టేషన్ సర్కిల్ వద్ద డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వర్ధంతి కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ముఖ్యఅతిదిగా విచ్చేసారు.ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అలాగే ఇట్టే ఆకట్టుకునే రీతిలో పూల ముస్తాబులు చేసారు. శాసనసభ్యుడు పూల మాలల వేసి నివాళులర్పించారు.శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందరూ పూజించే దేవుడు మన స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నిరుపేదల ముఖాల్లో చిరునవ్వు చూడటం కోసం చివరి శ్వాస వరకు పని చేసిన మహానేత ఆయన అన్నారు.అయన వారసుడు జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో తండ్రికి మించిన తనయుడు అని పించుకున్నారని ఆయన వారసత్వాన్ని పునికి పుచ్చుకొని పని చేస్తున్నారని వివరించారు.శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలన నిరుపమానం అన్నారు. జన హృదయ నేత బిడ్డగా డాక్టర్ వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆయన ఆశయాలకు ఊపిరి పోస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల సంక్షేమ ప్రదాతగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి అని కొనియాడారు.అలాగే పలు చోట్ల కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు. ప్రతి కార్యక్రమాల్లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ముఖ్యఅతిదిగా పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమాల్లో పాలకమండలి సభ్యులు సాధన మునస్వామి, జయశ్యాం రాయల్, ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు,పవన్, పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, మాజీ స్కిట్ చైర్మెన్ గురుదశరధన్, ఎపి సీడ్స్ చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి, చంద్రరాజు,వడ్ల తాంగళ్ బాలాజి ప్రసాద్‌రెడ్డి, సిరాజ్ బాషా, గోరా,తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జనంలో అనంత జిల్లా ఎస్‌పి పక్కీరప్ప డ్యాన్స్

**అనంతపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం బోడాయిపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన వినాయక నిమజ్జనంలో జిల్లా ఎస్‌పి డాక్టర్ పక్కీరప్ప గ్రామస్తులు, డిఎస్‌పి, సిఐతో కలిసి ఆనందంగా నృత్యం చేయడం విశేషం. ఇది చర్చనీయాంశంగా మారింది. సామాజిక మాధ్యమాల్లో ఎస్‌పి నృత్యం చేసిన వీడియో వైరల్ అయింది. వినాయక నిమజ్జనం అంటేనే పిల్లలు, పెద్దలు చిందులు వేస్తూ సంబరాలు చేసుకునే పండుగ. అలాంటి పండుగలో జిల్లా పోలీసు అధికారులు గ్రామస్తులతో కలిసి డప్పు వాయిద్యాలకు అనుగుణంగా చిందులు వేయడం బోడాయిపల్లి గ్రామస్తుల ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. జిల్లా ఎస్‌పి పక్కీరప్ప తాడిపత్రి నియోజకవర్గంలో జరుగుతున్న పలు గణేష్ నిమజ్జనాలను శుక్రవారం పరిశీలించారు.

## రైల్వే పర్సనల్ విభాగంలో భారీగా బదలీలు
# గుంతకల్లు సీనియర్ డిపిఒగా జయశంకర్ చౌహాన్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో కార్మిక, సిబ్బంది (పర్సనల్) విభాగంలో పనిచేస్తున్న పలువురు అధికారులకు పదోన్నతులు కల్పించడంతోపాటు, ఖాళీల ప్రతిపాదికన ఆయా డివిజన్లలో వారితో భర్తీ చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం నాందేడ్ డివిజన్‌లో డిపిఓ కోఆర్డినేషన్‌గా పనిచేస్తున్న ఎస్.జయశంకర్ చౌహాన్‌ను, జెఎ గ్రేడ్ పదోన్నతి కల్పించి గుంతకలుల రైల్వే డివిజన్ సీనియర్ డిపిఓగా నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న అనురాగ్ వాధ్వ డిప్యూటేషన్‌పై క్రిస్ విభాగం హెచ్ఆర్ అధికారిగా నియమితులైన విషయం విధితమే. గుంటూరు డిపిఓ కోఆర్డినేషన్ పనిచేస్తున్న ఎ.సీతాశ్రీనివాస్‌కు సైతం జెఎ పదోన్నతి కల్పించి అక్కడే కొనసాగిస్తున్నట్లు అధికారులు తమ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. హైదరాబాద్ డివిజన్ డిపిఓగా పనిచేస్తున్న రవికుమార్‌ను, నాందేడ్ డివిజన్ డిపిఓ కోఆర్డినేషన్‌గా, పిసిపిఓ కార్యదర్శిగా పనిచేస్తున్న ఎజెవి ప్రకాష్‌కుమార్‌ను, హైదరాబాద్ డిపిఓ కోఆర్డినేషన్‌గా, సికింద్రాబాద్ డివిజన్‌లో డిపిఓగా పనిచేస్తున్న లక్ష్మణ రావును పిసిపిఓ కార్యదర్శిగా నియమించారు. పిసిపిఓ కార్యాలయంలో, ఎస్‌పిఓ క్యాడర్‌గా పనిచేస్తున్న కె.రసనదేవిని సికింద్రాబాద్ డివిజన్ డిపిఓ-1గా సర్దుబాటు చేశారు. గుంతకల్లు రైల్వే డివిజన్‌లో డిపిఓగా పనిచేస్తున్న సయ్యద్ నూర్ ఉల్ హాక్‌ను పిసిపిఓ కార్యాలయంలో ఎస్‌పిఓ క్యాడర్ అధికారిగా బదిలీ చేశారు. విజయవాడ డివిజన్‌లో ఎపిఓ/టిగా పనిచేస్తున్న షేక్ షమేబాజ్ హుసూర్‌ను సీనియర్ స్కేల్ పదోన్నతి కల్పించి విజయవాడలోనే డిపిఓగాను, గుంతకల్లు ఎపిఓ/ ఇంజినీరింగ్‌గా పనిచేస్తున్న సెల్వకుమార్‌ను, సీనియర్ స్కేల్ పదోన్నతి కల్పించి, సయ్యద్ నూర్ ఉల్ హాక్ స్థానంలో గుంతకల్లు డిపిఓగా సర్దుబాటు చేశారు. సికింద్రాబాద్ డివిజన్‌లో ఎపిఓ-1గా పనిచేస్తున్న కట్టా ఆనంద్‌ను సైతం సీనియర్ స్కేల్ పదోన్నతి కల్పించి డిపిఓ-2గా నియమించారు.

# రైతులకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న వ్యవసాయ మిషన్
## ఏలూరులో రైతులతో ముఖాముఖి జరిపిన నాగిరెడ్డి

**ప్రభాతవార్త-ఏలూరు** రైతులకు ప్రభుత్వానికి వారధిగా రాష్ట్ర వ్యవసాయ మిషన్ పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవిఎస్.నాగిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏలూరు జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావుతో కలిసి వ్యవసాయం అనుబంధ రంగాల భాగస్వామ్య పక్షాలతో నాగిరెడ్డి ముఖాముః కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వ్యవసాయ స్థితిగతులు, ప్రకృతి సేద్యం, ఇతర అంశాలపై నేరుగా రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ సంస్థల ద్వార గత 3 ఏళ్ళలో రూ.83 వేల కోట్లు అందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి సిఎం జగన్ అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్నో వినూత్న కార్యక్రమాలను తీసుకువచ్చారన్నారు. ఈ నేపథ్యంలో గత మూడేళ్ళలో రాష్ట్రంలో కరువు మండలాలు నమోదు కాలేదన్నారు. లాభదాయకమైన పంటల సాగుపై రైతాంగం మొగ్గ చూపాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ముఖ్యంగా మెట్ట ప్రాంతంలో బోర్ల క్రింద మొక్కజొన్న, జొన్న పంటల సాగు లాభసాటన్నారు. చేపల మేతకు ఆక్వా రంగంలో కూడా మొక్కజొన్నకు డిమాండ్ పెరిగిందన్నారు. ప్రభుత్వం వ్యవసాయ రంగంపై తీసుకున్న వ్యవసాయ ఖర్చులను తగ్గించి రైతుల ఆదాయం పెంచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రస్తుతం వ్యవసాయానికి అనుకూలంగా వర్షాలు కురుస్తున్నందున అధిక ఉత్పత్తి సాధించేలా ప్రభుత్వం ఇస్తున్న సూచనలు, సలహాలు పాటించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం పాడి-పంట రెండింటిపై ప్రత్యేక దృష్టితో రైతులకు మేలు జరిగేలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు సంబంధించిన రైతులు, శాస్త్రవేత్తలు సమన్వయంతో కలిసి పనిచేస్తే వ్యవసాయ రంగంలో అనూహ్యమైన ఫలితాలు సాధించవచ్చని నాగిరెడ్డి చెప్పారు. రైతులకు ఇన్సూరెన్స్ పంటల బీమా పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. సిఎం జగన్ పాదయాత్రలో రైతాంగానికి ఇచ్చిన హామీల అమలుపై పూర్తి దృష్టి పెట్టారని, ఆ దిశగా అమలు



చేసిన కార్యక్రమాల అమలుతీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకే ఈ ముఖాముః కార్యక్రమమని వివరించారు. డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి గత ప్రభుత్వం పెట్టిన 1000 కోట్లు బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఈ ఏడాది నుండి పెద్ద ఎత్తున డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రభుత్వం ఊతం ఇచ్చే చర్యలు చేపట్టిందని ఇందులో భాగంగా టార్పాలిన్‌లు, స్ప్రేయర్లు, రైతులకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. ఇప్పటి వరకు 11 జిల్లాల్లో పర్యటించి రైతుల అభిప్రాయాలు, వినూత్న పంట సాగు విధానాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. రైతాంగానికి, వ్యవసాయానికి సంబంధించిన ఎన్నో విధానాలు కేంద్ర ప్రభుత్వంతో ముడిపడి వున్నాయన్నారు. స్థానికంగా సాగుకు వున్న అవకాశాలు, అవసరాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని నాగిరెడ్డి చెప్పారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్నో పథకాలు రైతులకు బాసటగా నిలిచాయన్నారు. జిల్లాలో ప్రతీ మూడవ వారం తప్పనిసరిగా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించి రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సలహా మండలి సభ్యులు ఎలిశెట్టి బాబ్జి మాట్లాడుతూ వైఎస్ఆర్ యంత్రసేవా పథకం వరికోత యంత్రాలు సబ్సిడీపై ఇవ్వడమే కాకుండా సుమారు 23 వేల కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా ఏ సీజన్‌లో అయితే పంట నష్టం జరిగిందో అదే సీజన్‌లో అందించడం హర్షణీయమన్నారు. వైఎస్ఆర్ జలకళ క్రింద బోర్లకు విద్యుతీకరణ పనులు చురుగ్గా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శాస్త్రవేత్త, ఏపి ఎస్ఎయం శాశ్వత ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎం.చంద్రశేఖరరెడ్డి, జిల్ల వ్యవసాయ శాఖాధికారి వై.రామకృష్ణ, ట్రాన్స్‌కో ఎస్ఇ బి.శ్యాంబాబు, పౌర సరఫరా సంస్థ జిల్లా మేనేజర్ మంజు భార్గవి, నీటి పారుదల శాఖ ఎస్ఇ కె.శ్రీనివాసరావు, పశు సంవర్ధక శాఖ జెడి నెహ్రుబాబు, ఉద్యానవన శాఖ డిడి పాండురంగ, ఎపియంఐపి పిడి రవికుమార్, ఎల్‌డిఎం వెంకటేశ్వరరావు, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్ళ సతీష్ చౌదరి, మత్స్య, మార్కెటింగ్, వ్యవసాయ తదితర శాఖల అధికారఉలు, పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దెందులూరు, ఏలూరు, ద్వారకాతిరుమల మండలాలకు చెందిన పలువురు రైతులు తమ అభిప్రాయాలను మిషన్ ముందు వ్యక్త పరిచారు.

# చంద్రబాబును దేశ బహిష్కరణ చేయాలి
## మంత్రి గుడివాడ అమర్నాధ్

విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి: అధికారం కోసం ఎటువంటి అఘాయిత్యాలకైనా పాల్పడే విపక్షనేత చంద్రబాబు నాయుడిని దేశ బహిష్కరణ చేయాలని ఏపీ ఐటి.పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాధ్ వ్యాఖ్యానించారు.



సెప్టెంబరు1 తాను తొలిసారి ముఖ్యమంత్రి అయిన రోజని చంద్ర బాబు జనం ఎదుట డప్పాలు కొట్టుకుంటున్నారని ఆరోపించారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబరు1 ఏపీ చరిత్రలో చీకటి రోజన్నారు.ప్రజాబలంతో గెలిచిన ఎన్టీ రామారావును వెన్నుపోటు పొడిచి చంద్రబాబు సీఎం పదవి పొందిన దుర్దినమన్నారు.ఇప్పటికి అధికారం కోసం ఆయన అనేక కుట్ర రాజకీయాలు, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. రామారావును మోసం చేసిన తరహాలోనే ఆయన కుటుంబసభ్యులను ఉన్నత పదవుల్లోకి రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. ఉమ్మడి రాజధాని విడిచి పారిపోయిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.

# శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్నికల హంగామా!
## ముందస్తు ఎన్నికల ఊహాగానాలతో ఎవరికి వారే రంగం సిద్ధం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అప్పుడే ఎన్నికల వేడి చోటు చేసుకుంది.రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వస్తాయనే ఊహాగానాలతో ఎవరికి వారు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.ఇటు అధికార పక్షం ఎప్పుడూ జనంలోనే ఉంటూ జనంతో మమేకమై కార్యక్రమాలు నిర్వహిస్తుండగా ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం నాయకుడు రంగంలో దిగి సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇక బిజెపి పార్టీ నియోజకవర్గంలో ఏం జరుగుతుందో మౌనంగా వీక్షిస్తున్నారు.ఇక వామ పక్షాలు అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటే అందుకు అనుగుణంగా వ్యవహారించాలని వారు ఓ వైపు ఉద్యోగుల సమస్యలపై జరుగుతున్న ఆందోళనలకు మద్దతుగా నిలుస్తున్నారు. ఇక ప్రజా సమస్యలపై గళం విప్పుతున్నారు.రాజకీయంలో కొత్తగా రాచగున్నేరి మాజీ సర్పంచ్ విస్తృతంగా గ్రామాల్లో పర్యటిస్తున్నారు.ఈ సారి ఆయన ఇండిపెండెంటుగా అయినా పోటీ చేయాలనే ప్రణాళికలు రచించుకొని ముందుకు వెళుతున్నారు. ఇక గత ఎన్నికల్లో జనసేన తరపున పోటీ చేసిన అభ్యర్థి తన స్టైల్‌లో పార్టీ అధిష్టానం పిలుపు మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తూ జనంలో కనబడుతున్నారు.

విందు, శవరాజకీయాలు:

ఇటు విందు రాజకీయాలు, అటు శవ రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. గతంలో నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అధికార పార్టీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఇటు విందు రాజకీయం, అటు శవరాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. మైనారిటి ముస్లిం ఇళ్ళలో జరిగే పేద వారి పెళ్ళికి మేనమామ సాంగ్యం అంటూ కొత్త అంశాన్ని ప్రవేశ ఎపెట్టారు. నిరుపేద పెళ్ళి కుమార్తెకు సారెగా బీరువా,మంచం, ఇతర సామగ్రిని అందిస్తూ మైనారిటి ముస్లిం ఓటర్లను ఆకర్షిస్తున్నారు.ఇక నిరుపేద దళిత,గిరిజనులు ఎవరైనా మృతి చెందితే ఆ కుటుంబానికి శాసనసభ్యుడు, ఆయన తనయ, తనయుని ద్వారా ఖనన,దహన కార్యక్రమాలకు రూ.10వేలు అందించే మరో మహోన్నత సహాయాన్ని ప్రవేశ పెట్టారు.ఇలా అధికార పార్టీ కార్యక్రమాల్ని నిర్వహిస్తుండగా మరో వైపు ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం గత నెల రోజులుగా ప్రతివివాహానికి హాజరౌతున్నారు. ప్రజల్ని ఆకట్టుకొనుటకు పావులు కదుపుతున్నారు.అలాగే పట్టణంలోనూ,గ్రామాల్లో ఎవరైన మృతి చెందితే హాజరై తమ సంతాపాల్ని తెలుపుతున్నారు. ఆర్థిక సహాయం అందించటంలో కూడా చొరవ చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఇండిపెండెంటుగా పోటీ చేయటానికి అయినా సిద్ధ పడుతున్న ఓ నాయకుడు విందు,శవ రాజకీయాల్లో తానేమి తక్కువ అని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇక రాజకీయం అంటే ముందడుగు వేయాలనే లక్ష్యంతో జనసేన నాయకులు పోటీ పడుతున్నారు.ఇలా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాజకీయ సందడి చోటు చేసుకుంది.

# రాష్ట్ర వ్యాప్తంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు
## రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు -శ్రమదానంతో రహదారులకు మరమ్మతులు -ఆసుపత్రులు, అనాధాశ్రమాల్లో అన్నదానాలు -నా సేన కోసం.. నావంతు' నిర్వహణ

**అమరావతి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీశ్రేణులు, పవన్ అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఉదయం నుంచి సినీ, రాజకీయ రంగ ప్రముఖులతోపాటు వివిధ రంగాలకు చెందిన పలువురు పవన్‌కళ్యాణ్‌కు పుట్టినరోజు శుభకాంక్షలు తెలిపారు.. అధినేత పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు, పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు,వేడుకలు జరిపారు. ప్రధానంగా మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కేక్ కట్‌చేసి 'నా సేన కోసం..నావంతు' కార్యక్రమాన్ని నిర్వహించారు.. పార్టీ చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు అమ్మిశెట్టి వాసు, బేతపూడి విజయ్ శేఖర్,పార్టీ నాయకులు మండలి రాజేస్‌తోపాటు మంగళగిరి నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు..

అనంతపురంలో అంబరాన్ని తాకిన సంబరాలు

అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు టిసి వరుణ్ ఆధ్వర్యంలో పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. తపోవనం సర్కిల్‌లో 'నా సేన కోసం..నా వంతు' చేపట్టారు. 50 డివిజన్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వరుణ్ తెలిపారు. అనంతరం పార్టీ మహిళా విభాగం రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత మొదటి విడతగా రూ,1,00,116 చెక్కును వరుణ్‌కు అందించారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగం ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మడకశిర నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీ జరిపారు.. రాజంపేట, రైల్వేకోడూరులో రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేశారు. కడప జిల్లాలో పార్టీశ్రేణులు సేవాకార్యక్రమాలు చేపట్టారు.. రాజంపేట పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులు రక్తదానం చేశారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు పెద్దఎత్తున నిర్వహించారు.పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లాలో అవయవదానానికి అంగీకార పత్రాలు

తిరుపతి ఎంఆర్ పల్లి సీతమ్మనగరలో అన్నదాన శిబిరం చేపట్టారు. పార్టీ ఉమ్మడి చిత్తూరుజిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పాల్గొన్నారు. నిరుపేదలకు ఉదయం నుంచి అన్నదానం నిర్వహించారు.. తిరుపతి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి కిరణ్ రాయల్, నగర అధ్యక్షుడు రాజరెడ్డి ఆధ్వర్యంలో తిరుచానూరు నవజీవన్ ఆశ్రమంలో దివ్యాంగుల మధ్య నిర్వహించిన వేడుకలు జరిపారు. అనంతరం మోహన్ ఫౌండేషన్-జనసేన సంయుక్తంగా అవయవదాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈసందర్భంగా 100 మంది జనసేన నాయకులు, కార్యకర్తలు అవయవదాన అంగీకార పత్రాలపై సంతకాలు చేశారు.

నెల్లూరు జిల్లాలో నిరుపేదలకు అండగా..

నెల్లూరుజిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నెల్లూరు నగర పరిధిలో ఎన్టీఆర్ కూడలిలో జరిగిన పవన్ బర్త్‌డే వేడుకల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి పాల్గొన్నారు.. కావలి నియోజకవర్గంలో పార్టీ ఇన్‌చార్జి అళహరిసుధాకర్ ఆధ్వర్యంలో ఏరియా వైద్యశాలలో నిరుపేదలకు అన్నదానం చేశారు.. అనంతరం కార్యకర్తలు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

ప్రకాశం జిల్లా ఒంగోలులో 'నాసేన కోసం-నావంతు'

ఉమ్మడి ప్రకాశం జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేశారు.. నాసేన కోసం..నా వంతు కార్యక్రమం నిర్వహించారు. చీరాల నియోజకవర్గం కొత్తపేటలో జరిగిన కార్యక్రమంలో క్రౌడ్ ఫండింగ్ అవశ్యకతలను తెలియజేశారు..

గుంటూరుజిల్లా వ్యాప్తంగా 'జనసేన' జెండా రెపరెపలు

గుంటూరుజిల్లా వ్యాప్తంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు జరిపారు.. పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి బోనబోయిన శ్రీనివాసయాదవ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు సయ్యద్ జిలాని, నయూబ్ కమాల్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు.. ఊరూరా జనసేన జెండాను పార్టీ కార్యకర్తలు రెపరెపలాడించారు. కృష్ణాజిల్లాలో పోలీసుల ఆటంకాలు. ఆగని కార్యక్రమాలు కృష్ణాజిల్లా వ్యాప్తంగా జన్మదిన వేడుకలు హోరెత్తాయి. అన్ని నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన జెండా దిమ్మెలను పార్టీ జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ, విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్, అమ్మిశెట్టి వాసులతో పాటు ఆయా నియోజకవర్గాల పార్టీ ఇన్‌చార్జిలు ఆవిష్కరించారు.. గుడివాడ, పామర్రు, నియోజకవర్గాల్లో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. పెడన నియోజకవర్గంలో ఎడ్లపల్లి రామ్ సుధీర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్సీకాలనీకి వెళ్లే రహదారిని పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రమదానం చేసి మరమ్మతులు చేపట్టారు. జిల్లాలో రెండు రోజులుగా పార్టీ కారక్రమాలకు పోలీసులు ఆటంకాలు కల్గించారని పార్టీశ్రేణులు ఆరోపించారు.. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో జెండా దిమ్మెల ఆవిష్కరణకు అనుమతి లేదంటూ పార్టీ నగర అధ్యక్షుడు పోతిన మహేష్‌తో పాటు నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.. పెడనలో ప్రవైవేటు ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారని నేతలు వాపోయారు. చివరకు ఈ కార్యక్రమాన్ని మరోచోటకు మార్చుకోవాల్సి వచ్చిందన్నారు.

పశ్చిమలో పండుగలా..

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో జరిగినకార్యక్రమాల్లో భాగంగా ఏలూరులో రెడ్డి అప్పలనాయుడు, ఉండి నియోజకవర్గం కాళ్ల మండలంలో తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం హోప్ ట్రస్ట్‌కు 60మది జనసైనికులు రక్తదానం చేశారు. ఆచంటలో జరిగిన వేడుకల్లో పార్టీ పిఎసి సభ్యుడు చేగొండి సూర్యప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఆచంట ప్రభుత్వ పాఠశాలకు స్టేషనరీ, విద్యార్థులకు పుస్తకాలు అందించారు.

'తూర్పు'లో కోలాహలంగా...

తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి రూరల్ నియోజకవర్గం పరిధిలో గ్రామగ్రామాన వేడుకలు జరిపారు.పార్టీ జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ పాల్గొన్నారు. రాజమండ్రి శాటిలైట్ సిటి డి-బ్లాక్ , వేమగిరి, తదితర ప్రాంతాల్లో జెండా దిమ్మెలను ఆవిష్కరించారు. కడియపు సావరంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ఆధ్వర్యంలో శ్రమదానం చశారు.. రాజమండ్రి రూరల్, పొట్టిలంక ప్రంతాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు.. రాజానగరం నియోజకవర్గంలోని బత్తు బలరామకృష్ణ ఆధ్వర్యంలో పుణ్యక్షేత్ర గ్రామంలో అన్నసమారాధన నిర్వహించారు. అమలాపురం పార్టీ ఇన్‌చార్జి శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో పార్టీకి విరాళాలు అందించారు. అమలాపురం పట్టణంలో అనాధలు, దివ్యాంగులు, వృద్ధులకు అన్నదానం నిర్వహించారు.




# పోలీసు ఆధ్వర్యంలో డాటా ఆధునీకరణ కేంద్రం
## గంజాయి రైతులను సాధారణ రైతులుగా మార్చాం
## రోడ్డుప్రమాదాల నివారణకు చర్యలు :డిజిపి రాజేంద్రనాధరెడ్డి

**తిరుపతిక్రైం,సెప్టెంబర్ 2ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో సైబర్‌నేరాలపై కానిస్టేబుల్ నుంచి ఎస్ఐ అధికారి వరకు శిక్షణ ఇస్తున్నామని, వీటిపై అవగాహన కల్పించి కట్టడిచేసే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర డిజిపి రాజేంద్రనాధరెడ్డి తెలిపారు. త్వరలో డాటా ఆధురనీకరణ కేంద్రాన్ని ఏర్పాటుచేస్తామన్నారు. తిరుమల శ్రీవారిని దర్శనం చేసుకుని శుక్రవారం మధ్యాహ్నం తిరుపతిలోని ఓ హోటల్‌లో తిరుపతి,చిత్తూరుజిల్లా పోలీసు అధికారులతో నేరాలనియంత్రణ, రోడ్డుప్రమాదాల అరికట్టడం వంటివాటిపై డిజిపి సమీక్షించారు. రాష్ట్రంలో వైజాగ్ ఏజెన్సీలో గంజాయిపంటలను ధ్వంసం చేసి అక్కడి రైతులను సాధారణ రైతులుగా మార్చే ప్రక్రియ చేపట్టామన్నారు. 90శాతం సబ్సిడీతో విత్తనాలు పంపిణీచేయడం జరిగిందన్నారు. ఇప్పటికే 250 ఎకరాల్లో మామూలు పంటలు సాగుచేస్తున్నారన్నారు. ప్రతినెలా నేరాలు నమోదు, పరిష్కారంపై జిల్లాలతో సమీక్షిస్తున్నామని డిజి తెలిపారు. రాష్ట్రంలో గత రెండునెలల్లో నేరాల శాతం తగ్గిందన్నారు. రోడ్డుప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఏఏ సమయంలో జరుగుతున్నాయని పరిశీలించిక అక్కడ నియంత్రణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలీసులు తమ విధుల్లో అత్యుత్సాహం ప్రదర్శించుకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నరు. చిత్తూరుజిల్లా కుప్పంలో ఘటన శాంతిభద్రతలకు విఘాతం కలిగించేదికాదని, ఆ ఘటనలో అందరూ స్థానికులేనన్నారు. చంద్రబాబుకు భద్రత అంశం తమ పరిధిలో లేదన్నారు. ఎంపి గోరంట్ల మాధవ్ వీడియోపై ఎవరూ ఫిర్యాదు చేయాలేదన్నారు. ఆ వీడియో సిఐడి విచారణ జరుగుతోందన్నారు. ఈ సమీక్షలో అనంతపురం రేంజి డిఐజి రవిప్రకాష్, తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, చిత్తూరు ఎస్‌పి రిశాంత్‌రెడ్డి, అదనపు ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు పాల్గొన్నారు.

# ప్రతిమంగళవారం స్థానికులకు వెంకన్న దర్శనం కల్పించాలి
## టిటిడి ఉద్యోగులందరికీ ఇళ్లస్థలాలివ్వండి -మాజీ ఎంపి డాక్టర్ చింతామోహన్

**తిరుమల,సెప్టెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** గత కాంగ్రెస్‌ప్రభుత్వంలో ,టిటిడి పాలకమండలి తిరుపతి స్థానికులకు ప్రతిమంగళవారం ఉచిత దర్శనం కల్పించిందని, ఆ విధానాన్ని మళ్ళీ పునరుద్ధరించాలని మాజీఎంపి డాక్టర్ చింతమోహన్ కోరారు. అలాగే టిటిడిలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రతి ఒక్కరికీ ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు స్థలం మంజూరుచేసిందని తెలిసినా అందరికీ ఇంటిస్థలం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

శుక్రవారం ఉదయం వెంకన్న దర్శనార్థం తిరుమలకు వచ్చిన మాజీఎంపి డాక్టర్ చింతామోహన్ స్వామివారి దర్శనానంతరం మీడియాతో మాట్లాడారు.

# వ్యవస్థ సక్రమంగా నడవాలంటే వివక్షకు తావుండకూడదు



## పాలసీ అమలుకు అన్నివర్గాల సమ్మతి అవసరం - మీ అభిమానమే నాకు శ్రీరామరక్ష , ఇడుపులపాయలో చక్రాయపేట, వేంపల్లె మండలాల సమీక్షలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

**వేంపల్లె, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** ఒక వ్యవస్థ సక్రమంగా నడవాలంటే ఎక్కడా వివక్షకు తావుండకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఇడుపులపాయలో దివంగత వైఎస్‌ఆర్ వర్ధంతి సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం చక్రాయపేట, వేంపల్లె మండలాలకు సంబంధించిన అభివృద్ధి పనులపై నాయకులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నాయకుడు తన, పర బేధం లేకుండా సమాంతర వ్యవస్థ సాగేట్లు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఆంధ్రరాష్ట్ర పాలసీ అమలుకు అన్ని వర్గాలకు చెందిన ప్రజల సమ్మతి అవసరం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయలో సాయంత్రం వరకు పులివెందుల నియోకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర అంశాలపై స్థానిక నాయకులు, అధికారులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా పంటల బీమా విషయంలో గతంలో ఎన్నడూలేని విధంగా రూ.3వేల కోట్లు బీమా అందించిన ఘనత వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వానిదే అన్నారు. పులివెందుల ఏరియా డెవలప్‌మెంట్ ఏజన్సీ (పాడా) పరిధిలో జరుగుతున్న పనులపై సీఎం సమీక్షించారు. ఆసుపత్రుల్లో వైద్యుల నియామకాలపై ఆయన మాట్లాడుతూ వైద్య, ఆరోగ్యశాఖలోనే 40వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. చక్రాయపేట మండలంలో రూ.1200కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. సొంత నియోజకవర్గ ప్రజలపై మమకారం, స్థానిక బంధువులు, స్నేహితులను ఒకే చోట కలిసిన ఆనందంతో నియోజకవర్గ నాయకులను పేరుపేరున ఆప్యాయంగా పలకరించారు. పాడా అభివృద్ధి పనుల పురోగతిపై రాష్ట్ర ముఖ్యమంత్రికి సంక్షిప్తంగా జిల్లా కలెక్టరు విజయ్ రామరాజు నిర్వహించారు. చక్రాయపేట మండలం వేంపల్లె రూరల్, అర్బన్ ప్రాంతాలతో పాటు పులివెందుల నియోజకవర్గంలో అభివృద్ధి పనుల పురోగతిపై పవర్‌పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి వివరించారు. చక్రాయపేట మండలంలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనుల్లో భాగంగా కాలేటివాగు ప్రాజెక్టు నిర్మాణం, గండి పుణ్యక్షేత్రం ఆలయ పునర్నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. అలాగే చక్రాయపేట మండలం పులివెందుల నియోజకవర్గంలో విలీనం కావడంతో ప్రజలు ముఖ్యమంత్రికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వేంపల్లె మండలంలోని నాయకులతో మాట్లాడుతూ వేంపల్లె పట్టణంలోనే పాడా నుండి రూ.63కోట్ల వ్యయంతో పలు రకాల అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని కలెక్టరు విజయ్‌రామరాజు వివరించారు. రూ.222.33కోట్ల వ్యయంతో వివిధ శాఖల నుండి నిధులను ఖర్చు చేస్తూ నిర్మిస్తున్న నిర్మాణాలను ఒక్కొక్కటిగా పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వేంపల్లె పట్టణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే నూతన పాఠశాల నిర్మాణం, డాక్టర్ వైఎస్‌ఆర్ మెమోరియల్ పార్కు నిర్మాణంతో వేంపల్లె రూపురేఖలు మాత్రమే కాకుండా వేంపల్లె వాసుల జీవనశైలిని మార్చినందుకు మండల ప్రజల తరపున వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మరింత అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు మీ సహకారం అవసరం అని తెలిపారు. అలాగే గ్రామాల్లోని సచివాలయాల ద్వారా ఏ ప్రభుత్వం అందించని విధంగా ప్రజలకు సేవలు అందుతున్నాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ధనుంజయ్‌రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు, జేసీ సాయికాంత్‌వర్మ, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, మండల అధికారులు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నల్స్‌లో ప్రచురితమైన పరిశోధనా పత్రాలు ముఖ్యభూమికను పోషిస్తాయి

### *పరిశోధనా పత్రాల రూపకల్పనలో మేళకువులపై శిక్షణలో డాక్టర్ ప్రశాంతి*

**తిరుపతిరూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు ఇచ్చే ర్యాంకింగ్‌లలో స్కోపస్ ఇండెక్స్ కలిగిన జర్నల్స్‌లో ప్రచురితమైన పరిశోధనా పత్రాలు ముఖ్య భూమిక పోషిస్తాయని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఎల్.ప్రశాంతి అన్నారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం దక్షిణ అత్యల్ప వర్షపాతం జోన్‌ల పరిధిలోని శాస్త్రవేత్తలు, అధ్యాపకులకు పరిశోధనా పత్రాల రూపకల్పనపై రెండురోజుల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమంలో సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ వర్సిటీ ఉప కులపతి ఆదాల విష్ణువర్ధన్‌రెడ్డి సూచలన మేరకు శాస్త్రవేత్తలు, అధ్యాపకులు ప్రతి సంవత్సరం తాము చేపడుతున్న కార్యక్రమాలను సఫలీకృతమైన పరిశోధన ఫలితాలను ప్రముఖ జర్నల్స్ నందు ప్రచురించటానికి కావాల్సిన మెలకువులుపై అవగాహన కల్పించటానికి ఉపయోగపడతాయన్నారు. ఎక్కువ నాన్ రేటింగ్ స్కోపస్ ఇండెక్స్ కలిగిన జర్నల్స్‌లో పరిశోధనా పత్రాలను సమర్పించడం వలన యూనివర్శిటీ ర్యాంకు మెరుగుపడటమే కాకుండా విశ్వవిద్యాలయ పనితీరు కూడా విశ్వ వ్యాప్తం చేసినట్లయితుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేష్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ వినోద్, డాక్టర్ శరణ్‌భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శైలజానాథ్‌ను కలిసిన అమరావతి జెఎసి నాయకులు అమరావతి 2.0 పాదయాత్రకు జెఎసి ఆహ్వానం

**తుళ్లూరు సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** ఏపీసీసీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్‌ను అమరావతి జేఏసీ నేతలు శుక్రవారం కలిశారు. సెప్టెంబర్ 12 నుంచి అమరావతి రైతులు తలపెట్టిన పాదయాత్రకు రావాలని అమరావతి ప్రాంత కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని సురేష్ ఆధ్వర్యంలో అమరావతి జేఏసీ నేతలు సాకే శైలజానాథ్‌ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్, జేఏసీ నేతలు పువ్వాడ సుధాకర్, బెల్లంకొండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ గణేశుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కొత్వాల్ ఆనంద్ దంపతులు

## ఖైరతాబాద్ గణేశుడికి టిఎస్ కొత్వాల్ దంపతుల ప్రత్యేక పూజలు

**హైదరాబాద్, సెప్టెంబరు, 2, ప్రభాతవార్త :** సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ దంపతులు ఖైరతాబాద్ వినాయకుడి వద్ద శుక్రవారంనాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహ కులు ఆనంద్ దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం ఆనంద్ దంపతులు వినాయకుడి విగ్రహం వద్ద పూజలు నిర్వహిం చారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆనం ద్ దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# చేప, రొయ్య పిల్లల టెండర్లలో అవినీతిపై మత్స్యకార సంఘం నిరసన.. అరెస్టు




**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2022-23 లో రూ. 113 కోట్ల బడ్జెట్‌తో ఇస్తున్న ఉచిత చేప, రొయ్య పిల్లల టెండర్లలో జరిగిన అవినీతిని నిరసిస్తూ తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం ఆందోళన చేయగా పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈ మేరకు శుక్రవారం నాడు మాసాబ్‌ట్యాంక్ మత్స్య భవన్ ముందు తెలంగాణ మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ , రాష్ట్ర ఉపాధ్యక్షులు మురారి మోహన్ నేతృత్వంలో ధర్నా చేపట్టారు. చేప రొయ్య పిల్లల టెండర్లలో జరిగిన అవినీతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించుటకు అలాగే సంబంధిత బాధ్యులను శిక్షించుట, పంపిణీలో ఆలస్యం అవుతున్నందుకు గాను సిఎం కెసిఆర్ వెంటనే జోక్యం చేసుకుని టెండర్లు రద్దు చేసి సొసైటీల బ్యాంకు అకౌంట్లలో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. తమ సంఘం రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల నుండి ఈ అవినీతిపై అనేక ఆందోళనలను చేపట్టి, మత్స్యశాఖ మంత్రికి, కమిషనర్‌లకు పలు దఫాలుగా వినతిపత్రాలు ఇచినట్లు వారు వెల్లడించారు. తెలంగాణ మత్స్య సొసైటీలలో మధ్య దళారీ వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఉచిత చేప, రొయ్య పిల్లల పథకం ప్రారంభించినా కొద్ది మంది అవినీతి అధికారులు, అధికార పార్టీ పాలక వర్గాలు మళ్లీ తమ కమీషన్ల లాభాల కోసం ఈ పథకాన్ని దళారీలకు ఉపయోగపడే విధంగా మార్చారని వారు ఆరోపించారు. ఈ పథకంలో 40 శాతం కూడా మత్స్యకారులకు లబ్ది జరగటం లేదన్నారు. చేప రొయ్య పిల్లల నాణ్యతలో సంఖ్యలో అనేక లోపాలు ఉన్నాయన్నారు. జిల్లాల మత్స్యశాఖ అధికారులు, సొసైటీల పాలక వర్గాలకు ప్రభుత్వం ఉచితంగా ఇస్తుంది కదా.. పోసుకోండి అంటూ అధికారులకు, టెండర్ దారులకు ఈ పథకం లాభాల పంటగా మార్చారన్నారు. రొయ్య పిల్లల టెండర్ బిడ్లు కూడా అవినీతే చోటు చేసుకుందని వారు ఆరోపించారు. ఒక డ్రమ్ములో మూడు లక్షల 50 వేల రొయ్య పిల్లలు ఉండాలని, కానీ మత్స్యశాఖ అధికారుల సహకారంతో టెండర్ దాఖలులో ఒకే డ్రమ్ము రొయ్య పిల్లలను అనేక చెరువుల్లో వదులుతూ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు.
ఈ చర్యను నిరసిస్తూ తాము మత్స్య భవన్ ముందు ధర్నా చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా ఈ ధర్నాను పోలీసులు అడ్డుకుని వారిని అరెస్టు చేసి గోష మహల్ పిఎస్‌కు తరలించారు. మత్స్య భవన్ ముందు ఆందోళన చేపట్టిన వారిలో ముత విజయ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి తెలు ఇస్తారి తదితరులు ఉన్నారు.

### పబ్ వద్ద బాలికపై గ్యాంగ్‌రేప్ ఘటనలో

## మైనర్లను మేజర్లుగా గుర్తించాలని పిటిషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన జూబ్లీహిల్స్‌లోని అమ్నీషియా పబ్ వద్ద రొమేనియా దేశానికి చెందిన మైనర్ బాలికపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనలో నిందితులుగా వున్న ఐదుగురు మైనర్లను మేజర్లుగా గుర్తించాలని పోలీసులు నాంపల్లి కోర్టులో శుక్రవారం పిటిషన్ దాఖలు చేశారు. గత మే నెల 31వ తేదీన జరిగిన ఈ దారుణంపై పోలీసులు ఆలస్యంగా స్పందించడం, ఇదే సమయంలో దీనిపై రాజకీయ దుమారం రేగడం తెలిసిందే. దీంతో ఈ ఘటనను పో లీసులు తీవ్రంగా పరిగణించి మైనర్ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డ ఆరుగురు నిందితులను అరెస్టు చేయడం విదితమే. ఇందులో ఒకడు మేజర్ కాగా మిగతా ఐదుగురు మైనర్లు, నిందితులకు కొద్ది రోజుల క్రితం బెయిలు కూడా లభించింది. మరోవైపు ఐదుగురు మైనర్లను మేజర్లుగా పరిగణించాలని కోర్టును కోరతామని ఈ కేసును విచారిస్తున్న జూబ్లీహిల్స్ పోలీసులు కోరడం విదితమే. ఇందుకు అనుగుణం గా ఇదే పోలీసు స్టేషన్‌కు చెందిన అధికారులు నాంపల్లి కోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. ఐదుగురు నిందితులకు మెచ్యూరిటీ లెవల్స్ అధికంగానే వున్నాయని, ఇదే సమయంలో మేజర్లకు వుండాల్సిన అన్ని లక్షణాలు వీరికి వున్నాయని ఆ పిటిషన్‌లో పోలీసులు తెలిపారు. పోలీసుల పిటిషన్‌ను నాంపల్లి కోర్టు విచారణకు స్వీకరించింది. దీనిపై విచారణ చేబట్టేందుకు కోర్టు నిర్ణయించింది.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

### సమస్యల పరిష్కారానికి దశలవారీగా ఉద్యమం

### సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం(ఎస్‌జీటీయు) డిమాండ్ చేసింది. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీ ఉద్యమం చేపట్టనున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం తెలిపారు. సమస్యల పరిష్కారానికి మంత్రులకు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇస్తూ.. నిరసనలు చేపడుతూ.జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. చివరిగా ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు స్పష్టం చేశారు. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చూడాలని.. ప్రభుత్వ పాఠశాల్లో సర్వీస్ పర్సన్స్‌ను నియమించాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ఒక ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండేలా చూసినప్పుడే ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా ఆశించిన లక్ష్యాలు సాధించగలుగుతామన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు మొదటగా విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న ప్రాథమిక పాఠశాలలకు చేయాలన్నారు. విద్యావాలంటీర్లను నియమించాలని.. 10వేల పీఎస్‌హెచ్‌ఎం పోస్టుల మంజూరుకు ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా బదలీలు, పదోన్నతులు చేపట్టి, ఖాళీలలో కొత్త నియామకాలు చేపట్టాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పాఠశాలలకు గ్రాంట్లను విడుదల చేస్తూ.. మన ఊరు- మన బడి నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.



బ్రిడ్జిని పరిశీలిస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, నాయకులు

## చిత్రావతి నదిపై తెగిపోయిన బ్రిడ్జి స్థానంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

**అనంతపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో** శింగనమల నియోజకవర్గ పరిధిలోని యల్లనూరుమండల కేంద్రం సమీపంలో చిత్రావతి నదిపై తెగిపోయిన బ్రిడ్జిను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని రహదారిలో ప్రజల రాకపోకలకు ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు చిత్రావతి నదిపై నిర్మించిన బ్రిడ్జి పూర్తిగా దెబ్బతినడంతో యల్లనూరు మండల కేంద్రం నుంచి ప్రజల రాకపోకలు పూర్తిగా స్తంభించి పోయాయి. విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు శుక్రవారం చిత్రావతి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు యల్లనూరు మండల కేంద్రం సమీపంలోని చిత్రావతి నదిపై నిర్మించిన బ్రిడ్జి కొట్టుకుపోయిందని దీంతోనది ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తోందని విచారం వ్యక్తం చేశారు. 10 రోజులుగా యల్లనూరు మండల కేంద్రానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంత జరుగుతున్నా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు సైతం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని మండి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నదిపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. యల్లనూరు ప్రజలు తాడిపత్రికి వెళ్లాలంటే రైల్వే కొండాపురం మీదుగా వెళ్లాల్సి వస్తోందని, అనంతపుంర రావాలంటే పార్నపల్లి మీదుగా రావాల్సి వస్తోందని అసహనం వ్యక్తం చేశారు. గతంలో పాలకులు చిత్రావతి పరివాహక ప్రాంతంలో ఇసుకను అక్రమంగా త్రవ్వి కర్ణాటకకు తరలించడంతోనే ఈ దుస్థితి ఏర్పడిందని ఘాటుగా విమర్శించారు. ఇదే ప్రాంతం నుంచి టన్నుల కొద్దీ ఇసుక అక్రమ వ్యాపారం జరిగిందని శింగవరం, లక్ష్మంపల్లి గ్రామాల. ఇసుకను అనుమతులకు మించి త్రవ్వుకున్నారని ఆరోపించారు. యల్లనూరు ప్రాంతం నుంచి కోట్ల రూపాయల ఆదాయం ఉన్నా మండల కేంద్రం అభివృద్ధికి నిధులు ఖర్చు చేయడం లేదని విచారం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని యల్లనూరు రహదారి చిత్రావతిపై శాశ్వత ప్రాతిపదికన ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గం సిపిఐ కార్యదర్శినారాయణ స్వామి, స్థానిక రైతులు రామచంద్రారెడ్డి, రమేష్, సుబహాన్, వెంకటనారాయణ, శ్రీరాములు, కృష్ణయ్యా, ఓబులేసు, ప్రసాద్, రామాంజి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాలకు టిఎస్ఆర్టీసి ప్రత్యేక ప్యాకేజీ

### ప్రారంభించిన ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

**హైదరాబాద్, సెప్టెంబరు, 2, ప్రభాతవార్త :** తెలంగాణలోని పర్యాటక ప్రదేశాలు, ప్రకృతి అందాలను వీక్షించేందుకు టీఎస్ఆర్టీసి ప్రత్యేక ప్యాకేజి ప్రకటించింది. హైదరాబాద్ ఎంజీబీఎస్ బస్టాండు, జేబీఎస్ ప్రధాన బస్టాండుల నుంచి పోచంపాడు, పొచ్చెర, కుంటాల జలపాతాలకు బస్సు సర్వీసులను సంస్థ ఛైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక రంగాలను మరింత అభివృద్ధి చెందే విధంగా ఆర్టీసి సంస్థ నేరుగా పర్యాటక ప్రదేశాలకు బస్సు సర్వీసులను నడపడం జరుగుతుందన్నారు. విహార యాత్రలు చేసే వారికి అనువుగా ఆర్టీసి బస్సు సౌకర్యాలు అందించడం జరుగుతుందనీ, ప్రజలంతా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోచంపాడు, పొచ్చెర, కుంటాల జలపాతాలకు ప్రత్యేకంగా బస్సులు కేటాయించామనీ, ఈ బస్సులు హైదరాబాద్ ఎంజిబిఎస్ నుంచి ఉదయం 5 గంటలకు బయల్దేరి నేరుగా పర్యాటక ప్రదేశాలకు ప్రయాణికులను చేర్చడం జరుగుతుందన్నారు. మొత్తం మూడు ప్రదేశాలకు ఒక్కొక్కరికి పెద్దలకు రూ.1099, పిల్లలకు రూ.599 చార్జీగా నిర్ణయించడం జరిగిందన్నారు. టికెట్లు బుక్ చేసుకోవడానికి టీఎస్ ఆర్టీసి వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కాగా, విజయవాడ, బెంగళూరు వెళ్లే గరుడ ప్లస్ బస్సు చార్జీలు 10 శాతం తగ్గిస్తున్నట్లు టీఎస్ఆర్టీసి ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. ప్రయాణికుల సౌలభ్యం, ప్రజా రవాణా సౌకర్యంను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

## హైదరాబాద్ సమీపంలో రూ.200 కోట్లతో రాధాకృష్ణ మందిరం నిర్మిస్తాం

### మంత్రి ఇంద్రకరణ్‌కు ఇస్కాన్ ప్రతినిధుల వినతి


**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** హైదరాబాద్ సమీపంలో రూ.200 కోట్ల వ్యయంతో రాధాకృష్ణ మందిరం నిర్మించాలని ఇస్కాన్ ప్రతిపాదించింది. 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించ తలపెట్టిన ఈ మందిర నిర్మాణానికి భూమిని కేటాయించాలని మంత్రి ఇంద్రకరణ్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం ఇస్కాన్ ప్రతినిధులు అరణ్య భవన్‌లో మంత్రిని కలసి వినతిపత్రం సమర్పించారు. హైదరాబాద్‌కు సమీపంలో సంగారెడ్డి జిల్లాలో సాధారణ ధరకు లీజు పద్ధతిలో అనువైన స్థలాన్ని కేటాయించాలని మంత్రిని కోరారు. ఈ అంశాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళతానని ఆయన ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు.

# పర్యాటక ప్రాజెక్టుల బకాయిలపై దృష్టి సారించాలి



### ● పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు, 2, ప్రభాతవార్త :** పర్యాటక శాఖకు లీజుదారులు చెల్లించాల్సి న వాస్తవ బకాయిలపై నివేదిక సమర్పించాలని ఆ శాఖ అధికారులను మంత్రి శ్రీనివాసగౌడ్ ఆదేశించారు. లీజులు చెల్లించకుండా న్యాయస్థానాలలో కేసులు వేసి తాత్సారం చేస్తున్న సంస్థలపై చర్యలు తీసుకో వాలనీ, వివిధ కోర్టులలో న్యాయ వివాదాలతో ఉన్న కేసులు వెంటనే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం పర్యాటక శాఖ పరిధిలో ఉన్న పిపిపి పద్ధతిలోని టూరిజం ప్రాజెక్టుల బకాయిలపై సమీక్ష నిర్వహించారు. పర్యాటక శాఖకు రూ.15 బకాయి పడిన స్నో వరల్డ్‌ను సీజ్ చేయడం జరిగిందని అధికారులు మంత్రికి వివరించగా, స్నో వరల్డ్‌ను పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కొనసాగించాలన్నారు. సమీక్షలో వివిధ పత్రికలలో పర్యాటక శాఖకు చెల్లించాల్సి న రూ.234 కోట్లు బకాయిలు ఉన్నట్లు వచ్చిన వార్తలలో వాస్తవం లేదని పర్యాటక శాఖ ఉన్నతాధికారులు మంత్రికి వివరించారు. కాగా, ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఫుడ్ ఫెస్టివల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు టూరిజం రంగంలో అద్భుతమైన పనితీరును ప్రదర్శించిన సంస్థలకు ప్రోత్సాహకాలు అందజేయాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు.



# సురేందర్‌రెడ్డితో కొత్త ప్రాజెక్టు

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నిర్మాత రామ్ తాళ్లూరి తన ప్రాజెక్టును ప్రకటించి రెండేళ్లు అయినా ఎలాంటి అప్‌డేట్ రాలేదు. తాజాగా శుక్రవారం రామ్ తాళ్లూరి ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇంకా కొనసాగుతున్నట్టు ధృవీకరించారు.. ఈ ప్రాజెక్టు తప్పకుండా ఉంటుందని, ఆయన ట్విట్టర్‌లో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.. ఈచిత్రానికి సురేందర్‌రెడ్డి దర్శకత్వం వహిస్తారని, కగా సురేందర్‌రెడ్డి అక్కినేని అఖిల్ ఏజెంట్ మూవీ చేసిన తర్వాత ఇది ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ వార్త పవన్ అభిమానుల్లో సంతోషం నింపింది..కాగా ఈచిత్రానికి ప్రముఖ రచయిత వక్కంతం వంశీ స్క్రిప్టును అందించబోతున్నారు.. ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈచిత్రానికి సంబంధించిన మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో ప్రకటించబోతున్నారు.

## పవన్‌కు సూపర్‌స్టార్ బర్త్‌డే విషెస్

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ బర్త్‌డే సందర్భంగా శుక్రవారం సూపర్ స్టార్ మహేష్‌బాబు తెలిపిన విషెస్ అభిమానులకు ఒక సూపర్ పవర్



విషెస్‌లా మారాయి.. పవన్‌కు జన్మ దిన శుభాకాంక్షలు తెలియ జేస్తూ,, పవన్‌ఎపుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. దీంతో మహేష్ పెట్టిన ట్వీట్ సోషల్ మీడియాలో సెన్సేషనల్ రెస్పాన్స్‌తో వైరల్‌గా మారింది.. ఇద్దరు హీరోల అభిమానులుఆనందం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో భారీషెడ్యూల్ స్టార్ట్



మెగాస్టార్ చిరంజీవి, టాలెంటెడ్ దర్శకుడు బాబీ (కెస్ రవీంద్ర), మోస్ట్ హ్యాపెనింగ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ క్రేజీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటునన మోస్ట్ అవైటెడ్ మూవీ మెగా 154.. మాస్ మహారాజా రవితేజ ఈచిత్రంలో పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించిన కీలక భారీ షెడ్యూల్ షూటింగ్ శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. టీం మొత్తం కొత్త షూటింగ్ షెడ్యూల్‌లో పాల్గొన్నారు. కీలకమైన సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నారు. మెగా 154 ప్రతిష్టాత్మకం గా రూపుదిద్దుకుంటోంది.. తన అరాధ్యదైవం మెగాస్టార్ చిరంజీవిని డైరెక్టు చేయటంతో దర్శకుడు బాబీ కల నిజమైనట్టయ్యింది.. మెగాస్టార్ చిరంజీవి వీరాభిమాని బాబీ మునుపెన్నడూ చూడని మాస్ అప్పీలింగ్, పవర్ ప్యాక్డ్ పాత్రలో మెగాస్టార్‌ను చూపించబోతున్నారు. అన్ని కమర్షియల్ హంగులతో కూడిన మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రంలో చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తుండగా, జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మెగా 154కోసం ప్రముఖ నటులు, అత్యున్నతస్థాయి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. సుష్మిత కొణిదెల కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు.. 2023 సంక్రాంతి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..



## హరనాథ్ జీవితచరిత్ర 'అందాల నటుడు' ఆవిష్కరణ

పాతసినిమా కాలంలో అప్పటి అమ్మయిల కలల రాకుమారుడుగా పేరుతెచ్చుకున్న తెలుగు హీరో బుద్ధరాజు హరనాథ్‌రాజు . 1936 సెప్టెంబర్ 2న తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం మండలంలోని రాపర్తి గ్రామంలో జన్మించారు.. చెన్నైలో పాఠశాల విద్యనుపూర్తిచేసి కాకినాడలో సిఆర్ కళాశాలలో బిఎ డిగ్రీ పూర్తిచేశారు.. ఆయన తన కెరీర్‌లో తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, బెంగాలీ, భాషల్లో కలిసి సుమారు 167 చిత్రాల్లో నటించారు. హరనాథ్ 1989 నవంబర్1 కన్ను మూశారు. కాగా హరనాథ్ జీవిత చరిత్రను 'అందాల నటుడు' పేరుతో ఆయన వీరాభిమాని, అరాధకుడు డాక్టర్ కంపల్లి రవిచంద్రన్ రచించారు. అరుదైన ఫొటోలు, ఎవరికీ అంతగా తెలియని ఆసక్తికరమైన విషయాలతో ఈ పుస్తకాన్ని అందంగా తీర్చిదిద్దారు.. హర నాథ్ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం హరనాథ్ కుమార్తె జి.పద్మజ,అల్లుడు జివిజి రాజు (చిత్ర నిర్మాత తొలి ప్రేమ, గోదావరి) , మనుమలు శ్రీనాథరాజు, శ్రీరామ్‌రాజు సమక్షంలో నటశేఖర, సూపర్‌స్టార్ కృష్ణ ఆయన నివాసంలో విడుదల చేశారు. హరనాథ్ కుమారుడు, గోకులంలో సీత, రాఘవేంద్ర చిత్రాల నిర్మాత బి.శ్రీనివాస్ రాజు, కోడలు మాధురి, మనుమరాండ్రు శ్రీలేఖ, శ్రీహరి చెన్నైలో నివాసం ఉంటున్నారు. పుస్తకం విడుదల సందర్భం గా సూపర్‌కృష్ణ తన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తాను, హరనాథ్ కలిసి పలు చిత్రాల్లో నటిం చామని తెలిపారు. ఆయన నిజమైన అందాల నటుడని, అలాగే మంచి మనసున్న వ్యక్తి అని కొనియాడారు. అంతేకాకుండా తాను హీరోగా హరనాథ్ మా ఇంటి దేవత అనే చిత్రాన్ని కూడ నిర్మించారని తెలిపారు. ఇదిలా ఉండగా నటరత్న ఎన్టీఆర్ దర్శకత్వం వహించిన 'సీతారామ కల్యాణం' చిత్రంలో.. శ్రీ సీతారాముల కల్యాణం చూదము రారండి.. అనే పాటలో హరనాథ్ శ్రీరాముడిగా కన్పించిన రూపం తెలుగు ప్రేక్షకుల జ్ఞాపకాల్లో చిరస్థాయిలో నిలిచిపోతున్న సంగతి తెలిసిందే.

# మీసం తిప్పి బరిలోకి...

పవన్‌కల్యాణ్ హీరోగా, క్రిష్ జాగర్లమూడి రూపొందిస్తున్న చిత్రం హరిహర వీరమల్లు.. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత ఎఎం రత్నం సమర్పణలో ఈచిత్రం రూపొందుతోంది..నిర్మాత దయాకర్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 2 పవన్‌కల్యాణ్ పుట్టినరోజు కానుకగా పవర్ గ్లాన్స్ పేరుతో ఓ పవర్‌ఫుల్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. తాజాగా విడుదలైన పవర్ గ్లాన్స్ ఈచిత్రంపై అంచనాలను ఎన్నో రెట్లు




పెంచేలా ఉంది.. 17వ శతాబ్దపు నాటి మొఘలాయిలు, కుతుబ్‌షాహీల శకం నేపథ్యంలో జరిగే కథతో, అద్భుతమైన విజువల్ ఫీస్ట్‌గా ఈ చిత్రం రూపొందుతోంది.. ఈ ప్రచార చిత్రంలో వీరమల్లుగా పవన్ స్క్రీన్ ప్రెజెనన్స అత్యున్నత స్థాయిలో ఉంది. మీసం తిప్పి , కథన రంగంలో అడుగుపెట్టి, మల్లయోధులను మట్టి కరిపిస్తూ శక్తివంతమైన యోధుడుగా దర్శనమిచ్చారాయన.. ఇక ఆయన తొడగొట్టే షాట్ అయితే అభిమానులకు పూనకాలు తెప్పించేలా ఉంది. ఎంఎం కీరవాణి అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్‌తో ఎప్పటిలాగే ప్రశంసనీయంగా ఉంది..

# ఇంకొన్ని గొప్ప కథలు ప్లాన్...



అభిషేక్‌అగర్వాల్ ఆర్ట్స్, దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి కలిసి ఈ ఏడాది 'కాశ్మీర్ ఫైల్స్' బ్లాక్ బస్టర్‌ను అందించారు.. ఈ విజయం ఇచ్చిన ఉత్సాహంతో అభిషేక్ అగర్వాల్, వివేక్ రంజన్ అగ్నిహోత్రి ఇపుడు ఇంకొన్ని గొప్ప కథలను చెప్పటానికి ప్లాన్ చేస్తున్నారు.. వినాయక చవితి సందర్భంగా ఈ విజయవంతమైన కాంబినేషన్‌లో తదుపరి చిత్రాలను సమర్పించనున్న అభిషేక్ తండ్రి తేజ్‌నారాయణ్ అగర్వాల్ సమక్షంలో ఇరు నిర్మాణ సంస్థలు అగ్రిమెంట చేసుకున్నారు. వారి మునుపటి సినిమాలమాదిరిగానే బ్యానర్‌లో వచ్చే తదుపరి చిత్రాలు కూడ భారతదేశంలోమూలాల్లో నిజమైన ,నిజాయితీ, మానవత్వంకు సంబంధించిన కథల ఆధారంగా ఉండబోతున్నాయి..ఈ సందర్భంగా మన అందమైన దేశంలోని ప్రజలకు మన మాతృభూమి గురించి కథలు చెప్పటానికి ఐయామ్ బుద్ధ, వివేక్ అగ్నిహోత్రి, పల్లవి జోషితో కలిసి మరో ఉత్తేజకరమైన ప్రయాణానిన ప్రారంభించాం..జైహింద్ అంటూ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ తెలిపింది..

# 'ప్రిన్స్' ఫస్ట్ సింగిల్ ....

శివకార్తికేయన్ హీరోగా టాలెంటెడ్ దర్శకుడు అనుదీప్ కెవి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కుతున్న చిత్రం ప్రిన్స్.. కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. మారియా ర్యాబో షప్క హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం ఇండియాలోని పాండిచ్చేరి, లండన్ నేపథ్యంలో తెరకెక్కుతోంది.. ఈచిత్రం మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ఫస్ట్‌సింగిల్ బింబిలిక్కి పిలాపి డ్యానన్స



నెంబర్‌తో గ్రాండ్‌గా ప్రారంభించింది యూనిట్.. సంగీత సంచలనం తమన్ ఈ పాటను తనదైన స్టైయిల్‌లో మాస్ బీట్స్ డ్యాన్స నెంబర్‌గా కంపోజ్ చేయగా, శివకార్తికేయన్ ఈ పాటకు చేసిన డ్యాన్స్‌మూమెంట్స్ నెక్ట్స్ లెవల్‌లో ఉన్నాయి.. ఈ పాటను చూస్తుంటే థియేటర్‌లో ఫ్యాన్స్ విజిల్స్ వేయటం ఖాయం అన్పిస్తోంది..మారియా తన సూపర్‌లుక్స్, స్టైలిష్ డ్యానన్స్‌తో ఆకట్టుకుంది.. నారాయణ్‌దాస్ నారంగ్ ఆశీస్సులతో సునీల్‌నారంగ్, డి.సురేష్‌బాబు, పుస్కుర్ రామ్మోహన్‌రావు సంయుక్తంగా శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి, సురేష్ ప్రొడక్షన్స్,శాంతి టాకీస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.సోనాలి నారంగ్ సమర్పిస్తున్నారు. అరుణ్ విశ్వ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# 'ఒకే ఒక జీవితం' ట్రైలర్



ప్రామిసింగ్ హీరో శర్వానంద్ డిఫరెంట్ జోనర్స్ సినిమాలు చేయటంలో తన వైవిధ్యాన్ని చాటుతున్నారు. ఆయన కెరీర్‌లో 30వ చిత్రంగా తెరకెక్కిన వైవిధ్యమైన చిత్రం ఒకే ఒక జీవితం... సైన్స్‌ఫిక్షన్ నేపథ్యంతో డిఫరెంట్‌కాన్సెప్ట్, స్క్రీన్‌ప్లే, మరీ ముఖ్యంగా తల్లీ కొడుకుల బంధం పరంగా ఒకే ఒక జీవితం విలక్షణమైన చిత్రంగా రాబోతోంది.. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు... ఆ ద్విభాషా చిత్రం ట్రైలర్‌ను తెలుగు, తమిళ, రెండు భాషల్లో విడుదల చేశారు.. ట్రైలర్ కథాంశాన్ని భావోద్వేగ సంఘర్షణను, విజువల్స్‌ను ఉన్నత సాంకేతిక నైపుణ్యం చూపుతోంది.. ఈ కథ పెద్ద కలలు కనే యంగ్ మ్యూజీషియన్‌కు సంబంధించినది.. అతని జీవితంలో జరిగిన ఒక వ్యక్తిగత నష్టం అతన్ని కృంగదీస్తుంది.. తనకు మద్దతుగా గర్ల్‌ఫ్రెండ్ రీతూవర్మ ఉన్నప్పటికీ, అతను ఒంటరి, వెలితిని భావిస్తాడు.. టైం మిషన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త (నాజర్) రూపంలో జీవితం అతనికి మరొక అవకాశాన్ని ఇస్తుంది. గతం చాలా ఉద్వేగభరితమైనది.. అదే సమయంలో విషాదకరమైనది ..అతను రెండో అవకాశాన్ని ఎలా ఉపయోగించుకున్నాడు అనేది కథలో కీలకంగా ఉండనుంది.. ఈ పాత్రను శర్వా చాలా అద్భుంతంగా పోషించారు.. శర్వానంద్ తల్లిగా ప్రముఖ నటి అమల అక్కినేని కన్పించబోతున్నారు.. రీతూవర్మ కూల్‌గా కన్పించగా, వెన్నెల కిశోర్, ప్రియదర్శి మరో ప్రధాన ఆకర్షణగా నిలిచారు. శ్రీకార్తీక్ తన రచయిత, దర్శకుడిగా మంచి మార్కులు తెచ్చుకున్నారు. కథ,కథనం అద్భుతంగా ఉన్నాయి.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాతలు ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు ఈచిత్రాన్ని భారీగా నిర్మించారు. ఈనెల 9న ఈచిత్రం థియేటర్లలో విడుదలకానుంది..తమిళంలో కణం పేరుతో ఏకకాలంలో విడుదల కానుంది..

# ఆర్ఆర్ఆర్ జపాన్ స్పెషల్ పోస్టర్



పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ ఆర్ఆర్ఆర్ చిత్రం ఎంతటి సంచలనం సృష్టించిందో తెలిసిందే.. రామ్‌చరణ్, ఎన్టీఆర్‌లతో ఎస్ఎస్ రాజమౌళి ఈచిత్రాన్ని మల్టీస్టారర్ మూవీగా తెరకెక్కించిన విషయం తెలిసిందే.. ఈచిత్రం భారీగా రిలీజై ఘన విజయం సాధించింది.. కాగా ఈసినిమా జపాన్ వెర్షన్‌పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. తాజాగా అక్కడి ఫేమస్ గేమ్‌డిజైనర్‌కొజిమ హిడియో ఆర్ఆర్ఆర్‌పై డిజైన్ చేసిన ఓ స్టన్నింగ్ పోస్టర్ ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. హీరోలు చాలా డిఫరెంట్ లుక్‌లో కన్పిస్తున్నారు.. కాగా జపాన్‌లో అక్టోబర్21న గ్రాండ్‌గా ఈచిత్రం విడుదల కాబోతోంది..




# 'రామ్ మోహన్ కంచుకొమ్మల'



ముకుంద మూవీస్ పతాకంపై సి.కల్పన నిర్మిస్తున్న వైవిధ్యభరిత మహిళా చిత్రం 'రామ్ మోహన్ కంచుకొమ్మల'. సెన్సార్ సహా అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రంతో రామ్‌మోహన్ కంచుకొమ్మల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఆయనే ముఖ్యపాత్రధారి.. దివ్యకీర్తి, గరిమాసింగ్, నైనిక, వరాల బాబు, సంతోష్, సతీష్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈనెల 16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. దర్శకుడు, ముఖ్య పాత్రధారి రామ్‌మోహన్ కంచుకొమ్మల మాట్లాడుతూ, అమ్మాయిలపై జరిగే అఘాయిత్యాల నేపథయంలో వారిలో స్ఫూర్తి నింపేలా ఈ చిత్రాన్ని రూపొందించామని తెలిపారు. సింగిల్ కట్ చెప్పకుండా ఎ సర్టిఫికెట్‌తో సెన్సార్ పూర్తయిందన్నారు. ఈనెల 16న సుమారు 100 థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.. దేవిప్రియ,రిషిత, మైత్రి మహేశ్వరి, ఆపిల్ బాబు, త్రిమూర్తులు నటిస్తున్నారు..

# దీపావళికి 'ధమ్కీ' ఫస్ట్‌లుక్



విశ్వక్‌సేన్ హీరోగా మాత్రమే కాకుండా దర్శకత్వం కూడ వహించిన సంగతి తెలిసిందే.. ఫలక్‌నుమా దాస్‌తో అది నిరూపితమైంది.. అది ఎంత పెద్దహిట్ అయ్యిందో తెలిసిందే. ఇపుడాయన తన తదుపరి చిత్రం దాస్ కా ధమ్కీకి దర్శకత్వం వహిస్తున్నారు.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్సేన్స్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ కథ, మాటలు అందించారు. ఈచిత్రంలో నివేదా పేతురాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. దాస్‌కా ధమ్కీ రోమ్ కామ్ , యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది.. ఇది తెలుగు ప్రేక్షఖులకు కొత్త అనుభూతిని ఇస్తుందని తెలుస్తోంది. ఇందులో చాలా కొత్త రకమైన థ్రిల్స్ ఉన్నట్టు తెలిసింది. 95 శాతం చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. బ్యాలెన్స్‌పార్ట్‌లో ఈ వారంలో ముగించనున్నారని తెలిసింది.. ప్రస్తుతం సారధి స్టూడియోస్‌లో వేసినభారీ సెట్‌లో షూటింగ్‌జరుగుతోంది.. దీపావళికి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసి ప్రమోషన్స్‌ను ప్రారంభించనున్నారు.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈచిత్రంలో రావు రమేష్, హైపర్ ఆది, రోహిణి, పృధ్వీరాజ్‌లు కీలకపాత్రల్లో కన్పించనున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు.

# పోలీసు ఉద్యోగమంటే ఓ సవాలు..



'పోలీసు ఉద్యోగమంటే ఓ సవాలు.. అన్యాయాల్ని మట్టుబెట్టాలన్న కసి.. ఇలాంటి ఉద్యోగానికి మహిళలు పనికి రారు.. అయినా ఇలాంటి కఠినమైన వృత్తిలో నువ్వు ఎక్కువ కాలం కొనసాగలేవు..' పోలీసు వృత్తిని ఎంచుకున్నప్పుడు బంధువులు, సమాజం నుంచి మనీషా ఎదుర్కొన్న మాటలివి. ఆమె తండ్రి సింధ్ ప్రావిన్స్‌లోని జకోబాబాద్‌లో వ్యాపారం చేసేవారు. అయితే మనీషకు 13 ఏళ్లున్నప్పుడే తండ్రి చనిపోవడంతో.. కుటుంబ భారమంతా తల్లిపైనే పడింది ఆమెతో పాటు తన ముగ్గురు అక్కలు, తమ్ముడిని తన తల్లే కష్టపడి చదివించిందని చెబుతున్నారు మనీష.

**డాక్టర్ కావాలనుకొని...** మనీషది మధ్యతరగతి కుటుంబమే అయినా.. సంప్రదాయ విలువలకు, చదువుకు ప్రాధాన్యమిచ్చే ఫ్యామిలీ. ఈ క్రమంలోనే ఆమె ముగ్గురు అక్కలు వైద్య వృత్తిలో స్థిరపడ్డారు. తమ్ముడు కూడా ప్రస్తుతం మెడిసిన్ చదువుతున్నాడు. ఇలా వాళ్ల స్ఫూర్తితో తానూ వైద్యురాలు కావాలనుకుంది మనీష. కానీ మనమొకటి తలిస్తే.. విధి మరొకటి తలచినట్లు.. ఒకే ఒక్క సంఘటనతో తన నిర్ణయాన్ని మార్చుకున్నానంటోందామె. చిన్న వయసు నుంచి నేను, నా ముగ్గురు సోదరీమణులు ఒక రకమైన సంప్రదాయ వాతావరణంలో పెరిగాం. ఆడపిల్లలు ఆసక్తి ఉంటే ఉన్నత చదువులు చదువుకోవచ్చు. కానీ టీచర్, డాక్టర్.. వంటి రంగాల్లో మాత్రమే స్థిరపడాలని చెప్పేవారు. ఆ మాటలే మాలో బలంగా నాటుకుపోయాయి. అందుకే మేమంతా డాక్టర్ వృత్తిలోకి వెళ్లాలనుకున్నాం. నేను తప్ప మిగతా నలుగురు తోబుట్టువులు ఇదే రంగంలో ఉన్నారు. అయితే నేనూ ఎంబిబిఎస్ ప్రవేశ పరీక్ష రాశాను. కానీ ఒక్క మార్కుతో అర్హత సాధించలేకపోయా. చాలా బాధనిపించింది. అదే సమయంలో కసి కూడా పెరిగింది. ఈ క్రమంలోనే వైద్య వృత్తి కాకుండా పురుషాధిపత్యం ఉన్న పోలీస్ వ్యవస్థలోకి వెళ్లాలనిపించింది. ఈ ఆలోచనే నా జీవితాన్ని మలుపు తిప్పింది.' అంటూ చెప్పుకొచ్చింది సూపర్ కాప్.

**వాళ్ల మాటలు తప్పని నిరూపిస్తా....** 'సింధ్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ పరీక్షలు' రాసి.. 468 మంది అభ్యర్థులతో పోటీ పడి 16వ ర్యాంక్ సంపాదించిన మనీషా.. పాకిస్థాన్ పోలీస్ శాఖలో డిఎస్పీగా ఎంపికైన తొలి హిందూ మైనార్టీ మహిళగా ఘనత సాధించింది. ప్రస్తుతం శిక్షణలో ఉన్న ఆమెకు. నేరాలు ఎక్కువగా జరిగే ల్యారి అనే ప్రాంతంలో పోస్టింగ్ ఇచ్చారు. ఈ రంగంలోకి మరింత మంది మహిళలు వచ్చేలా స్ఫూర్తి నింపుతానంటోంది మనీషా. మన సమాజంలో మహిళల్ని లక్ష్యంగా చేసుకొని ఎంతోమంది నేరాలకు పాల్పడుతున్నారు. వారికి రక్షణ కవచంగా ఓ మహిళ ఉంటే బాగుంటుందనేది నా భావన. నేను పోలీస్ రంగంలోకి అడుగుపెట్టడానికి ఇదీ ఓ కారణమే! వృత్తిలో చేరాక పోలీస్ వ్యవస్థలో లింగ సమానత్వానికి కృషి చేస్తా. మరింత మది ఈ వృత్తిలోకి వచ్చేలా మహిలల్లో స్ఫూర్తి నింపడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తా. నేను పోలీస్ వృత్తిలో చేరతానప్పుడు మా బంధువులు, చుట్టుపక్కల వాళ్లు.. 'మాటలు తప్పు అని నిరూపించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి.. ' అంటూ తన పవర్‌ఫుల్ మాటలతోనూ మహిళల్లో స్ఫూర్తి నింపుతోంది పోలీసాఫీసర్. అంతే కాదు.. మనీషాకు టీచింగ్ నైపుణ్యాలూ ఉన్నాయి. ఈ క్రమంలోనే వీలు చిక్కినప్పుడల్లా అక్కడి విద్యార్థులకు పలు అంశాలపై పాఠాలు కూడా చెబుతుంటారామె. ❑

విదేశాల్లో స్థిరపడిన ఎంతోమంది భారతీయులు అత్యున్నత పదవుల్ని అధిరోహిస్తూ చరిత్ర సృష్టిం చడం పరిపాటే! అయితే పాకిస్థాన్ వంటి పురుషాధిపత్యం ఉన్న దేశంలో మహిళలు అరుదైన రంగాల్లో రాణించడమే గొప్పనుకుంటే.. ఓ హిందూ మహిళ పోలీసు అధికారిగా బాధ్యతలు చేపట్టమంటే చరిత్రనే చెప్పాలి. అలాంటి అరుదైన ఖ్యాతిని తన పేరిట లిఖించుకుంది 26 ఏళ్ల మనీషా రోపేటా. 'సింధ్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ పరీక్ష'లో 16వ స్థానంలో నిలిచిన ఆమె.. పాక్ పోలీస్ శాఖలో డిఎస్పీగా ఎంపికైన తొలి హిందూ మైనార్టీ హిళగా ఘనత సాధించింది. విద్యావంతుల కుటుంబంలోనే పుట్టి పెరిగినా.. ఆడపిల్లగా సమాజం నుంచి పలు రకాలుగా వివక్ష ఎదుర్కొని ఈ స్థాయికి చేరిందామె. ఈనేపథ్యంలో ఈ సూపర్ కాప్ కథేంటో తెలుసుకుందాం...

# మలి వయసులో మరింత అనుబంధం..

**మలి వయసులోకి అడుగుపెట్టేటప్పటికే దంపతుల మధ్య బంధం గట్టిగా ఉంటే, అది వారి జీవితాంతం నిలబడుతుందంటున్నారు నిపుణులు. అటువంటి అనుబంధం ఉన్న వారు పాటించే నియమాలను చెబుతున్నారిలా..**



వివాహబంధంలోకి అడుగుపెట్టిన తర్వాత ఒకరి కోసం మరొకరు మారడం అత్యవసరం. ఎవరి అభిరుచులు వాళ్లకున్నా కూడా.. ఎదుటివారి కోసంకొన్నింటిని మార్చుకోవడం మరికొన్నింటిని వదిలేయడం కూడా మంచిదే అవుతుంది. అది అవతలి వారిపై ప్రేమను సూచిస్తుంది. దంపతుల్లో భాగస్వామి గురించి ఆలోచించే వారు తమను మార్చుకోవడానికి వెనుకంజ వేయరు. అయితే దాన్ని అవతలివారు విలువగా స్వీకరించాలి. కాలం గడిచేకొద్దీ ఒకరి అలవాట్లు మరొకరికి, అలాగే ఎదుటి వారి అభిరుచులు ఇవతలివారికి వస్తాయి. ఇలా ఒకరు మరొకరిగా మారిపోతారు. కొన్నాళ్లకు ఇద్దరూ ఒక్కటే అనే భావనలోకి అడుగుపెడతారు ఇటువంటివారి మధ్య బంధం మలివయసులోనే నూరేళ్ల ముడిపడినట్లు అవుతుంది.

**సమానమై...** మూడు ముళ్ల బంధం తర్వాత ఇరువురికీ భేదాభిప్రాయాలు ఉండటం సహజం. వాటిని ఎదుటివారికి వివరించడం, వాటిపై అవగాహన కలిగించడం వంటివి తెలిసినవారు వివాహ బంధంలో తమకంటూ విలువను నిలుపుకొంటారు. భాగస్వామికి తన ఆలోచనలను అర్థమయ్యేలా చెప్పనగలిగిన వారే అవతలివారి భావాలకూ విలువనిస్తారు. అప్పుడే అభిప్రాయభేదాలను ఎలా సమన్వయం చేయాలి. ఎలా పరిష్కరించుకోవాలి అనేది ఇరువురికీ తెలుస్తుంది. ఇద్దరిలో ఎక్కువ, తక్కువ అనే భేదాలు దూరమై. సమానమే అనుకుంటారు. ఇది వారిని పరిపక్వతతో కూడిన బంధంతో ముడిపడేలా చేస్తుంది. ఛాలెంజ్‌గా... మలి వయసులోకి అడుగుపెడితే రానున్న శారీరక సమస్యలను ముందు నుంచే దంపతుల్దిరూ ఛాలెంజ్‌గా తీసుకుంటారు. వాటిని అధిగమించడానికి సిద్ధంగా ఉంటారు. కలిసి వ్యాయామాలు చేయడం, మనసుకు నచ్చిన పుస్తకాలను కలిసి చదవడం, పర్యాటకప్రాంతాలను చుట్టిరావడం వంటివి చేస్తారు. స్నేహితులు, బంధువులకు తమ బంధంతో స్ఫూర్తినందిస్తారు. అనుబంధ రహస్యాలను చెప్పమంటూ అందరూ అడిగేలా మెలుగుతారు. ఒకరికొకరు గౌరవాన్ని ఇచ్చుకుంటూ, దాన్ని గర్వంగా భావిస్తూ జీవితం చివరివరకు ఒకరికొకరుగా అన్నట్లుగా ఉంటారు. ❑

## చెలి చిట్కా




నూనె మరకలు పడిన స్టౌవ్ మీద వెనిగర్ చల్లి రెండు గంటల తరువాత దూదితో రుద్దితే తెలిగ్గా శుభ్రపడుతుంది.

# అందమైన పగడం

పగడం ధరిస్తే.. పాజిటివ్ ఎనర్జీ అనుకోవడం పాత విషయం. ఇప్పుడు దాన్ని ఫ్యాషన్‌గా భావించడమే కొత్తదనం.నెక్‌లెస్‌లు, బ్రేస్‌లెట్లు, హారాలు, లోలాకులు.. పచ్చలతో కలిసిపోయినా, ముత్యాలతో కలిసి మురిపిస్తున్న పగడడాల అందం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.











# వానల్లో ఏం వేద్దాం !

వర్షాలు కురుస్తున్నప్పుడు ఏం దుస్తులు ధరించాలా అని చాలా ఆలోచిస్తాం. ఎందుకంటే ఎంత జాగ్రత్తగా ఉన్నా కాస్తో తడవకపోము.. ఎక్కడో అక్కడ బురద చిందకపోదు. మరి ఇది పెద్దవాళ్లకు మాత్రమే సమస్యా? కానే కాదు. పిల్లల విషయంలో ఇంకా ఎక్కువగా ఆలోచించాల్సిందే అంటున్నారు నిపుణులు. చెమ్మగా, తడితడిగా ఉండే ఈ వాతావరణంలో మూడేళ్లలోపు చిన్నారుల దుస్తులు వారికి వెచ్చదనాన్నిచ్చేలా ఉండాలి. వర్షంలో పిల్లలను తడవనివ్వకుండా జాగ్రత్తపడినా.. తేలికైన దుస్తులైతే వారికి మరింత సౌకర్యాన్ని ఇస్తాయి. బయటకు వెళ్లినప్పుడు వేసే అవుట్‌ఫిట్స్ ఎంపికలో మోకాళ్లపైకి ఉండే వాటికి ప్రాధాన్యమివ్వాలి. షార్ట్ ఫ్రాక్, నీలెంత్ ప్యాంటు, షార్ట్ లేదా స్కర్టు సౌకర్యంగా ఉంటాయి.

**వస్త్రం...** తరచూ పడే వర్షాల వల్ల వాతావరణం చల్లగా మారుతూనే ఉంటుంది. ఈ చల్లదనాన్నుంచి చిన్నారులకు వెచ్చదనాన్ని అందించేలా లైట్‌వెయిట్ కాటన్, రేయాన్ లేదా లినెన్ వంటివి ఎంచుకుంటే మంచిది. అంతేకాదు, బయటకెళ్లి వస్తే చాలు ఎంతో కొంత బురద చిందకుండా ఉండదు. ఆ మరకలు తేలికగా పోయి, త్వరగా ఆరే రింకిల్ ఫ్రీ కాటన్, రేయాన్ వస్త్రశ్రేణి అయితే మంచిది. అలాగే బయటికెళ్లినప్పుడు అనుకోకుండా వర్షపు చినుకులు పడినా పీల్చని దుస్తులు వేయాలి. నైలాన్ లేదా రేయాన్ నీటిని త్వరగా పీల్చవు. ఈ దుస్తులు పెద్దగా తడవవు. చినుకులు పడినప్పుడు ఆ తడి కిందకు జారిపోతుంది.



**టీ షర్ట్‌తో..** కాటన్ లేదా లినెన్ టీ షర్టులు ఈ సీజన్‌లో పిల్లలకు సౌకర్యంగా ఉంటాయి. లేత వర్ణాలైతే మురికి బురద త్వరగా కనబడతాయి. ఆకర్షణీయమైన, ముదురు వర్ణాలవి ఎంపిక చేస్తే చిన్నారులకు నప్పుతాయి. లైట్‌వెయిట్ కాటన్ డెనిమ్ గౌన్లు పిల్లలకు వెచ్చదనాన్ని అందిస్తూనే తేలికగానూ అనిపిస్తాయి. డాంగ్రీస్ లేదా గీతలు, ప్రింట్స్ ఉండే అవుట్‌ఫిట్స్ కూడా పిల్లలకు సరైన ఎంపిక. గడుగు, రెయిన్‌కోట్ వంటివి బ్యాగులో ఉంటే అవసరమైనప్పుడు చిన్నారు లకు వినియోగించొచ్చు. ఊలుతో అల్లే పోంఛాస్ వేస్తే వెచ్చదనాన్ని అందిస్తాయి. వర్షంలోనైనా తేలికగా నడవడానికి వీలు కల్పించే ఫ్లిప్-ఫ్లేప్స్ ఎంచుకోవాలి. ఇవైతే బురదలో జారిపోనివ్వవు. ❑

# నిమిషాల్లో వెండి మెరుపు



పూజల్లో వెండి వస్తువులనే ఉపయోగిస్తారు చాలా మంది. సమస్యల్లా.. వాటిని శుభ్రం చేయడంతోనే! పెద్దగా శ్రమ లేకుండా నిమిషాల్లో వాటిని మెరిపించేందుకు ఈ చిట్కాలను ప్రయత్నించండి..

- ఒక గాజు పాత్రకు లోపలి వైపున అల్యూమినియం ఫాయిల్ ఉంచండి. దానిఅలో మరిగించన నీటిని పోసి, ఆపై లిక్విడ్ డదిటర్జెంట్‌ను వేసి కలపండి. వెండి వస్తువులను దానిలో వేసి ఓ నిమిషం వదిలేయాలి.తర్వాత బయటికి తీసి గోరువెచ్చనినీటిలో రుద్ది కడిగితే సరి.
- లీటరు వేడినీటిలో అరచెక్క నిమ్మరసం, 3 టేబుల్ స్పూన్ల ఉప్పు వేసి, వాటిలో వెండి పాత్రలు, నగలు ఉంచండి. అయిదు నిమిషాలయ్యాక కాస్త రుద్ది కడిగితే మెరుపు తిరిగొస్తుంది.
- గాజు లేదా పింగాణి పాత్రలో అల్యూమినియం ఫాయిల్ మెరిసే వైపుని పైకి వచ్చేలా ఉంచి, నీటితో నింపాలి. లీటరు నీటికి అయిదు స్పూన్ల చొప్పున బేకింగ్ సోడా వేసి మరిగించాలి. దానిలో వెండి వస్తువులను వేసి అర నిమిషం ఉంచి తీయాలి.తర్వాత చల్లటి నీటితో కడిగేస్తే సరిపోతుంది. మరీ మొండిగా పట్టేసుంటే రెండోసారి తిరిగి చేయాలి. ఇతర మెటల్ పాత్రలను ఇందుకు వాడద్దు. రాళ్లు లేని వాటినే ఈ పద్ధతిలో శుభ్రం చేయాలి.
- మొక్కజొన్న పిండిలో తగినన్ని నీళ్లు కలిపి గట్టి పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని వెండి వస్తువులకు పట్టించి పూర్తిగా ఎండనివ్వాలి. ఆపై పేపర్ టవల్‌తో రుద్ది, కడిగితే మెరుస్తాయి.
- శానిటైజర్ కూడా మాయ చేయగలదు. పేపర్ టవల్‌పై కొన్ని చుక్కల శానిటైజర్ వేసి, దాంతో రుద్ది చూడండి. శుభ్రతతోపాటు మెరుస్తాయి కూడా.
- పాత బ్రష్‌పై టూత్‌పేస్ట్‌ను తీసుకోండి.దాంతో వెండి వస్తువులను వృత్తాకారంలో రుద్ది అయిదు నిమిషాలు పక్కన పెట్టేయండి. ఆపై చల్లటి నీటితో కడిగేస్తే తెలిగ్గా శుభ్రపడతాయి. వేడి నీటిలో డిటర్జెంట్ పౌడర్ కలిపి ఆ మిశ్రమంలో వెండి వస్తువులను
- నిమిషాలుంచి, కాస్త రుద్ది కడిగినా ఫలితం ఉంటుంది. ❑

# కొలాజెన్ క్యారెట్



**వయసు పెరిగేకొద్దీ ముఖంపై ముడతలు, గీతలు సాధారణమే. దీనికి క్యారెట్ మంచి పరిష్కారమంటున్నారు నిపుణులు.**

- క్యారెట్‌లో ఎ, కె,బి 6 విటమిన్లు, బయోటిన్, మినరల్స్, బీటా కెరోటిన్ గుణాలె క్కువ. దీన్ని రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే మదుమేహ ప్రమాదమండదు. పీచు యాసిడ్లను అదుపులో ఉంచడమే కాదు.. అజీర్తినీ నిరోధిస్తుంది.
- దీనిలో ఉండే కెరొటినాయిడ్స్, బయోయాక్టివ్ ఫ్లెవనాయిడ్లు కణాల ఆరోగ్యానికి చాలా మంచిది. నేరుగా తీసుకున్నా, ఉడికించి తీసుకున్నా చర్మానికి మంచిదే. విటమిన్ ఎ.. కణాలు, కొలాజెన్ ఉత్పత్తికీ సాయపడుతుంది. కళ్ల ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. విటమిన్ సి ఇమ్యూనిటీని పెంచుతుంది.
- క్యారెట్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం గుండె, మెదడు, మూత్రపిండాల ఆరోగ్యానికి చాలా మంచివి. రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఒత్తిడిని దూరంగా ఉంచడమే కాకుండా టాక్సిన్లను బయటికి పంపి కాలేయాన్నీ ఆరోగ్యంగా ఉంచుతాయి. ❑

# ఆర్తజన బాంధవుడు



శ్రీరాముడు మానవ సంస్కృతికి ఆదర్శమూర్తి తన శరణుజొచ్చిన వారిని ఎవరైనా ప్రీతితో చిరునవ్వుతో ఆహ్వానించడం శ్రీరాముని మంచి గుణం వనవాస సమయంలో భరతుడు సైన్యంతో వస్తుంటే అతని మనసత్వం సరిగ్గ గ్రహించక లక్ష్మణుడు శ్రీరాముని చేరి 'అన్నా భరతుడు మన పైకి యుద్ధానికి వస్తున్నాడు' అని చెబితే శ్రీరాముడు చిరునవ్వు నవ్వి 'లక్ష్మణా! నీ ఊహ తప్పు భారతుని



అంతరంగం నాకు తెలుసు దుడుకు స్వభావి అయినా ప్రేమ కలవాడు నువ్వే చూస్తావుగా' అంటున్నప్పుడు 'శరణు, శరణు అని శ్రీరాముని పాద రక్షలు శిరస్సున్న ధరించి శ్రీరాముని ముందు మోకరిల్లాడు. శ్రీరాముడు ఆప్యాయంగా చిరునవ్వుతో భరతుడిని లేవదీసి ఆలింగనం చేసుకున్నాడు. పితృవాక్య పరిపాలనయే నాకు ముఖ్యమని చెప్పి పంపించాడు అలా ఎందరు తనను శరణుజొచ్చినా, ఎంత మందిని రక్షించాడో లెక్క లేదు అహల్యాదేవిని శాప విముక్తురాలిని చేశాడు. సుగ్రీవునికి వాలికి వైరం తెలిసి, వాలిని సంహారించి సుగ్రీవునకు రాజ్యాన్ని ఇప్పించాడు రావణుని చేత అవమానం పాలై దేశ బహిష్కరణ పొందిన విభిషణునికి లంకాధిపత్యం ఇచ్చాడు. అను నిత్యం శ్రీరాముడినే తెలుస్తూ ఉన్న హనుమంతునికి తన పాదాల దగ్గర శాశ్వత స్థానం ఇచ్చాడు. అదే కోవలో శ్రీరాముడినే తెలుస్తూ ఉండే గోపన్నకు చెరసాల విముక్తి గావించాడు. రామ శ్రీరామ అని వేసుకుంటే ఆయన కనికరిస్తాడు. అందుకే శ్రీరామచంద్రుడు ఆర్తజన భాంధవుడు.

- కనుమ ఎల్లారెడ్డి.

ఆధ్యాత్మికం

# యుఎస్ ఓపెన్‌లో రఫేల్‌నాదల్ జోరు!





**న్యూయార్క్:** యుఎస్‌ఓపెన్2022లో భాగంగా నాలుగోరోజు పెద్దగా ఎలాంటి సంచలనాలు నమోదుకాలేదు. స్పెయిన్ బుల్ రాఫెల్ నాదల్ ప్రీక్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకున్నాడు. శుక్రవారం తెల్లవారుఝామున జరిగిన రెండోరౌండ్ మ్యాచ్‌లో నాదల్ ఇటలీకి చెందిన ఫాబియో ఫోగ్నినీని 2:6, 6:4, 6:2, 6:1 తేడాతో చిత్తుచేసి మూడో రౌండ్‌కు చేరాడు. తొలిగేమ్ ఓడిన అనంతరం నాదల్ రాకెట్ ఆతనిముక్కును చీల్చడంతో రక్తం కారింది. అయితే ఏమాత్రం లెక్కచేయని నాదల్ తర్వాత తనజోరును చూపించాడు. పవర్‌ఫుల్‌షాట్లతో విరుచుకుపడిన నాదల్ ప్రత్యర్థి ఫోగ్నినీని వరుస సెట్లలో ఖంగు తినిపించాడు. ఇక 23వ గ్రాండ్‌స్లామ్ ఆందుకునేందుకు నాదల్ మరింత చేరువగా ఉన్నాడు. పురుషుల వరల్డ్ నంబర్3 కార్లోస్ అల్కరాజ్‌కూడా యుఎస్ ఓపెన్‌లో మూడో రౌండ్‌లోకి వచ్చాడు. అర్జంటీనాకు చెందిన రొరియాను 6:2, 6:2, 7:5తో ఓడించి ప్రీక్వార్టర్స్‌కు చేరాడు.

ఇక ఈసీజన్‌లో అల్కరాజ్‌కు ఇది 46వ విజయం. ఈక్రమంలోనే సిట్సిపాస్‌రికార్డును అధిగమించిన అల్కరాజ్ తొలిస్థానంలో నిలిచాడు. అక్కరాజ్ కేవలం తొమ్మిది మ్యాచ్‌ల్లోమాత్రమే ఓటమి చెందాడు. ఈసీజన్‌లో సిట్సిపాస్ 17 సార్లు ఓటమి చెందడం అల్కరాజ్‌కు కలిసొచ్చింది. ఇక మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్‌వన్‌గా ఉన్న ఇగా స్వియాటెక్ తనజోరు చూపించింది. రెండోరౌండ్‌లో అమెరికాకు చెందిన స్టీఫెన్స్‌ను స్వియాటెక్ 6:3, 6:2తో ఓడించి మూడోరౌండ్‌లోకి వచ్చింది. కాగా 2020, 2022లోస్వియాటెక్‌ఫ్రెంచ్‌ఓపెన్ విజేతగా నిలిచింది. మహిళలడబుల్స్‌విభాగంలో విలియమ్స్ సిస్టర్స్ సెరెనా, వీనస్ విలియమ్స్ పోరాటం తొలి రౌండ్‌లోనే ముగిసింది. ముందురోజు రాత్రిజరిగిన తొలిరౌండ్‌లో చెక్‌రిపబ్లిక్‌ద్వయం లూసీ హ్రాడెకా, లిండానోస్కోవాచేతిలో 7:6, 6:4తో విలియమ్స్ సిస్టర్స్ ఓటమి పాలయ్యారు. అయితే సింగిల్స్‌మాత్రంసెరెనా దుమ్మురేపింది. బుధవారం రాత్రి జరిగిన రెండోరౌండ్‌లో ప్రపంచ నంబర్2 అనెట్ కొంటావిట్‌నుచిత్తుచేసి ప్రీక్వార్టర్స్‌కు చేరింది.




## ఆసియా కప్‌లో బంగ్లాజట్టుకు షాక్!

**దుబాయి:** ఆసియాకప్ 2022నుంచి బ్యాటింగ్ బౌలింగ్ వైఫల్యంతో నిష్క్రమించిన బంగ్లాదేశ్ జట్టుకి మరోపంచ్‌కూడా పడింది. శ్రీలంకతోజరిగిన మ్యాచ్‌లో రెండు వికెట్ల తేడాతో చివరి ఓవర్‌లో బంగ్లాదేశ్ ఓటమి పాలయింది. ఈమ్యాచ్‌లో శ్రీలంక విజయానికి చివరి ఆరుబంతుల్లో ఎనిమిదిపరుగులు అవసరం అయితే స్పిన్నర్ మెహదీ హాసన్‌చేతికి కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ బంతినిచ్చాడు. మెమదీ హాసన్ ఓవరుకు సిద్ధం అవుతుంటే ఫీల్డ్ అంపైర్ అనిల్‌కుమార్‌చదరి ఆతడిని ఆపాడు. బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్ హాసన్‌ని పిలిచి 30 యార్డ్ సర్కిల్ వెలుపల ఉన్న ఐదుగురు ఫీల్డర్లలో ఒకరిని సర్కిల్‌లోపల ఫీలనఇడంగ్‌కి ఉంచాలని సూచించాడు. దాంతో తొలుత వాదించిన షకీబ్ తర్వాత విషయం ఆర్థమై కవర్స్‌లోని ఫీల్డర్‌ని సర్కిల్‌లోపలికి పిలిచాడు.

చివరి ఓవర్‌లో మెహదీ ఒత్తిడికి లోనయి శ్రీలంక మూడుబంతుల్లోనే విజయాన్ని సాధించింది. ఒకటి నోబాల్ ఉన్నప్పటికీ విజయం సాధించింది. 30 యార్డ్ సర్కిల్ వెలుపల ఎందుకు ఒక ఫీల్డర్‌ని అంపైర్ తగ్గించాడంటే బంగ్లాదేశ్ టీమ్ స్లోఓవర్ తప్పిదానికి పాల్పడిందని భావిస్తారు. 20వ ఓవర్‌ని స్టార్ట్‌చేసే సమయానికి రెండు ఓవర్లకి పట్టే మ్యాచ్‌సమయం వేస్ట్ అయింది. రెండు ఓవర్ల స్లోరేట్ తప్పిందం కింద 30 యార్డ్ సర్కిల్ వెలుపల పీల్డర్ల సంఖ్యని ఐదునుంచి నాలుగుకి అంపైర్‌కుదించాడు. జట్టుకి మ్యాచ్‌ఫీజులో 40శాతం జరిమానా విధిస్తూ మ్యాచ్‌రిఫరీ 24 గంటల్లోనే నిర్ణయం ప్రకటించే అవకాశం లేకపోలేదని క్రికెట్ ఫాన్స్ చెపుతున్నారు.

## ఇవేలంలో నీరజ్ జావెలిన్‌కు భారీ ధర

### రూ.1.5కోట్లతో కొనుగోలుచేసిన బిసిసిఐ



**న్యూఢిల్లీ:** భారత్ స్టార్ అథ్లెట్ నీరజ్‌చోప్రా టోక్యో ఒలింపిక్స్‌లో జావెలన్‌త్రో విభాగంలో స్వర్ణపతకం సాధించిన సంగతి తెలిసిందే. ఒలింపిక్స్‌లో అథ్లెట్ విభాగంలో తొలిపతకం వ్యక్తిగత విభాగంలో స్వర్ణం సాధించిన రెండో అథ్లెట్‌గా నిరజ్‌చోప్రా చరిత్ర సృష్టించాడు. తాజాగా ఆతడు టోక్యో ఒలింపిక్స్‌లో వాడిన జావెలిలన్‌ను ఈవేలంలో బిసిసిఐ భారీ ధరకు దక్కించుకుంది. నీరజ్‌జావెలిన్‌ను దాదాపు రూ.1.5 కోట్లు బిడ్‌తో బిసిసిఐ కొనుగోలుచేసింది. టోక్యో ఒలింపిక్స్ ముగిసిన అనంతరం భారత్ ప్రధాని టోక్యో ఒలింపిక్స్‌లోపతకాలుసాధించి తన నివాసానికి మర్యాదపూర్వకంగా ఆహ్వానించి అథ్లెట్లను ఘనంగా సత్కరించారు. ఈనేపథ్యంలోనే నీరజ్‌చోప్రా ప్రధానిమోడీకి ఒక జావెలిన్‌ను అందచేసాడు. దీనితోపాటు మరికొందరు అథ్లెట్లుకూడా తమ వస్తువులను ప్రధానిమోడీకి కానుకగా ఇచ్చాడు. పతకాలతో దేశప్రతిష్టను పెంచిన క్రీడాకారుల వస్తువులు వేలం వేయాలని ప్రధానినిర్ణయించారు. వేలంద్వారా వచ్చిన సొమ్మును నమామిగంగే కార్యక్రమానికి ఉపయోగించాలని ప్రధాని తీర్మానించారు.కాగా కోవిడ్ 19 తొలిదశలో బిసిసిఐ పిఎం కేర్‌ఫండ్స్‌కు రూ.50 కోట్లు విరాళం ఇచ్చి తన పెద్దమనసును చాటుకుంది. గత ఏడాది సెప్టెంబరు అక్టోబరులో నీరజ్ చోప్రా జావెలిన్‌తోపాటు మరికొందరు ఆటగాళ్లతకు చెందిన వస్తువులకు ఈవేలం నిర్వహించారు. చోప్రా జావెలిన్‌కు బిసిసిఐ 1.5 కోట్లు బిడ్‌వేసి దక్కించుకుంది. భవానిదేవి వాడినకరవాలానికి రూ.1.25 కోట్లుధర పలికింది. పారాలింపియన్‌సమిత్ ఆంటిల్‌జావెలిన్‌ను రూ.1.002 కోట్లకు మరొకసంస్థ దక్కించుకుంది.ఒలింపిక్స్ కాంస్యపతక విజేత లవ్లీనా బొర్గోహైన్ బాక్సింగ్ గ్లోవ్‌లను రూ.91 లక్షలకు కొనుగోలుచేసారు. మొత్తం ఈవేలానికి 8600 బిడ్లు వచ్చాయి. ఇటీవలే నీరజ్‌చోప్రా తాను స్వర్ణం గెలిచిన జావెలిన్‌ను లుసానే ఒలింపిక్ మ్యూజియానికి విరాళంగా ఇచ్చాడు. లుసానే ఒలింపిక్‌మ్యూజియం నిర్వాహకులు తమ ట్విట్టర్‌లో అధికారికంగాప్రకటించారు.

## ఆసియాకప్‌నుంచి జడేజా ఔట్, అక్సర్‌పటేల్ ఇన్!



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2022లో భారత్ జట్టుకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. సీనియర్ ఆల్ రౌండర్ రవీంద్రజడేజా గాయం కారణంగా టోర్నీకి దూరం అయ్యాడు. శుక్రవారం ఈ సమాచారం అధికారికంగా ప్రకటించిన భారత సెలెక్టర్లు ఆతని స్థానంలో ఆల్‌రౌండర్ అక్సర్‌పటేల్‌ను జట్టులోకి తెచ్చారు. ఆసియా కప్ 2022 కోసం జులైలో ప్రకటించిన జట్టులోకి స్టాండ్‌బై ప్లేయర్‌గా అక్సర్ పటేల్ ఎంపికైన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌తో గత ఆదివారం జరిగిన ఆసియాకప్ మ్యాచ్‌లో రవీంద్ర జడేజా బాధ్యతాయుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఈ మ్యాచ్‌లో రెండు ఓవర్లు వేసి 11 పరుగులే ఇచ్చిన జడేజా బ్యాటింగ్‌లో నంబర్ 4 స్థానంలోక్రీజులోకి వెళ్లి 29బంతుల్లో 35 పరుగులుచేసాడు. కెప్టెన్ రోహిత్‌సూచనలమేరకు ఆ మ్యాచ్‌లో చివరివరకూ క్రీజులో ఉన్న రవీంద్రజడేజా మిడిల్ ఓవర్లలో కోహ్లీతో స్లాగ్ ఓవర్లలో హార్ధిక్ పాండ్యాతోకలిసి కీలక భాగస్వామ్యాలుచేసాడు. పక్కావ్యూహంతో జడేజాని చివరివరకూ క్రీజులో ఉంచి పాకిస్థాన్‌పై భారత్ విజయం సాధించింది. అయితే హాంకాంగ్‌తోజరిగిన మ్యాచ్‌లో రవీంద్రజడేజాకి బ్యాటింగ్ అవకాశం రాలేదు. బౌలింగ్‌లోమాత్రం రవీంద్రజడేజా నాలుగు ఓవర్లువేసి కేవలం 15 పరుగులే ఇచ్చాడు. అలాగే ఒక వికెట్‌కూడా తీసాడు. భారత్ జట్టు ఆదివారం సూపర్4లో తలపడనున్నది. ఈ మ్యాచ్‌కి భారత్ ప్రత్యర్థిగా పాకిస్థాన్‌లేదా హాంకాంగ్ వచ్చే అవకాశం ఉంది. కానీ జడేజా మోకాలికి గాయమైందని అందుకే ఆతడు జట్టుని వీడుతున్నట్లు భారత సెలెక్టర్లుప్రకటించారు.

## దుబాయ్ బీచ్‌లో కోహ్లీ టాప్‌లెస్ హాల్‌చల్!



**షార్జా:** దుబాయి గడ్డపై భారత్‌క్రికెట్‌జట్టు చెలరేగుతోంది. యుఎఇలో సాగుతున్న ఆసియాకప్ 2022 టోర్నీపై పూర్తి పట్టుసాధించింది. గ్రూప్‌ఎలో భాగంగా ఇప్పటివరకూ ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ విజయఢంకా మోగించింది. రెండోరౌండ్‌కు అర్హతసాధించింది.

సూపర్4లో క్వాలిఫై అయిన జట్టును ఢీకొట్టాల్సి ఉంది. సూపర్‌ఫోర్ రౌండ్ ఆడే ముందు టీమిండియా బిగ్‌బ్రేక్ తీసుకుంది. దుబాయ్‌బీచ్‌లో సందడిచేస్తోంది. హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్, కెప్టెన్ రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ,యుజ్వేంద్ర చాహల్, కెఎల్‌రాహుల్, సూర్యకుమార్ యాదవ్, ఆర్షదీప్‌సింగ్, కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, రవిబిష్ణోయ్, హార్ధిక్ పాండ్యా ఇలా జట్టు మొత్తం దుబాయ్ బీచ్‌లో ఒకేచోట కనిపించింది. కొందరు ప్లేయర్లు బీచ్‌బాలిబాల్ ఆడారు. రోహిత్‌శర్మ కయాకింగ్‌చేస్తూ కనిపించాడు. విరాట్‌కోహ్లీ టాప్‌లెస్‌లో కనిపించాడు. ఇందుకు సంబంధించిన విడియో క్లిప్పింగ్స్‌ను భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు తన అధికారిక మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌లో పోస్టు చేసింది. ఈ రిలాక్స్‌తో టీమిండియా మరింత జోష్‌లోకి వస్తుందని ఫాన్స్‌సోషల్‌మీడియాలో పోస్టులతో హోరెత్తిస్తున్నారు. ఈనెల 4వ తేదీ పాకిస్థాన్ లేదా హాంకాంగ్, ఆరున శ్రీలంక, ఎనిమిదవ తేదీ ఆఫ్ఘనిస్తాన్‌లతో ఆడాల్సి ఉంది. 4వ తేదీ భారత్‌తో తలపడే జట్టు ఏదనేది స్పష్టం కావాలిస ఉంది. పాకిస్థాన్ హాంకాంగ్‌జట్లలో గెలిచిన జట్టు భారత్‌తో ఆడాల్సి ఉంటుంది.

# కళతగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, సెప్టెంబరు 2:** బంగారం ప్రియులకు గుడ్‌న్యూస్. వరుసగా రెండు రోజులుగా బంగారం ధర తగ్గుతూ వస్తోంది. గురువారం తులం బంగారం ధర రూ.270 తగ్గగా, శుక్రవారం ఏకంగా రూ.540 వరకు తగ్గడం గమనార్హం. ఈ రెండు రోజుల్లో ఏకంగా సుమారు రూ.800 తగ్గింది. పెళ్లిళ్ల లేకపోవడం, ఇప్పట్లో శుభకార్యాలు కూడా ఉండకపోవడమే బంగారం ధర తగ్గడానికి కారణాలుగా తెలుస్తున్నాయి. అయితే ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగుతుందా లేదా అని చూడాలి. ఇక వెండి ధరలోనూ తగ్గుదల కనిపించింది. శుక్రవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.46,700గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,950గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.46,500లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,730గా ఉంది. తమిళనాడు రాజధాని చెన్నైలో 10 గ్రాములు 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.47,100, 24 క్యారెట్ల పసిడి ధర రూ.51,380గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,500గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,780గా ఉంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,500గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.50,730గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.46,500గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,730గా ఉంది. వెండి ధర కూడా బంగారం దారిలోనే కొనసాగుతోంది. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో కిలో వెండి ధర రూ.58వేలుగా కొనసాగుతోంది.



## 24 లక్షల అకౌంట్లకు వాట్సాప్ షాక్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** సోషల్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్ జులైలో భారత దేశంలో 23.87 లక్షల కుపైగా ఖాతాలను నిషేధించింది. ఈ ఖాతాలపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఈ చర్య తీసుకుంది. ఇదే యేడాది జూన్‌లో 22 లక్షల కుపైగా ఖాతాలను, మేలో 19 లక్షల ఖాతాలు బ్యాన్ చేసింది. మార్గదర్శకాలు, నిబంధనలను ఉల్లంఘించినందుకు ఈ ఖాతాలను బ్యాన్ చేసినట్లు ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫాం వాట్సాప్ వెల్లడించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూల్స్-2021 నిబంధనల కింద తాజా నివేదికలో వాట్సాప్ ఈ వివరాలను అందించింది. అలాగే యూజర్ల ఫిర్యాదులు దానిపై తాము తీసుకున్న చర్యల వివరాలు కూడా పొందుపరి చామని వాట్సాప్ తెలిపింది. జులైలో అందిన 574 ఫిర్యాదుల నివేదికల్లో 392 నివేదికలు 'బ్యాన్ అప్పీల్'గాను, మిగిలినవి ఖాతా, ప్రొడక్ట్స్, భద్రత లాంటివి వచ్చాయని చెప్పింది. జులై 1, 2022, జులై 31, 2022 మధ్య, 23,87,000 వాట్సాప్ ఖాతాలు నిషేధించామని, వీటిలో 14,16,000 ఖాతాలు ముందుగా బ్యాన్‌చేశామని నెలవారీ నివేదికపేర్కొంది. అంతకుముందు జూన్‌లో వాట్సాప్‌కు 632 ఫిర్యాదుల నివేదికలు అందగా, మెసేజింగ్ ప్లాట్‌ఫాం వాటిలో 64 పై చర్య తీసుకున్న విషయం విదితమే.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 95 |
| డ్రెస్డ్ | (Dressed) | 117 |
| విత్ స్కిన్ | (with skin) | 170 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 193 |

## 'స్టార్ బక్స్' కొత్త సిఇఒగా భారతీయుడు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ప్రపంచంలో అత్యధిక కాఫీ షాపులు కలిగి ఉన్న అమెరికా దిగ్గజం స్టార్ బక్స్ సంస్థ కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా భారత్‌కు చెందిన లక్ష్మణ్ నరసింహన్ ఎంపికయ్యారు. లక్ష్మణ్ నరసింహన్ ఇప్పటివరకూ రెకిట్ సంస్థకు సిఇఒగా పనిచేశారు. గతంలో పెప్సికోలో గ్లోబల్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్‌గా పనిచేసిన 55 యేళ్ల లక్ష్మణ్, హోవార్డ్ షుల్ట్జ స్థానంలో స్టార్ బక్స్ సిఇఒ పదవి చేపట్టబోతున్నారు. అక్టోబర్ 1న లక్ష్మణ్ నరసింహన్ కంపెనీలో చేరతారని, అయితే 2023 ఏప్రిల్‌లోనే అధికారం చేపడతారని స్టార్‌బక్స్ తెలిపింది. అప్పటి వరకు తాత్కాలిక సిఇఒ హోవార్డ్ షుల్ట్జ కంపెనీకి నాయకత్వం వహిస్తారు. లక్ష్మణ్ నరసింహన్ ఏప్రిల్ 1 వరకు హోవార్డ్ షుల్ట్జ‌తో కలిసి పనిచేస్తారు. వినియోగదారుల కోసం శక్తిమంతమైన బ్రాండ్లను నిర్మించడంలో లోతైన అనుభవం ఉన్న నాయకుడు అని నరసింహన్‌ను స్వాగతిస్తూ ఉద్యోగులకు రాసిన లేఖలో షుల్ట్జ పేర్కొన్నారు. పుణె విశ్వవిద్యాలయ గ్రాడ్యుయేట్ అయిన లక్ష్మణ్ నరసింహన్ పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలోని లాడర్ ఇనిస్టిట్యూట్ నుంచి జర్మన్, ఇంటర్నేషనల్ స్టడీస్ మాస్టర్స్ డిగ్రీని పూర్తిచేశారు. అలాగే పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయానికి వార్టన్ స్కూల్ నుంచి బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిగ్రీలో మాస్టర్స్ కూడా చేశారు. 2019 సెప్టెంబర్‌లో రెకిట్‌లో చేరిన నరసింహన్ కరోనా మహమ్మారి సమయంలో కంపెనీకి మార్గ నిర్దేశం చేయడంతో కంపెనీకి చెందిన ఆరోగ్యం, పరిశుభ్రత ఉత్పత్తుల అమ్మకాలు పెరిగాయి. అలాగే ఆయన పెప్సికోలో గ్లోబల్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్‌గా కూడా పనిచేశారు. లాటిన్ అమెరికా, యూరప్ మరియు సబ్-సహారా ఆఫ్రికాలో కార్యకలాపాలను చూసేవారు. నరసింహన్ ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ మెకిన్సే కంపెనీలో సీనియర్ భాగస్వామిగా కూడా పనిచేశారు. అక్కడ ఆయన అమెరికా, ఆసియా, భారతదేశంలోని వినియోగదారు, రిటైల్, సాంకేతిక పద్ధతులపై దృష్టిసారించారు. కాగా లక్ష్మణ్ నరసింహన్ తమ సిఇఒ పదవి నుంచి వైదొలుగుతారని రెకిట్ ప్రకటించింది.



# ఎక్కడి సూచీలు అక్కడే..

## వాణిజ్యం

**ముంబై, సెప్టెంబరు 2:** బెంచ్‌మార్క్ మార్కెట్ సూచీలు నిలకడగా ముగిసాయి. నిఫ్టీ 17,550 పాయింట్ల వద్ద స్థిరపడితే బిఎస్‌ఇ సెన్సెక్స్ 36.74 పాయింట్లు పెరిగి 58,799.09 పాయింట్ల వద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 50 సూచీ 3.35 పాయింట్లు నష్టపోయింది. ఇక బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్ సూచి 0.35శాతం నష్టపోతే స్మాల్‌క్యాప్ సూచి 0.04శాతం పెరిగింది. మొత్తంగాచూస్తే సూచీలన్నీ అంతో ఇంతో సానుకూలంగానే ముగిసాయి. బిఎస్‌ఇలో 1779 షేర్లు పెరిగాయి. 1645 షేర్లు దిగజారితే మరో 143 కంపెనీల షేర్లు స్థిరంగా ఉన్నాయి. నిఫ్టీ ఆర్థికసేవల సూచి 0.50శాతం పెరిగి 18,145కి చేరింది. ఒకదశలో ఈ సూచి 0.98శాతం క్షీణించింది. కంపెనీలపరంగా చూస్తే ఆర్థిక సేవల్లో హౌసింగ్ జంట సంస్థలు 1.62శాతం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.89శాతం, యాక్సిస్ బ్యాంకు 0.85శాతం, కోటక్ మహీంద్ర 0.65శాతం, ఎస్‌బిఐ 0.47శాతం, చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ 0.4శాతం, ఎస్‌బిఐ కార్డ్స్ అండ్ పేమెంట్ సర్వీసెస్ 0.36శాతం, బజాజ్ ఫైనాన్స్ 0.18శాతం, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ 0.13శాతం చొప్పున పెరిగాయి. ఇక శ్రీరాం ట్రాన్స్‌పోర్టుఫైనాన్స్ 1.64శాతం, ముత్తూట్ ఫైనాన్స్ 1.45శాతం, పవర్ ఫైనాన్స్ కంపెనీ 1.32శాతం చొప్పున క్షీణించాయి. అదానీ షేర్లు 3.89శాతం పెరిగాయి. శ్రీసిమెంట్ 2.17 క్షీణించింది.




ఆదాని సెజ్ 1.70శాతం పెరిగింది. ఐషర్ మోటార్స్ 0.14శాతంలాభపడింది. హీరోమోటో కార్ప్ 1.80శాతం క్షీణించినట్లు వెల్లడించింది. బిర్లా కార్పొరేషన్ 0.83శాతం, ఇండస్‌ఇండ్‌బ్యాంకు 0.93శాతం, అరబిందో ఫార్మా 0.77శాతం క్షీణించాయి. ఇక అంతర్జాతీయ మార్కెట్ల పరంగా యూరోప్‌లో కొంతమేర లాభాల్లో ముగిస్తే ఆసియా మార్కెట్లు శుక్రవారం నష్టాల్లోనే ముగిసాయి. డౌజోన్స్ ఇండస్ట్రియల్ సగటు, ఎస్‌అండ్‌పి 500లు కూడా మందగమనంతోనే ఉన్నాయి. అమెరికా ఉత్పత్తిరంగసూచి స్థిరంగా లాభ పడింది. మొత్తంగాచూస్తే దేశీయ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు రెండూ స్వల్పనష్టాల్లోనే ముగిసాయి.

## మార్కెట్‌కు ఇన్నోవా క్రిస్టా పెట్రో వెర్షన్

**ముంబై, సెప్టెంబరు 2:** భారత్‌లో అత్యంత ఆదరణ పొందిన ప్రముఖ కార్లలో ఒకటైన ఇన్నోవా క్రిస్టా జిఎక్స్ పెట్రోల్ వెర్షన్‌లో తాజాగా టయోటా పరిమిత ఎడిషన్‌ను విడుదల చేసింది. అయితే క్రిస్టా పెట్రోల్ వేరియంట్ కార్ల విక్రయాలను పెంచడానికే ఈ లిమిటెడ్ ఎడిషన్‌ను తీసుకొచ్చినట్లు కంపెనీవెల్లడించింది. టైర్లలో ఒత్తిడి నియంత్రణా వ్యవస్థ, వైర్‌లెస్ ఛార్జర్, హెడ్-అప్ డిస్‌ప్లే వంటి పరికరాలను డీలర్లు అమర్చి ఇస్తారు. ఈ మూడు పరికరాలను విడిగా తీసుకుంటే రూ.55వేలు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం టయోటా ఇన్నోవా క్రిస్టా డీజిల్ వేరి యంట్ బుకింగ్‌లను నిలిపివేశారు. ఇప్పటికే బుక్ చేసుకున్నవారు కారు డెలివరీ కోసం వేచి చూస్తున్నారు. బుక్ చేసుకొని కారు కేటాయింపు ప్రక్రియ పూర్తయిన వినియోగదారులకు డీజిల్ వేరియంట్‌ను అందిస్తామని కంపెనీ తెలిపింది. మిగిలినవారు పెట్రోల్ వేరియంట్‌కు మారే అవకాశం ఉంటే పరిశీలించాలని సూచించింది. పెట్రోల్ కారు డెలివరీకి 30-45 రోజుల నిరీక్షణ సమయం ఉన్నట్లు తెలిపింది. ఇప్పుడు కొత్తగా తీసుకొస్తున్న ఇన్నోవా హైక్రాస్‌ను నవంబరులో విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.పెట్రోల్- హైబ్రిడ్ వేరియంట్లలోదీన్ని తీసుకు రానున్నారు.



## మెరుగుపడుతున్న ఉత్పత్తి రంగం !

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** డిమాండ్ మెరుగుపడడం, ఇన్‌పుట్ ఖర్చులు నెమ్మదించడం వంటి పరిణామాలతో దేశీయ వ్యాపార విశ్వాసం పుంజుకుందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండెక్స్ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుత యేడాది ఆగస్టులో భారత తయారీ కార్యకలాపాలు బలంగా నమోదయ్యాయని, అయితే సమీక్షించిన నెలలో పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ జులైలో 56.4 పాయింట్ల నుంచి 56.2 పాయింట్లకు తగ్గిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ సర్వే తెలిపింది. కానీ స్వల్పంగా తగ్గినప్పటికీ వరుసగా 14వ నెలలో తయారీ పిఎంఐ వృద్ధిని సూచించే 50 పాయింట్ల కంటే ఎక్కువగా నమోదవడం విశేషం. పిఎంఐ సూచి 50 పాయింట్లకు పైగా ఉంటే వృద్ధి చెందుతున్నట్లు గానూ, 50 పాయింట్ల దిగువన నమోదైతే క్షీణతగా భావిస్తారు. ఇన్‌పుట్ ఖర్చులు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో తయారీ కార్యకలాపాల పనితీరు బలంగా ఉందని, అమ్మకాలు పెరుగుతుండడంతో పరిశ్రమలు కూడా ఉత్పత్తిని పెంచుతున్నాయని ఎస్‌అండ్‌పి గ్లోబల్ తెలిపింది. అల్యూమినియం, స్టీల్ వంటి కొన్ని వస్తువుల ధరలు దిగి రావడంతో ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు తగ్గాయని కూడా వెల్లడించింది.

## ఇండియన్ బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ప్రభుత్వ రంగ ఇండియన్ బ్యాంకు తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటు (ఎంసిఎల్‌ఆర్)ను 10 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ పెంపుతో వినియోగదారులకు గృహ, వ్యక్తిగత, వాహన రుణాలపై ఇఎంఐ భారం మరింత పెరగనుంది. పెంచిన వడ్డీరేట్లు శనివారం నుంచి అమల్లోకి వస్తాయని బ్యాంకు వెల్లడించింది. వివిధ కాలవ్యవధులపై ఎంసిఎల్‌ఆర్ రేటును 0.10 శాతం పెంచుతున్నట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ముఖ్యంగా వినియోగదారుల రుణాలపై ప్రభావం చూపే యేడాది కాలపరిమితి ఎంసిఎల్‌ఆర్ రేటు 7.65శాతం నుంచి 7.75శాతానికి పెరిగింది. ఓవర్‌నైట్ నుంచి ఆరు నెలల కాలవ్యవధులపై బ్యాంకు 0.10శాతం చొప్పున వడ్డీరేట్లను సవరించింది. అంతేకాకుండా వివిధ కాలవ్యవధులపై ట్రెజరీ బిల్ బెంచ్‌మార్క్ లింక్డ్ లెండింగ్ రేట్లను 5.55 శాతం నుంచి 6.20 శాతం వరకు సవరించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.